ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 76, పేజీలు : 12 వెల : 6.50


జవాబిచ్చేదాకా మోడీని ప్రశ్నిస్తూనే ఉంటా: రాహుల్ 5లో

పాక్‌లో రూ.282కు చేరిన పెట్రోలు ధర

### వైఎస్ భాస్కర్‌రెడ్డి చంచల్‌గూడ

# జైలుకు

## పులివెందులలో అరెస్టుచేసిన సిబిఐ

హైదరాబాద్‌లో జడ్జి ఎదుట హాజరు

14 రోజుల రిమాండు

కడపలో వైఎస్సార్సీ శ్రేణుల నిరసన

నిజాయితీని నిరూపించుకుంటాం: తండ్రి అరెస్టుపై అవినాష్ రెడ్డి



హైదరాబాద్‌లో ఆదివారం కోర్టువద్ద లాయర్లతో వైఎస్ భాస్కర్‌రెడ్డి

క్లైమాక్స్ దశకు వివేకా హత్యకేసు!

**కడప, ఏప్రిల్ 16 ప్రభాతవార్త బ్యూరో:** ఎట్టకేలకు మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎం.పి. వై.ఎస్. అవినాష్ రెడ్డి తండ్రి వై.ఎస్. భాస్కర రెడ్డిని ఆదివారం ఉదయం పులివెందుల్లో సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. పులివెందులలోని ఆయన స్వగృహంలో 7గంటల ప్రాంతంలో సిబిఐ అడిషనల్ ఎస్పీ ముఖేష్ శర్మ ఆధ్వర్యంలో ఎ7గా ఉన్న వై.ఎస్. భాస్కర రెడ్డిని అరెస్టు చేసి హైదరాబాదుకు తరలించారు. అక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సిబిఐ కోర్టు జడ్జి ముందు హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించడంతో భాస్కర రెడ్డిని చెంచల్ గూడ జైలుకు తరలించారు. వివేకానందరెడ్డి హత్య అనంతరం గుండెపోటు అని మొదట చెప్పడం. ఆధారాలు చెరిపివేయడం వంటి ఆరోపణలు ఈయన ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో సిబిఐ దూకుడు పెంచింది. ఈ నెలఖరు లోపు ఈ కేసు దర్యాప్తు పూర్తి చేయాల్సి ఉండడంతో సిబిఐ అధికారులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వివేకాకేసు క్లైమాక్స్ దశకు చేరుకుంది. కొద్ది రోజులు కేసు దర్యాప్తు మందకొడిగా సాగినప్పటికీ ఇటీవల స్పీడ్ పెరిగింది. మూడురోజులక్రితం అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేయగా ఆదివారం వై.ఎస్. భాస్కర రెడ్డిని అరెస్టు చేయడంతో ఈకేసును మరింత వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. భాస్కర రెడ్డి అరెస్టు అనంతరంపులివెందులలో వైకాపానాయకులు శాంతియుతంగా ర్యాలీ చేయగా వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో మరికొన్ని చోట్ల ఆపార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పులివెందులకు చేసుకున్న ఎం.పి. అవినాష్ రెడ్డి తండ్రి అరెస్టుతో పాటు అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. విచారణను ధైర్యంగా ఎదుర్కొని నిజాయతీ నిరూపించుకుంటామని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. 2019 మార్చి నెలలో వివేకా హత్య ≫2

# ఆ ఫైలు ఏమైంది?

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ప్రశ్నించిన సిబిఐ

మద్యం పాలసీలో ప్రమేయంపై 9 గంటలు సాగిన సుదీర్ఘ విచారణ

సిబిఐ కేంద్ర కార్యాలయం వద్ద ఆప్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నిరసనలు

పోలీసుల అదుపులో ఢిల్లీ, పంజాబ్ మంత్రులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ఉదయం 11.40 గంటలకు సిబిఐ కార్యాలయానికి చేరుకున్నారు. కొత్త మద్యం విధాన కుంభకోణం కేసులో నిందితులు, అనుమానితులు, సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా సిబిఐ ఆయనను ప్రశ్నిస్తోంది. అయితే ఈకేసులో ఆయన్ను సాక్షిగా మాత్రమే విచారణచేస్తున్నట్లు సిబిఐ అధికారులు తెలిపారు. సిబిఐ అధికారులకు వచ్చిన సందేహాలపై వివరణ ఇవ్వాలని, వారు సేకరించిన సమాచారం వివిధ కీలక ఆధారాలపై ఆయన్ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. డిప్యూటి సీఎం మనీష్ సిసోడియాను ఇప్పటికే అరెస్టుచేసినందున ఆయన సమాచారంతో పాటు ఇతర కీలక సమాచారంపై ఆయనను ప్రశ్నించినట్లు తెలిసింది. కేజ్రీవాల్ రాకసందర్భంగా సిబిఐ కార్యాలయం వద్ద భారీ ≫7



ఢిల్లీలో నిరసన తెలుపుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

### మద్యం కుంభకోణం తప్పుడు ఆరోపణ

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను సిబిఐ దాదాపు 9 గంటల పాటు విచారించింది. లిక్కర్ విధానంలో మార్పు చేయడం వెనుక కుంభకోణం ఉన్నదన్న ఆరోపణలపై ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసి న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు సిబిఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించినటు ≫2

### టైరు పేలి కారు బోల్తా

# ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి మృతి

గద్వాలజిల్లా బీచుపల్లి వద్ద దుర్ఘటన



నీరజా రెడ్డి(ఫైల్)

**కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. హైదరాబాద్ నుంచి కర్నూల్ వస్తుండగా గద్వాల జిల్లా బీచుపల్లి దగ్గర ఆమె ప్రయాణిస్తున్న కారు టైరు పేలి బోల్తా కొట్టింది. కారు పల్టీలు కొట్టి నుజ్జు నుజ్జు అయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నీరజారెడ్డిని కర్నూల్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. ప్రమాద ఘటనకు సం బంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ప్రస్తుతం ఆమె బీజేపీ ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్‌గా ఉన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆలూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

1996లో నీరజా రెడ్డి భర్త, మాజీ ఎమ్మెల్యే పాటిల్ శేశిరెడ్డి దారుణహత్యకు గురయ్యారు. భర్త మరణంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె 2004లో పత్తికొండ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ ≫2

# ఆదాయ రంగాలపై ప్రత్యేక దృష్టి

## ఉత్తరాంధ్ర, సీమ కరవు నివారణ ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం

## సంక్షేమాభివృద్ధిలో అవినీతికి చోటులేదు: సిఎం జగన్



**విజయవాడ.ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్నిచ్చే ప్రతిరంగంపైన ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. సంక్షేమ కార్యక్రమాల అమలుకు వీలుగా రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేయాలన్నదే సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాలోచన. ఆ దిశలో ఆదాయవనరుల పెంపుకు సంబంధించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆయన ఆలోచనలను అనుసరించి అధికార యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా ఆదాయ వృద్ధికి చర్యలు చేపట్టింది. ఆదాయ వనరుల పెంపుకు సంబంధించి ఆయా ప్రభుత్వశాఖలు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన వివరాలను సీఎం జగన్ ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్ర. రాయలసీమ ప్రాంతాల్లో కరువు పరిస్థితులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేస్తున్నారు. ఏపీ సమాచార శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ సంబంధిత అధికార యంత్రాంగాలతో తరచు మాట్లాడుతున్నారు. ఆయా సందర్భాల్లో సీఎం జగన్ వర్చువల్‌గా కుడా అధికారులను సంక్షేమ కార్యక్రమాలు, ఇరిగేషన్ వ్యవస్థ, ఆర్థిక వనరుల అంశంపై పలు ఆదేశాలు ఇస్తున్నారు. ఇందుకు అనుసరణగా రాష్ట్రంలో ఆయా ప్రాంతాల నీటి ప్రయోజనాల దృష్ట్యా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పల్నాడు కరవు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు పనులు వేగవంతం కావాలన్నారు. ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు. వెలుగొండ ఫేజ్-1, అవుకు టన్నెల్-2, సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.. రివర్స్ టెండరింగ్, జ్యూడిషియల్ ప్రివ్యూ గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష ద్వారా రూ. 4వేలు కోట్లుకుపైగా ఆదా చేసామన్నారు. చదువే నిజమైన ఆస్తి, సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు, ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాసామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో చైర్మన్లు. డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలనను అం దించే దిశలోనే రాష్ట్రప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యం త్రాంగం పని చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు, అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటుచేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. అవినీతి నిరోధం కోసం అందుబాటులోకి వచ్చిన 14400 టోల్ ఫ్రీ నెంబరును మరింతగా ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కాల్‌సెంటరు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం అవుతుందన్నారు. అధికారులనుంచి ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు నివేదికలుఅందించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమాభివృ ≫2

## మూలపేట పోర్టుగా భావనపాడు మార్పు

**సచివాలయం. ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలోని భావనపాడు పోర్టుకు మూలపేట పోర్టుగా నామకరణం చేస్తూ రాష్ట్ర పెట్టుబడులు మరియు మౌలిక వసతుల (పోర్టులు) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలవన్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోర్టుకు భూసమీకరణ నిమిత్తం జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించినప్పుడు గ్రామస్థులు పోర్టు సంబంధింత భూములన్నీ మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లోనే ఉన్నాయని, పోర్టు ప్రతిపాదిత ప్రాంతంలో భావనపాడు లేనందున పోర్టుకు మూలపేట పోర్టుగా పేరు పెట్టాలని కోరినట్లు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి విన న్నవించారన్నారు. పోర్టు నిర్మాణ ప్రాంతంలోని భూములు, నిర్వాసిత కుటుంబాలన్నీ మూలపేట, విష్ణుచక్రం గ్రామాల పరిధిలో ఉన్నందున గ్రామస్థుల కోరిక మేరకు భావనపాడు పోర్టు పేరును మూలపేట పోర్టుగా మార్చాలని శ్రీకాకుళంజిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో భావనపాడు పోర్టుగా నోటిఫై చేసిన ప్రాంతాన్ని ఇకపై మూలపేట పోర్టుగా పరిగణించాలని, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సదరు మూలపేట పోర్టుకు ఏప్రిల్ 19వ తేదీన భూమి పూజ చేయనున్నారని పెట్టబడులు మరియు మౌలిక వసతుల (పోర్టులు) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలవన్ తెలిపారు.

## బిజెపి మాజీ సిఎం షెట్టార్ రాజీనామా

5లో

# అన్నమయ్య కాలిబాటకు 'మోక్షం'లేదా?

## అటవీమార్గం పరిశీలించినా డిపిఆర్‌తో కాలయాపన!



పద్మనాభమ్/తిరుమల

సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిపై అచంచలమైన భక్తివిశ్వాసాలతో 32వేలకుపైగా సంకీర్తనలు రచించిన తొలి తెలుగువాగ్గేయకారుడు 'అన్నమయ్య' శేషాచలం అటవీమార్గంలో కాలినడకన వచ్చిన కాలిబాటను అభివృద్ధిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం మూడేళ్ళక్రిందట నిర్ణయించింది. ఇందుకు అవసరమైన డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డిపిఆర్)కూడా తయారు చేయాలని అటవీశాఖ, టిటిడి ఇంజనీరింగ్ అధికారులకు పాలకమండలి ఆదేశించింది. 2021లో అన్నమయ్యకాలిబాట అభివృద్ధికి సంబంధించి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ,అటవీఅధికారులు సంయుక్తంగా పరిశీలించారు. అటవీప్రాంతంలో వన్య ప్రాణులకు ముప్పువాటిల్లకుండా కాలిబాటను తీర్చిదిద్దాలని ప్రతిపాదనలు చేశారు. తిరుమలకొండపై పార్వేటమండపం వద్ద నుంచి మామండూరు మీదుగా పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఈ కాలిబాట ఉండటంతో తిరుమలకు మూడవఘాట్‌రోడ్డుగా ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. అన్నమయ్యకాలిబాట మార్గాన్ని పూర్తిగా నడకదారి భక్తులకు వీలుగా నిర్మించాలనే యోచన దాదాపు తొమ్మిదేళ్ళుగా వస్తోంది. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి 'అన్నమయ్యకాలిబాట' మార్గం అభివృద్ధిచేయాలని అకుంఠిత దీక్షతో ప్రతి ఏడాది రాజంపేట పరిసరాల్లోని గ్రామస్థులతో, వెంకన్న భక్తులతో కలసి తిరుమలకు నడచివస్తుండటం పరిపాటిగా మారింది. దీంతో ఆయన విజ్ఞప్తి మేరకు అన్నమయ్యకాలిబాట మార్గాన్ని అభివృద్ధి చేయాలని ముందుకువచ్చారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ మార్గాన్ని పూర్తిగా భక్తులకు నడకమార్గంగా తీర్చిదిద్దేలా చూడాలని నిర్ణయించారు. ఈ కాలిబాట అభివృద్ధిపై రెండేళ్ళ క్రిందట టిటిడి పాలకమండలి సమావేశంలోనూ చర్చించి నిర్ణయించారు. అయితే మూడేళ్ళుగా డిపిఆర్‌తోనే కాలం వెల్లబుస్తున్నారు.

**ప్రతిపాదనలకే అన్నమయ్య కాలిబాట:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రస్తుతం తిరుపతి అలిపిరి నడకదారి, శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లమార్గం నడకదారులు ఉన్నాయి. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుండి ఈ మార్గాలే భక్తులకు నడకదారులుగా ఖ్యాతి.

2021వ సంవత్సరంలో సంభవించిన బలమైన వరదల సమయంలో తిరుమల ≫2

## 98% హామీలు అమలు: మంత్రి అంబటి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఎన్నికలకు ఏడాది కాలం ఉండగానే ప్రజా ప్రతినిధులను ప్రతి ఇంటికి పంపించి ప్రభుత్వ సేవలపై ఆరా తీయించి, వారి అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమం దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయలేదని ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే జరుగుతోందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ సమీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2లక్షలకోట్ల నగదును ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లోకి పారదర్శకంగా ≫7




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు



ఆదివారం తగ్గలి మండలంలో లోకేష్‌పాదయాత్ర దృశ్యం

# యువగళం..ఇది ప్రజాబలం!

## 72వ రోజు పాదయాత్రలో నారా లోకేష్‌కు గ్రామగ్రామాన అపూర్వ స్వాగతం

సమస్యలను వింటూ భరోసానిస్తూ ముందుకు కదలిన లోకేష్

**తుగ్గలి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** కష్టాలను కడతేర్చే పోరాటమై అన్యాయాన్ని ప్రశ్నించే గర్జన టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 72వ రోజు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం రాంపల్లి శివారున ఏర్పాటుచేసిన నైట్ క్యాంపు నుండి 7గంటలకు ప్రారంభమైంది. ఈ పాదయాత్రకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు శ్యాంబాబు, కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు అఖిలప్రియ, బిటి నాయుడు, టిడిపినాయకుడు కోట్ల రాఘవేంద్రరెడ్డిలతో పాటు మరింత మంది టిడిపి మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో ముందుకు కదిలారు. అలాగే మండలంలోని టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి, మాజీ ఎం పిపి కొమ్ము వెంకటేశ్వర్లు, జొన్నగిరి లక్ష్మణ స్వామి, రవి కుమార్, సంగాల కృష్ణ, రాతన ఈరమ్మ, మైరా ముడు, జిజి రాళ్ల సోమశేఖర్‌గౌడ్, బర్మా వీరేష్, మసాల శీను మరింతమంది టిడిపి నాయకులు పాద యాత్రలో భాగమై ఉత్సాహంగా ≫7



ఖర్‌గార్‌లో ఆదివారం దత్తాత్రేయ నారాయణ్ ధర్మాధికారికి మహారాష్ట్రభూషణ్ అవార్డును అందజేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్, డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

# అన్నమయ్య కాలిబాటకు 'మోక్షం'లేదా?

≫ ఘాట్‌రోడ్డులో రోడ్లు కోతకు గురవడం, రక్షణగోడలు ధ్వంసమ వడం జరిగిపోయింది. కాలినడక మార్గాల్లో బండ రాళ్ళు జారిపడ్డాయి. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవాంతరాలు కలగడమేగాక టిటిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఏకంగా పదిరో జులు తిరుమల రెండోఘాట్‌ను మూసివేసి మొదటిఘాట్‌పైనే రాకపోకలు సాగించేలా చూశారు. ఆ తరువాత వరదలు తగ్గడంతో ఘాట్‌రోడ్లను అభివృద్ధిచేసి వాహనాలను పూర్తిస్థాయిలో అనుమతినించారు. ఈ సమయంలో తిరుమలకు ప్రత్యా మ్నాయంగా మూడో ఘాట్‌రోడ్డు(కాలిబాట) అవసరాన్ని టిటిడి గుర్తించింది. ఇందుకు అన్నమయ్య కాలిబాటను తీర్చిదిద్దే యోచనతో ప్రతిపాదనలు రూపొందించేందుకు సిద్ధమైంది. తొలుత వారం రోజుల వరకు ఈ మార్గంపై పెద్దఎత్తున చర్చ మొదలైంది. అటవీప్రాంతంలో నడకదారిని పరిశీలించడం వరకే టిటిడి వర్గాలు పరిమితమై పోయారు. అయితే అన్నమయ్యకాలిబాట అవ సరాన్ని తాత్కాలికంగానే భావించారు. అటవీశాఖల నుంచి అనుమతి రావలసి వుంది. కడపవైపు నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు అన్నమయ్యకాలిబాట మార్గం ఉపయోగపడేలా చూడాలని భక్తుల విశ్వాసం. అయితే టిటిడి అధికారులు మాత్రం కొండకు మూడోప్రత్యామ్నాయ నడకదారిగా ఉంటుందని చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనలు ఎక్కడికక్కడే అటకెక్కాయి. ఈ నేపథ్యంలో 2023-24 టిటిడి వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల్లోనూ, తాజాగా శనివారం జరిగిన పాలకమండలి సమావేశంలోనూ అన్నమయ్యకాలిబాట ప్రస్తావన లేకపోయింది. రానున్న నాలుగైదునెలలు కీలకం కావడం, 2024లో ఎన్నికలు జరగనుండటంతో డిపిఆర్‌తోనే సరిపెట్టేస్తారా అనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. వేంకటేశ్వరస్వామిపై భక్తిభావంతో రాజంపేట సమీపంలోని తాళ్ళపాక నుంచి కాలినడకన తిరుమలకొండకు అన్నమయ్య నడిచి వచ్చిన మార్గాన్ని అభివృద్ధిచేయడంపై ఎలా ముందుకు వెళతారనేది చర్చ సాగుతోంది. మరీ అన్నమయ్యకాలిబాటకు మోక్షం కలుగుతుందా?అనే ప్రశ్నలు కడపజిల్లా,అన్నమయ్యజిల్లా వాసుల్లో మెదలుతూనే ఉన్నాయి.



ఆదివారం వై.ఎస్ భాస్కరరెడ్డి అరెస్టుకు నిరసనగా పులివెందులలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ నేతలు

## నీరజా రెడ్డి కన్నుమూత

≫టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే పొత్తుల్లో భాగంగా సీపీఐ అభ్యర్థికి సీటు కేటాయించాల్సి వచ్చింది. అధిష్టానం టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ఎస్వీ సుబ్బారెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. 40,783ఓట్లు సంపాదించి.. తృటిలో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ టికెట్ ఇచ్చి ఉంటే ఆమె కచ్చితంగా విజయం సాధించేవారు. ఎస్వీ సుబ్బారెడ్డి 45,751ఓట్లుగా ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన సీపీఐ నేత పి.రామచంద్రయ్యకు 21,388 ఓట్లువచ్చాయి. ఆ తరువాత నీరజారెడ్డికి 2009లో ఆలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ప్రస్తుత మంత్రి, అప్పటి పీఆర్పీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంపై 5,346ఓట్ల మెజర్టీతో ఆమె విజయంసాధించారు. అయితే 2011 ఎమ్మెల్యే పదవికి నీరజారెడ్డి రాజీనామా చేశారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే పదవికి గుడ్‌బై చెప్పారు. ఆ తరువాత కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2019లో అధికార వైసీపీలో చేరారు. 2020 వైసీపీకి గుడ్ బై చెప్పి.. బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం ఆలూరు నిజయోజవర్గం ఇంఛార్జ్‌గా ఉంటూ బీజేపీ బలోపేతానికి ఆమె కృషి చేస్తున్నారు. నీరజాఔరెడ్డి అకాల మరణంతో ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

### సంఘ సంస్కర్త వీరేశలింగం

## పంతులకు సిఎం జగన్ నివాళి

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:**సమాజంలోని దురాచారాలను,రుగ్మతలను రూపుమాపేందుకు కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన సామాజిక దిక్సూచిగా ఎందరినో ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సం దర్భంగా ఆయనకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నివాళులర్పించారు. మూఢ నమ్మకాలపై. వితంతు పునర్వివాహంకోసం, స్త్రీల విద్య కోసం పోరాటం చేసిన మహానీయులు వీరేశలింగం పంతులు గారన్నారు. కందుకూరి రచనలు అప్పటి సమాజానికి,నేటి తరానికి ఆదర్శనీయంగా నిలుస్తాయన్నారు.అప్పట్లో మహిళల పాలిటి శాపంగా మారిన ఆచారాలపై కందుకూరి ధ్వజమెత్తారన్నారు.ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నట్లు సీఎం జగన్ ట్విట్టరు ద్వారా ట్వీట్ చేసారు.కందుకూరి వీరేశలింగం పంతులుగారి జయంతి సందర్భంగా ఏపీలో రంగస్థలదినోత్సవాన్ని ఆదివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

## ఆదాయ రంగాలపై ప్రత్యేక దృష్టి

≫ద్ధి కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం వైఎస్‌జగన్ అధికారులతో స్పష్టం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు.బొగ్గగనుల నిర్వాహణ జార్ఖండ్,బ్రహ్మాదిహా కోల్‌మైన ,మధ్యప్రదేశ్‌లోని సౌత్ బొగ్గగనుల నిర్వాహణ,మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించేందుకు. అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏర్రచందనం నిల్వలను విక్రయించేందుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వివిధశాఖ అధికారుల పలు అభివృద్ధి పనుల ప్రగతితో సహా పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయా కార్యక్రమాల అమలుపై మౌఖిక ఆదేశాలు జారీ చేసారు. .ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సీఎం జగన్ పలు పర్యాయాలు ప్రస్తావించారు.ఈ సందర్భంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తు న్నామన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర,రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా,అమ్మఒడి,ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు,చేయూత,కాపు నేస్తం,32లక్షల పట్టాలు,కంటివెలుగు,,పాఠశాలలు,అంగన్‌వాడీలు, ఆస్పత్రులో ్లనూ ఎనాడు,నేడు" ,వైస్సా ఆర్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సా ఆర్ ఆసరా,బడుగు వికాసం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి, సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు. పాఠశాలలల్లో గోరుముద్ద కార్యక్రమాల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నా మన్నారు.రాగిజావ, కొడిగుడ్లు అందిస్తున్నారు.విద్యార్థులకు వేరుశనగ టిక్కీ ఇస్తున్నామన్నారు.

# చంచల్‌గూడ జైలుకు

≫ జరిగింది. అప్పటి నుంచి ఈ కేసులో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసు దర్యాప్తుకు మొదట సిట్ వేయగా దర్యాప్తు సాఫీగా సాగకపోవడంతో వివేకానంద రెడ్డి కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం జోక్యంతో ఈ కేసును సిబిఐకి అప్పగించడంతో ఎ.పి. నుండి తెలంగాణ హైకోర్టుకు వివేకా కేసును బదిలీ చేశారు. అప్పటి నుంచి సిబిఐ ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ కొనసాగుతుంది. 2017లో జరిగిన కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఎన్నికల్లో వివేకా ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో తన ఓటమికి ఎం.పి. అవినాష్ రెడ్డి ఆయన తండ్రి వై.ఎస్. భాస్కర రెడ్డి బాధ్యులు అని భావించి వారిపై వివేకానందరెడ్డి మండిపడ్డారు. దీంతో తమ రాజకీయ ఎదుగుదలకు వివేకానందరెడ్డి అడ్డంకిగా మారాడనే ఉద్దేశ్యంతోనే ఆయనను చంపించారని సిబిఐ తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. గూగుల్ టేకౌట్ సహకారంతో ఈ కేసును దాదాపుగా ఓ కొలిక్కి తీసుకొచ్చారు. వివేకా హత్య కేసులో ఎ1గా ఎర్రగంగిరెడ్డి, ఎ2గా సునీల్ యాదవ్, ఎ3గా ఉమా శంకర్ రెడ్డి, ఎ4గా దస్తగిరి (అప్రూవర్) ఎ5గా దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఎ6గా ఉదయ్‌కుమార్ రెడ్డి, ఎ7గా వై.ఎస్. భాస్కర రెడ్డిలు ఉన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసులో దర్యాప్తు అధికారి ఎస్పీ రాంసింగ్‌ను మార్చిన విషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వైఎస్.వివేకానందరెడ్డి హత్య రాజకీయ కుట్రతోనే జరిగినట్లు సీబీఐ దాదాపు నిర్ధారణకు వచ్చింది. తమ విచారణలో కీలకమైన అంశాలు, హత్య చేయడానికి గల కుట్ర కోణాన్ని సీబీఐ వెలికి తీసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యలో ఈ హత్యకు కుట్ర దారుడుగా కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డి అని ఇందులో ఆయన ప్రమేయం ఉందని తమ విచారణలో వెల్లడైందని సీబీఐ ఆదివారం ఉదయం పులివెందులలోని వైఎస్.భాస్కర్‌రెడ్డి ఇంట్లో 6 గంటలకు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం అవినాష్ ప్రధాన అనుచరుడు తుమ్మలపల్లె యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్న గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ బృందం పులివెందులలోని అతని నివాసంలో అరెస్టు చేసి నేరుగా కడప కేంద్ర కారాగార అతిథి గృహంలో సుధీర్ఘంగా విచారించి అరెస్టు చేసి హైదరాబాదులోని నాంపల్లె సీబీఐ కోర్టులో హాజరు పరచడంతో జడ్జీ ఉదయ్‌కి 14 రోజులు రిమాండ్ విధించారు. రెండు రోజులు గడవక ముందే వెంటనే సీబీఐ అధికారులు ఆదివారం ఉదయం 2 ప్రత్యేక వాహనాల్లో భాస్కర్‌రెడ్డి ఇంటికి చేరుకొని అతన్ని అరెస్టు చేస్తున్నట్లు ఆయన భార్య లక్ష్మికి సమాచారం అందించి నోటీసు ఇచ్చి అతన్ని తమ వెంట తీసుకెళ్లారు. అక్కడి నుంచి నేరుగా కడప కేంద్ర కారాగార అతిథి గృహానికి తీసుకొచ్చి విచారించి కీలక సమాచారం సేకరించి ఉదయం 10 గంటల ప్రాంతంలో కడప నుంచి తెలంగాణకు సీబీఐ అధికారులు తీసుకెళ్లారు. అతనికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సీబీఐ జడ్జీ ఇంటి వద్ద హాజరు పరిచి 14 రోజులు రిమాండ్ విధించడంతో సీబీఐ అధికారులు జడ్జీ ఇంటి వద్ద నుంచి చంచలగూడ జైలుకు తరలించారు. అయితే ఈ కేసులో మరో కీలక వ్యక్తికి రెండు రోజుల్లో నోటీసులు ఇచ్చి అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు అధికారుల విశ్వసనీయ సమాచారం. వివేకా హత్య జరగడానికి ప్రధానంగా రాజకీయ కుట్ర కోణంలోనే జరిగినట్లు సీబీఐ భావిస్తోంది. 2017లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన సందర్భంలో వివేకాను అవినాష్‌రెడ్డి, అతని తండ్రి భాస్కర్‌రెడ్డి, వివేకా ప్రధాన అనుచరుడు ప్రస్తుతం జైలులో నిందితుడుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు పలువురు వ్యక్తులు ఆయన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించేందుకు కుట్ర పన్నారని సీబీఐ తమ విచారణలో నిగ్గు తేల్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓడిన తరువాత భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి మీరు ఉద్దేశపూర్వకంగా తనపై కుట్ర పన్ని ఎన్నికల్లో ఓడించారని మీ అంతు చూస్తానని అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డిలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వివేకా బతికి ఉంటే తమ రాజకీయ భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందని భావించి ఈ హత్యను చేసినట్లు సీబీఐ నిర్ధారణకు వచ్చింది. 2019 మార్చి 15న హత్య జరగడానికి ముందు రోజు మార్చి 14న భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఈ హత్యకు కుట్ర జరిగినట్లు ఆ సమయంలో ఏ-2గా ఉన్న సునీల్‌కుమార్ యాదవ్ సాయంత్రం సుమారు గంట పాటు భాస్కర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నట్లు గూగుల్ టేకవుట్ ద్వారా వాస్తవాలు వెలుగులోకి తెచ్చింది. ఆ సమయంలో ఏ-4గా ఉన్న దస్తగిరి వివేకాను హత్య చేసేందుకు గొడ్డెలి కోసం కదిరికి వెళ్లి భాస్కర్‌రెడ్డి ఇంటి వద్దకు వచ్చే వరకు సునీల్‌కుమార్ భాస్కర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నట్లు అప్రూవర్‌గా మారిన దస్తగిరి తన వాంగ్మూలంలో ప్రొద్దుటూరు మెజిస్ట్రేట్ ఎదుట చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఈ హత్యకు సంబంధించి సుమారు రూ.40కోట్లను భాస్కర్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలు తమకు ఇస్తారని ఏ-1గా ఉన్న వివేకా ప్రధాన అనుచరుడు తనకు చెప్పినట్లు దస్తగిరి ఈ అంశాన్ని కూడా తన వాంగ్మూలంలో తెలిపాడు. వీటన్నింటినీ పరిశీలించిన సీబీఐ అధికారులు గత ఏడాది వరుసగా సునీల్‌కుమార్ యాదవ్, అతని బంధువు భరత్‌కుమార్, దస్తగిరిలను అరెస్టు చేసి విచారించారు. పలు దఫాలుగా వీరిని కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంతో పాటు పులివెందుల ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విచారించి ఎటక్టకేలకు వీరి పాత్ర ఉన్నట్లు అప్పట్లో వరుసగా వీరి ముగ్గురిని సీబీఐ అరెస్టు చేసింది. అనంతరం ఏ-4గా ఉన్న దస్తగిరి సీబీఐ అధికారులకు అప్రూవర్‌గా మారి హత్య కుట్రకోణాన్ని ఏ-5గా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన శిష్యుడు శివశంకర్‌రెడ్డిని గతేడాది అరెస్టు చేసింది. అయితే ప్రస్తుతం సునీల్‌కుమార్ యాదవ్, భరత్‌కుమార్, శివశంకర్‌రెడ్డిలు ఏడాది కాలంగా జైలులోనే ఉన్నారు. వీరు పలుమార్లు ఏపీ, తెలంగాణ హైకోర్టులలో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ కేసు విచారణలో ఉన్నందున వారికి బెయిల్ మంజూరు కాలేదు. అయితే ఈ తరుణంలో సీబీఐ అధికారుల బృందంలో ప్రధాన అదికారి ఎస్పీ రాంసింగ్ ఏకపక్షంగా విచారణ చేయడం, ఈ కేసులో తమను ఇరికిస్తున్నారని అదే విధంగా తమ కుటుంబాల సభ్యులను రాంసింగ్ వేధిస్తున్నాడంటూ ఎంపీ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలతో పాటు శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ సుప్రీం కోర్టులో సీబీఐ అధికారులపై పిటీషన్ దాఖలు చేసింది. విచారణ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నందున తన భర్తకు బెయిల్ ఇవ్వాలని ఏడాదిగా జైలులోనే ఉన్నాడని ఆమె తన పిటీషన్‌లో పేర్కొనడంతో ఈ కేసుకు సంబంధించి ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు సీబీఐ అధికారులను మందలించి ఏప్రిల్ 30వ తేదీ లోపు కేసు విచారణ పూర్తి చేసిఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా విచారణ అధికారిగా కొనసాగిన ఎస్పీ రాంసింగ్ విచారణ జాప్యం చేస్తున్నందున అతనిపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో విచారణ అధికారిని మార్పు చేయడంతో పాటు కేసు త్వరితగతిన పూర్తి చేయాలని సీబీఐ డైరెక్టర్‌ను ఆదేశించడంతో ఈ కేసుకు సంబంధించి ఇన్‌ఛార్జిగా ఉన్న సీబీఐ డీఐజీ చౌరాసియా ఆధ్వర్యంలో ఎస్పీ విశాల్‌సింగ్, ఏఎస్పీ ముకేష్, ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి, తునియాలతో పాటు ఆరుగురు సభ్యులతో కూడిన కొత్త బృందాన్ని ఈ కేసు విచారణకు నియమించింది. కొత్త టీం కేసు విచారణలో దూకుడు పెంచి ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి రెండు రోజుల క్రితం అరెస్టు చేసి అతను ఇచ్చిన సమాచారంతో తాజాగా ఆదివారం అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసింది. వివేకా హత్య జరిగి నాలుగు సంవత్సరాలు పూర్తయిందది. ఈ హత్య జరిగినప్పుడు అప్పటి తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఎస్పీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో ఒక సిట్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఈ టీం వివేకా హత్య కేసులో ప్రస్తుతం నిందితుడిగా ఉన్న అందరి పాత్ర ఉందని అప్పట్లో ఉందని తేల్చి చెప్పినప్పటికీ ఆ సమయంలో వివేకా అనుచరుడు ఎర్రగంగిరెడ్డి, పీఏ కృష్ణారెడ్డి, వంట మనిషి కుమారునితో సహా ముగ్గురిని మాత్రమే అరెస్టు చేసింది.

ప్రస్తుతం వీరు బెయిల్‌పై ఉన్నారు. అయితే ఎర్రగంగిరెడ్డి సాక్షులను బెదిరిస్తూ విచారణకు ఆటంకం కలిగిస్తున్నాడనే ఆరోపణలతో సీబీఐ ఎర్రగంగిరెడ్డి కేసు తెలంగాణకు మార్చిన నేపథ్యంలో ఆయన బెయిల్ రద్దు చేయాలని పిటీషన్ దాఖలు చేసింది. ఆ పిటీషన్ ప్రస్తుతం తెలంగాణ కోర్టులో విచారణలో ఉంది. అంతేకాకుండా భాస్కర్‌రెడ్డి సీబీఐ అధికారులపై ఆరోపణలు చేస్తూ వేసిన మరో పిటీషన్ ఇదే కోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో వీటన్నింటినీ పక్కన పెట్టి ఎట్టకేలకు భాస్కర్‌రెడ్డిని ఏ-7 గా చేర్చి అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసును సాధ్యమైనంత త్వరలో రోజుల వ్యవధిలోనే పూర్తి చేసేందుకు సీబీఐ కసరత్తు చేస్తోందని దీన్ని బెట్టి అర్థమవుతోంది. వివేకా కుమార్తె సునీతారెడ్డి ఈ కేసు విచారణలో ఏపీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని సుప్రీంకోర్టులో గత ఏడాది మార్చిన పిటీషన్ వేయడంతో విచారించిన ధర్మాసనం కేసు విచారణ తెలంగాణకు బదిలీ చేయడంతో దర్యాప్తు వేగవంతమైంది. అంతేకాకుండా సునితారెడ్డిపై ఆమె కుటుంబ సభ్యులతో పాటు వివేకా రెండో భార్య షేక్ షమీంల పాత్రపైన కూడా విచారించాలంటే అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి భార్యలు తమ తరుపు న్యాయవాదుల ద్వారా వేర్వేరు పిటీషన్లు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేశారు. అయితే ఈకేసుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేస్తానంటూ ఆమె తన వద్ద ఉన్న సమాచారాన్ని కోర్టుకు చెప్పేందుకు వారు వేసిన పిటీషన్ ఇంప్లీడ్ కావడంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరు చేసేది లేక మిన్నకుండి పోయారు. ఏది ఏమైనా వివేకా కుమార్తె సునీత చేసిన పోరాట ఫలితంగా సీబీఐ తమ విచారణలో దూకుడు పెంచి సొంత కుటుంబంలోనే కుట్ర దారులుగా ఉన్న భాస్కర్‌రెడ్డిని ఏ-7గా చేర్చి అరెస్టు చేయడం గమనార్హం.



## తిరుమల ఆస్థానమండపం వద్ద అగ్నిప్రమాదం

### కార్పెట్లకు నిప్పుపెట్టడంతో మంటలు

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భక్తుల రద్దీతో, వ్యాపారాలతో కిటకిటలాడే వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న ఆస్థానమండపం సమీపంలో ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. ఆస్థానమండపం ప్రాంతంలో ఓ మూలన వినియోగించబడేసిన కార్పెట్లు, ఫుట్ మ్యాట్లు ఉండటంతో వాటికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు లేచాయి. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల అగ్నిమాపకసిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మంటలను అదుపుచేశారు.ఎవరికీ ఎక్కడా ఎలాంటి నష్టం జరగలేదు.

## ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థి మృతి

**పిడుగురాళ్ల,(పల్నాడుజిల్లా), ఏప్రిల్16, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థి గుండె పోటుతో మృతిచెందిన సంఘటన విషాదం నింపింది. సేకరించిన వివరాల ప్రకారం విద్యార్థి కోటి స్వాములు 8వ తరగతి చదువుతున్నాడు. శనివారంరాత్రి భోజనం చేసిన తర్వాత ఉన్నట్టుండి కింద పడిపోయాడు, పైగా అన్నంతిన్నాక తనకు ఊపిరాడటం లేదని తోటి స్నేహితులతో చెప్పాడు. దీంతో హాస్టల్ వార్డెన్ విద్యార్థి కోటిస్వాములును వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు.

## కృష్ణానదిలో యువకుడు గల్లంతు

**తాడేపల్లి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** నదిలో ఈత కొడదామన్న సరదాతో యువకుడు గల్లంతయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. ఐదుగురు స్నేహితులతో కలిసి కృష్ణా నదిలో ఈతకని విజయవాడ కృష్ణలంక ప్రాంతానికి చెందిన లంక జైకృష్ణ (23) అనేయువకుడు నదిలోకి దిగాడు.. అయితే ప్రమాదవశాత్తూ జైకృష్ణ నదిలో మునిగి గల్లంతయ్యాడు. కాగా నదీతీరంలో జైకృష్ణ కోసం తాడేపల్లి పోలీసులు గాలిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని సిఐ శేషగిరిరావు పరిశీలించారు.

### మద్యం కుంభకోణం తప్పుడు ఆరోపణ

≫ తెలుస్తోంది. విచారణ అనంతరం సిబిఐ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ మీడియాతో సంక్షిప్తంగా మాట్లాడారు. సిబిఐ తనను దాదాపు 9 గంటలపాటు ప్రశ్నించగా, తాను సమాధానమిచ్చానన్నారు. మద్యం కుంభకోణం అనేది తప్పుడు ఆరోపణ అని ఆయన అన్నారు. ఇదంతా చెడు రాజకీయాల్లో భాగమన్నారు. ఆమ్‌కత్తర్ ఇమాందార్ పార్టీ అన్నారు. ఆప్‌ను అంతం చేయాలనుకున్నారు. కానీ, ఈ దేశ ప్రజలు తమతోనే ఉన్నారని కేజ్రీవాల్ అన్నారు. ఈ కేసులో సాక్షిగానే కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సిసి కెమెరా పర్యవేక్షణలో కేజ్రీవాల్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

### వారం - వర్జ్యం

**17-4-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
ద్వాదశి మ.02-47; పూర్వాభాద్ర రా.01-47
వర్జ్యం ఉ.09-12 ల 10-42
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో ప్రతికూలతలు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**మిథునం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. విద్యార్థులకు విజయం.

**కర్కాటకం:** ప్రతికూలతలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు పనివత్తిడి.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. సంతాన ప్రాప్తి.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం. రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారం.

**మకరం:** అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. సంయమనంతో మెలగండి.

**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ప్రముఖులను సందర్శిస్తారు.

**మీనం:** సందిగ్ధ పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 664936
2nd Prize Rs.7000/- 49079
3rd Prize Rs.3500/-
01663 17012 19317 54884 67117
68649 74104 79921 84746 88368
4th Prize Rs.200/-
0252 0326 2236 3264 3416 3620 5383
7172 9644 9651
5th Prize Rs.100/-
0179 1832 2312 3211 5699 8771 8867
9422 9504 9650
6th Prize Rs.50/-
0575 1810 4105 4944 6060 7506 8683
0581 1855 4231 4991 6121 7848 8752
0693 2106 4233 5110 6409 7942 8758
0713 2420 4262 5201 6440 8087 8903
0851 2478 4348 5252 6481 8113 8991
0856 2533 4490 5266 6805 8203 9005
0905 3056 4503 5289 6813 8211 9097
0915 3467 4575 5305 6815 8243 9155
1271 3489 4674 5316 6845 8285 9672
1281 3494 4718 5416 6883 8305 9920
1325 3666 4728 5417 6910 8373
1404 3703 4756 5451 7051 8447
1549 3950 4775 5633 7158 8461
1587 3956 4925 5663 7283 8527
1602 4073 4941 5856 7424 8586

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 563629
2nd Prize Rs.7000/- 55910
3rd Prize Rs.3500/-
39327 44063 51427 70382 72621
79760 81216 91349 93717 96761
4th Prize Rs.200/-
1712 2496 3221 3503 4735 7535 8959
9358 9660 9855
5th Prize Rs.100/-
0357 0445 0597 0661 3101 4369 4914
6117 6416 7378
6th Prize Rs.50/-
0159 1842 3029 4132 5609 7743 9310
0253 1888 3143 4467 5652 7779 9355
0285 1892 3165 4504 5704 7965 9499
0287 2051 3209 4583 5806 8002 9619
0481 2194 3234 4748 5817 8090 9626
0487 2217 3293 4759 5925 8217 9651
0773 2235 3300 4762 5958 8221 9776
1361 2239 3371 4932 6031 8294 9974
1393 2364 3522 4956 6270 8331 9990
1394 2369 3534 5055 6389 8350 9996
1421 2402 3761 5175 6871 8898
1428 2521 3844 5189 7034 8916
1497 2555 3921 5267 7531 8956
1517 2808 3927 5375 7621 9115
1772 2919 4000 5461 7645 9171

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 253287
2nd Prize Rs.7000/- 05446
3rd Prize Rs.3500/-
10096 13243 30602 37533 47995
75848 76684 92874 93856 98126
4th Prize Rs.200/-
0274 1866 3006 3821 4951 5569 6288
6499 6631 6956
5th Prize Rs.100/-
3280 3674 4040 5112 5220 7194 7781
8648 8983 9196
6th Prize Rs.50/-
0078 1137 2949 5397 6463 7380 8965
0167 1221 3265 5480 6493 7526 9027
0190 1303 3451 5558 6516 7673 9088
0202 1470 3595 5625 6608 7680 9173
0275 1620 3667 5646 6624 7808 9296
0403 1623 3742 5717 6772 8014 9352
0448 1688 3876 5754 6872 8147 9356
0697 1980 3910 5759 6914 8169 9404
0714 2280 3926 5905 7016 8170 9651
0806 2338 4288 6023 7041 8379 9719
0819 2426 4339 6244 7065 8537
0835 2609 4459 6252 7108 8639
0895 2739 4750 6314 7166 8855
0908 2768 5181 6457 7184 8898
1000 2784 5333 6462 7284 8921

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 315542
2nd Prize Rs.7000/- 52893
3rd Prize Rs.3500/-
05631 08793 11428 52767 64481
67987 76530 92751 94774 96643
4th Prize Rs.200/-
1304 1619 2575 3310 4562 5067 6203
8045 8533 9374
5th Prize Rs.100/-
1013 3056 4396 5572 5598 5722 6611
7610 8890 9496
6th Prize Rs.50/-
0139 1855 3507 4861 6121 7420 8689
0186 1884 3602 4902 6168 7488 8696
0264 1925 3684 4999 6187 7804 8701
0354 1998 3726 5049 6270 8091 8784
0393 2116 3733 5128 6332 8101 8873
0423 2126 3772 5294 6627 8144 9199
0436 2197 3814 5329 6745 8250 9278
0521 2313 3825 5379 6903 8282 9336
0909 2336 3839 5410 7015 8341 9538
1281 2423 3845 5491 7041 8440 9926
1285 2572 4153 5697 7066 8490
1352 3212 4174 5733 7164 8495
1593 3230 4180 5942 7277 8501
1616 3288 4298 5985 7312 8519
1726 3433 4439 6115 7370 8522

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 182794
2nd Prize Rs.7000/- 09346
3rd Prize Rs.3500/-
13785 17990 28634 31057 31328
32688 34303 64428 67673 73875
4th Prize Rs.200/-
1452 2478 3294 7180 7659 7872 8282
8420 8585 9648
5th Prize Rs.100/-
0456 0752 1360 1808 3206 3589 3794
7375 8432 8494
6th Prize Rs.50/-
0095 2079 3690 5158 6743 7789 9221
0134 2144 3705 5381 6748 7891 9373
0168 2162 3748 5519 6954 7971 9392
0357 2260 3839 5523 6967 8293 9445
0490 2533 3861 5710 7051 8337 9530
0587 2560 3939 5794 7165 8338 9534
0929 2638 3996 5820 7194 8384 9767
0953 2657 4074 5974 7312 8439 9779
0962 2674 4644 6133 7364 8458 9830
1200 2714 4647 6187 7409 8464 9937
1605 2931 4703 6217 7491 8526
1749 3010 4765 6334 7536 8576
1751 3153 4908 6416 7693 8710
1974 3353 4986 6561 7730 8794
2001 3448 5125 6737 7766 8925

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 864671
2nd Prize Rs.7000/- 13792
3rd Prize Rs.3500/-
02380 26089 26320 47836 49237
52509 58917 73316 74806 94880
4th Prize Rs.200/-
0041 0340 1297 2706 3633 4157 5500
6434 6759 7461
5th Prize Rs.100/-
0106 3233 3495 6654 7885 8273 8340
8543 8658 9658
6th Prize Rs.50/-
0080 1478 3313 4879 6944 7913 9628
0090 1490 3447 4951 7134 7930 9629
0122 1701 3533 5026 7138 8000 9661
0449 1733 3659 5291 7157 8048 9682
0468 1956 3928 5292 7351 8152 9817
0670 2230 4003 5605 7477 8212 9830
0852 2286 4088 5657 7538 8293 9833
1089 2298 4178 5833 7549 8380 9938
1144 2427 4193 5849 7555 8400 9964
1176 2686 4216 5902 7645 8476 9995
1251 2723 4335 6340 7692 8551
1256 2738 4352 6369 7720 8922
1332 2739 4548 6382 7734 9263
1400 2791 4692 6745 7862 9410
1419 3050 4756 6871 7897 9468

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 572411
2nd Prize Rs.7000/- 01559
3rd Prize Rs.3500/-
27101 30101 40364 43315 71269
80596 81581 91069 96614 99901
4th Prize Rs.200/-
0550 0806 1213 3764 6196 6228 6763
7414 8413 9273
5th Prize Rs.100/-
1065 2255 3768 4063 4156 6004 6037
6083 8195 8734
6th Prize Rs.50/-
0003 1528 3378 5520 6860 7705 9093
0037 1573 3412 5663 6902 7922 9210
0215 1614 3604 5734 6994 8027 9238
0511 1653 3748 5831 7054 8098 9336
0592 1672 3754 5833 7134 8226 9357
0645 1696 3905 6042 7142 8233 9421
0649 1998 4028 6067 7310 8313 9531
0746 2596 4057 6101 7415 8361 9767
0819 2748 4404 6106 7417 8623 9925
0910 2788 4568 6118 7442 8648 9963
1022 2795 4612 6174 7510 8651
1044 2902 4854 6212 7527 8729
1220 3087 4961 6453 7550 8739
1344 3243 5027 6590 7559 8771
1349 3341 5049 6780 7586 8842

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 986101
2nd Prize Rs.7000/- 03477
3rd Prize Rs.3500/-
00236 04272 17882 19248 27284
34701 50770 71965 84312 84531
4th Prize Rs.200/-
0974 1209 1389 1562 2606 3781 3970
5419 6368 7435
5th Prize Rs.100/-
0386 0509 1831 3929 4178 4455 4736
7725 8351 9364
6th Prize Rs.50/-
0031 1318 2816 4259 5970 7362 8764
0222 1478 3045 4346 6029 7405 8796
0428 1524 3079 4349 6107 7421 8870
0554 1680 3176 4467 6139 7682 8876
0601 1888 3228 4495 6223 7701 8975
0616 2068 3472 4627 6227 7830 9044
0647 2086 3565 4647 6445 7835 9203
0668 2143 3586 4908 6709 7853 9374
0672 2265 3619 5055 6726 7957 9395
0712 2312 3633 5349 6727 8005 9923
0809 2350 3813 5411 6742 8257
1145 2602 3847 5608 6770 8437
1196 2638 3905 5658 6860 8454
1219 2704 3965 5745 7100 8550
1258 2779 3978 5856 7210 8624

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 836938
2nd Prize Rs.7000/- 25174
3rd Prize Rs.3500/-
01895 15936 32029 33679 51314
62948 69955 72804 78715 91455
4th Prize Rs.200/-
1613 2849 3078 5361 5592 6259 7420
8161 8228 8338
5th Prize Rs.100/-
0481 0491 1407 2177 2492 4820 5589
7528 8177 9551
6th Prize Rs.50/-
0035 1199 2950 4794 5881 7429 9014
0045 1247 3243 4831 6021 7523 9035
0057 1276 3244 4891 6054 7548 9547
0136 1329 3321 4945 6158 7628 9609
0233 1473 3408 5107 6331 7843 9658
0376 1776 3640 5124 6343 7866 9677
0418 1784 3841 5187 6410 7881 9698
0426 2189 3998 5487 6572 7898 9708
0509 2274 4048 5532 6900 7998 9740
0587 2447 4065 5552 6964 8009 9995
0682 2583 4226 5616 7008 8355
0696 2756 4274 5638 7156 8463
0850 2834 4548 5764 7214 8618
0856 2906 4628 5801 7304 8668
1009 2943 4712 5873 7401 8795

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 737538
2nd Prize Rs.7000/- 52738
3rd Prize Rs.3500/-
03928 06833 14510 18293 18324
33367 48193 51315 84447 86072
4th Prize Rs.200/-
0791 1653 2670 2947 4151 4420 4914
5151 5366 6142
5th Prize Rs.100/-
0308 0481 0852 1400 1714 4125 8602
8794 8883 9838
6th Prize Rs.50/-
0060 1447 2901 4659 6227 7484 9099
0099 1596 3103 4679 6268 7497 9289
0166 1699 3123 4727 6286 7768 9293
0260 1921 3159 4947 6349 7864 9314
0402 1935 3204 4956 6531 7871 9370
0446 1941 3412 5443 6703 7894 9388
0684 1960 3476 5445 6896 7899 9405
0990 2059 3489 5760 6961 7970 9524
0995 2062 3677 5826 6985 8164 9549
1034 2142 3715 5900 7123 8446 9899
1067 2261 3913 5948 7171 8487
1082 2427 4041 6049 7212 8523
1114 2495 4467 6082 7228 8811
1131 2746 4593 6097 7231 8981
1401 2794 4629 6111 7239 9029

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 347855
2nd Prize Rs.7000/- 71907
3rd Prize Rs.3500/-
14519 25144 36428 36829 47399
58724 69823 71236 82344 93440
4th Prize Rs.200/-
0999 2193 4130 6351 6658 6926 7120
9421 9748 9906
5th Prize Rs.100/-
0807 1046 2880 4352 4501 5596 6090
7397 9282 9450
6th Prize Rs.50/-
0192 1529 2857 4641 5507 7807 9257
0242 1582 3000 4869 5604 7856 9351
0398 1828 3278 4882 5638 8007 9493
0509 1860 3310 4885 5695 8015 9573
0548 1927 3407 4968 5790 8166 9607
0628 1941 3495 4981 5923 8244 9650
0680 2095 3607 5190 6227 8260 9677
0691 2222 3680 5254 6273 8295 9839
0791 2226 3922 5260 6406 8330 9877
0913 2279 3933 5322 6762 8474 9938
0925 2281 4326 5376 6990 8627
1063 2597 4362 5424 7148 8903
1229 2602 4464 5450 7290 8909
1337 2669 4586 5470 7391 9031
1358 2693 4606 5489 7786 9204

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 135636
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
13388 24600 35248 35491 35897
57418 68274 79235 81607 92486
4th Prize Rs.200/-
0549 3104 3406 4583 4618 6042 6258
6401 6553 8390
5th Prize Rs.100/-
0005 2457 2714 3777 3934 4354 6523
6534 6659 8185
6th Prize Rs.50/-
0032 1409 3155 4392 5817 7114 8314
0051 1524 3184 4401 5944 7237 8501
0089 1571 3235 4512 5968 7294 8681
0120 1696 3239 4545 6022 7363 8711
0141 1850 3246 4571 6162 7424 8755
0202 2343 3272 4665 6182 7442 8760
0451 2351 3345 4873 6199 7646 9087
0476 2372 3452 5057 6485 7792 9156
0645 2447 3570 5111 6550 7936 9537
0648 2476 3575 5238 6673 8013 9749
0987 2598 3648 5307 6851 8071
0991 2718 3968 5447 6998 8097
1044 2989 4095 5470 7015 8237
1077 3045 4328 5643 7048 8304
1318 3127 4355 5744 7100 8306

## నకిలీ వెబ్‌సైట్లపై కేసులు

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దర్శనం,వసతి కల్పిస్తామని నకిలీ వెబ్‌సైట్లు నిర్వహిస్తున్న 40మందిపై టిటిడి ఐటి విభాగం పోలీసు కేసులు నమోదు చేసింది. ఐటి జిఎం సందీప్‌రెడ్డి ఫిర్యాదుపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేసి నిర్వాహకులపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పేరున నకిలీ వెబ్‌సైట్లు నిర్వహించే వారిని పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంగా పోలీసులు,టిటిడి ఐటి విభాగం చర్యలు చేపడుతోంది.



## సాగర్ కుడికాలువ ద్వారా నీరు విడుదల

**విజయపురిసౌత్ (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ నాగార్జునసాగర్ ఆంధ్ర సీఇ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు 6 టిఎంసిల నీటి విడుదలకు అంగీకరించినట్లు కుడి కాలువ డిఇ మురళీధర్ తెలిపారు. రాత్రి 7 గంటలకు తొమ్మిదవ హెడ్ రెగ్యులేటర్ ద్వారా 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వీలును బట్టి సోమవారం ఉదయంకల్లా 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## తూకాల మాయ.. తూతూ మంత్రంగా పంపిణీ

**కొండపి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పొన్నూరు మండలంలో రేషన్ షాపుల దుకాణాల్లో పేదలకు అందించాల్సిన కిలో బియ్యం రూపాయి పంపిణీలో భారీగా మోసం జరుగుతున్నట్లు లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. రేషన్ షాపు డీలర్లు తూకంలో మాయాజాలం ప్రదర్శిస్తూ పేదలను నిలువున మోసం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పేదలకు పంపిణీ చేయాల్సిన



సరుకులు డీలర్లు వారికి అందించే క్రమంలో కాటాపైనే బియ్యం పెట్టి లబ్ధిదారుల నుండి వేలిముద్రలు వేయించుకుని అంతర్జాలయంలో వారికి అనుమతి కాగానే లబ్దిదారులకు సరుకులు అందించాలి. ఆ క్రమంలో డీలర్లు వారికి కంది పప్పు, చక్కెర లాంటివి మాత్రమే ఇచ్చి బియ్యం మాత్రం అంతర్జాలంలో ఒకే కావడం లేదని చెప్పి వారిని వెనక్కి పంపిస్తున్నట్లు సమాచారం. వారికి తెలియకుండానే బియ్యంకూడా ఇవ్వకుండా ఇచ్చినట్లుగానే ఎలక్ట్రానిక్ కాటాపై తూకం రాళ్లు ఉంచి వారికి బియ్యం కాకుండా, చక్కెర కందిపప్పు ఇచ్చి వారితో వేలిముద్రలు వేయించుకుని పంపించివేస్తున్నారు. మరికొందరికి బియ్యం మాత్రమే ఇచ్చి మిగిలిన సరుకులు రావడం లేదని వారికి చెప్పిపంపిస్తున్నట్లు పలు గ్రామాల్లోని లబ్దిదారులు తెలియజేస్తున్నారు. అయితే కొన్ని రోజులు ఆగిన తరువాత బియ్యం వస్తాయని చెప్పి తీరా సమయం ముగిసే సరికి బియ్యం వెనక్కి పోయాయని వారికి చెప్పి పంపిస్తున్నారని లబ్దిదారులు తెలిపారు. బియ్యం తప్పనిసరిగా ఇవ్వవలసి వస్తే రాళ్లు మాత్రం కాటాపై ఉంచి వారితో వేలిముద్రలు వేసుకుని కాటా ద్వారా కాకుండా కొలత ద్వారా వారికి రావాల్సిన వాటికంటే తగ్గించి ఇస్తున్నట్లుగా ఆయా గ్రామాల్లో సమాచారం. ఈ విధంగా సేకరించిన బియ్యాన్ని, కంది పప్పును యధేచ్ఛగా నల్లబజారుకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదంటే వారికి ఏ పాటిగా మడుపులు అందుతున్నాయోనని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలను బలపరుస్తూ కొండపి మండలంలో విజిలెన్స్ వరుస దాడుల్లో రేషన్ బియ్యం భారీగా పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి డీలర్ల స్థాయిలో జరుగుతున్న అవినీతిని అడ్డుకుంటే ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు ప్రజలకు అందుతాయని పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్

**డిటిని వివరణ కోరగా ...**తన దృష్టికి ఈ విషయం రాలేదని, మండలంలో పరిశీలించి ప్రతి రేషన్ షాపును తనిఖీ చేసి అవినీతి జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.



### రైతుల విద్యుత్ పరికరాలే టార్గెట్..

# చోరీలకుపాల్పడే ముఠా అరెస్ట్

### బాపట్ల, ప్రకాశం జిల్లాలోని 8 కేసుల్లో సొత్తు గుర్తింపు,67 కేజీల రాగి తీగ స్వాధీనం

### సంతమాగులూరు సిఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 8కేసుల మిస్టరీ ఛేదించిన ఎస్సై శివకుమార్ సిబ్బంది, బాపట్ల ఎస్పీ అభినందనలు



ఆదివారం సంతమాగులూరు పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వివరాలు వెల్లడిస్తు్న సిఐ లక్ష్మణ్

**అద్దంకిరూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** ఎండలకు, వానలకు ఆరుగాలం కష్టపడినా వారి కష్టం చేతికందకొక వైపు తల్లడిల్లి పోతున్న రైతులకు చోరుల బెడదా తప్పడంలేదు. పోలాలల్లోని విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ చేస్తూ అన్నదాతలను అవస్థలకుగురిచేస్తున్నారు. సమాజానికి పట్టెడు అన్నంపెట్టే అన్నదాతల వస్తువులను చోరీ చేసే వారి కదలికలపై నిఘా పెట్టిన సంతమాగులూరు పోలీసులు ఒకకేసు ఆధారంగా దర్యాప్తును ప్రారంభించి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా బాపట్ల, ప్రకాశం జిల్లాలోని 8 కేసుల మిస్టరీని ఛేదించారు. అద్దంకి పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు దురలవాట్లకు అలవాటుపడి వారి వ్యసనాలకు డబ్బు సమకూర్చుకునేందుకు అడ్డదార్లు తొక్కుతూ రైతులు పొలాల్లో ఉండే వ్యవసాయ బోర్లలోని మోటార్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సోలార్ సెట్లు దొంగతనాలు చేస్తూ వారి వ్యవవసనాలను కొనసాగించే అంతర్ జిల్లా నేరస్తులను సంతమాగులూరు పోలీసులు అరెస్ట్ చేసి వారినుండి సొత్తును రికవరీ చేసి నిందితులను కోర్టు మెట్లు ఎక్కించారు. నిందితుల వివరాలను ఆదివారం సంతమాగులూరు పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం.లక్ష్మణ్ వివరించారు.

సంతమాగులూరు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు చోరీలు జరుగుతున్న నేపద్యంలో నేరస్తులపై నిఘా పెంచేందుకు తనచూ తనిఖీలు ముమ్మరంచేవారు. ఈ నేపద్యంలో బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు సూచనల మేరకు సీఐ ఎం.లక్ష్మణ్ పర్యవేక్షణలో ఎస్సై శివకుమార్ ఆదివారం తన సిబ్బందితో ఏల్చూరు చెరువు సమీపంలో అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిలో వాహనాలను తనిఖీ చేస్తూ తనిఖీ చేసేందుకు ఆటోను ఆపగా అందులోని ముగ్గురు యువకులు ఒక తెల్ల గోతం మూట తీసుకుని ఆటో దిగి అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వారిని గమనించిన పోలీసులు విచారించగా తీగలాగితే డొంక కదిలిన చందంగా రెండు జిల్లాలోని 8 కేసుల మిస్టరీ బట్టబయలు అయింది.సీఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల మేరకు అద్దంకి మండలంలోని అద్దంకి పట్టణంకు చెందిన కనపర్తి వినోద్ కుమార్, గరటయ్య కాలనీకి చెందిన సింహాద్రి రవి, సింగరకొండపాలెం గ్రామాలకు చెందిన వెర్రిబొయిన ఏడుకొండలు చెడు అలవాట్లకు అలవాటుపడి రైతుల చేలల్లోని మోటార్లు ,విద్యుత్ ట్రాన్స్‌ఫార్లు చోరీలు చేస్తూ ఉంటారు. ఈనేపద్యంలో నిందితులను విచారించగా అద్దంకి మండంకు చెందిన ఈ నిందితులు బాపట్ల జిల్లా సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని సంతమాగులూరు పోలీస్టేషన్‌లో నమోదైన 46/2022,44/2023కేసులలోను, అద్దంకి పోలీస్టేషన్ లో నమోదైన 178/2022,94/2023 కేసులలోను, తాళ్లూరు పోలీస్టేషన్‌లో నమోదైన 111/2022, 5/2023, 37/ 2023 కేసులలోనూ ,దర్శి పోలీస్టేషన్లో నమోదైన 86/2023 కేసులలో నిందితులుగా వీరిని గుర్తించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులతో పాటు సురేష్ అను మరోవ్యక్తి కూడా ఉన్నట్లు నిందితులు తెలిపారు. నిందితులు ఇప్పటివరకు అందిన సమాచారంమేరకు మొత్తం 112 కేజీల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లతోని విద్యుత్ వైర్లు చోరీ చేసినట్లు అందులో 45 కేజీల రాగివైరు అమ్ముకుని ఆడబ్బు ఖర్చుచేసినట్లు నిందితులు తెలిపారు.నిందితుల వద్ద నున్న 67 కేజీల వైరును స్వాదీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు సీఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు.మరో నిందితుని కోసం గాలిస్తున్నపట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసిన ఎస్సై శివకుమార్ ను సిబ్బందిని బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినట్లు సీఐ లక్ష్మణ్ తెలిపారు.

## వాసవి మిత్రమండలి సేవలు ఆదర్శనీయం : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** వాసవి మిత్రమండలి సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మిత్ర మండలి దశమ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నరసరావుపేటతో పాటు ఇతర పట్టణాలు, గ్రామాలలో వాసవి మిత్రమండలి సభ్యులు సమాజంలోని ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. కరోనా సమయంలోనూ వారు ప్రజలకు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ఆదర్శవంతంగా వారి కార్యక్రమాలు ఉంటాయన్నారు. పలు రంగాలలో సేవలందించిన 27 మందిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సత్కరించారు. పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు ప్రవల్లిక సత్యం, ఊరా భాస్కరరావు, చేగు వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టాభిరామస్వామి దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమానికి చేగు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, 'పూడా' ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పట్టణ ప్రముఖులు, వాసవి మిత్రమండలి నాయకులు

# ఎన్ని కుతంత్రాలు చేసినా 2024లో సిఎం జగనన్నే!

### రాజ్యాధికారంలో సింహభాగం బిసిలకే: ఎంఎల్ఎ బియ్యపు మధుసూధన రెడ్డి



ఎంఎల్ఎ బియ్యపు మధుసూధన రెడ్డిని సత్కరిస్తున్న ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం తదితరులు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16ప్రభాతవార్త:**అన్ని రాజకీయపక్షాలు ఏకమై ఎన్ని కుట్రలు పన్నినా,కుతంత్రాలు చేసినా రాబోవు 2024లో జగనన్నముఖ్యమంత్రి కావటం తథ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పేడుమండలం పల్లంలో ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యంకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సమావేశానికి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. ఆత్మీయసభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ పరిపాలనలో జగనన్న బిసిలకు రాజ్యాధికారంలో సింహభాగం అందించారని వివరించారు.అందులోభాగంగానే చిత్తూరు,తిరుపతి, కడప జిల్లాలకు సంబంధించి బిసిలకు, డాక్టర్ వృత్తిలో ఉన్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు ఎంఎల్‌సి అవకాశం కల్పించి బిసిలకు పెద్దపీట వేసారన్నారు.ముఖ్యమంత్రి అన్నికోణాల నుంచి పరిశీలించి ఏరి కోరి డాక్టర్ సిపాయిని ఎంపిక చేసుకున్నారని వివరించారు. తెలుగుదేశంతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కుట్రలుపన్నినా కుతంత్రాలు చేసిన 2024లో మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయటం తథ్యమని బియ్యపు మధుసూదనరెడ్డి జోస్యం చెప్పారు.ఎనలేని పథకాలు అనుభవిస్తున్న జనం ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? జగనన్నకు మరో ఐదేళ్ళు అవకాశంకల్పిస్తామా?అని ఎదురు చూస్తున్నారని మధుసూధనరెడ్డి ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు.ఒకటా రెండా ఒక్కొక్క కుటుంబానికి లక్షల రూపాయల లబ్ది చేకూర్చు పథకాలను నిరుపేదలు,బిసిలకు జగనన్న అందించారని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏ కుటంబానికి లబ్ది చేకూరలేదనే విధంగా అందించామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక్క ఈ ప్రాంతం వారికే కాకుండా తిరుపతి పరిసరాల్లోని వారికి కూడా సుమారు 25వేలమందికి ఒకే చోట జగనన్న కాలనీ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు.

### సబ్బు బిళ్ళ:కత్తెర ఇదేనా బిసిల అభివృద్ధి?

రజకులకు సబ్బుబిళ్ల, నాయిబ్రాహ్మణులకు అద్దం ఇవ్వటమే అభివృద్ధిగా ' చెప్పటమే తెలుగుదేశం బిసిలకు ఇచ్చిన వరమని నేడు లక్షల కోట్లు బిసిలకు అందిస్తున్న జగనన్నకు రాబోవు రోజుల్లో తిరుగులేదని ఆదివారం ఏర్పేడుమండలం పల్లంలో జరిగిన ఆత్మీయ సభలో ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం అన్నారు.బిసిల పట్ల తెలుగుదేశం గొప్పలు చెప్పుకోటం తప్ప చేసింది ఏమి లేదన్నారు. నేడు నవరత్నాలను చూసి తెలుగుదేశంపార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. ఒక్కొక్క బిసి కుటుంబానికి నేడు 5 సంవత్సరాల్లో జగనన్న ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రూ.లక్షా 25వేలు ఆర్థిక సహాయం అందించారని వివరించారు. గతంలో ఏ పథకం పొందాలన్నా పచ్చ చొక్కాల జాలి అవసరమన్నారు.కానీ నేడు బ్రోకర్లు,కమిషన్లు లేకుండా ప్రజల ఖాతాల్లో వేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఒక్క జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కాబట్టి నేడు జనం జగనన్నను గుండెల్లోపెట్టుకొని ఆరాధిస్తున్నారని సిపాయి సుబ్రమణ్యం అన్నారు.జగనన్న నవతర్నాలను కొనసాగిస్తే తెలుగుదేశం పార్టీకి పుట్టగతులుండనే భయం పోలిట్‌బ్యూరోలో పట్టుకుందన్నారు.ఈ సందర్భంగా దీర్ఘ కాలం తెలుగుదేశంపార్టీలో ఉన్న పలువురు వైకాపా కండువాను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దగ్గర కప్పుకున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ముద్దాయిల అరెస్టు

**గణపవరం,ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** నిడమర్రు మండలం పెదనింద్రకోలను గ్రామంలో ఈ నెల 14వ తేదిన అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు.గుర్తు తెలియని వ్యక్తులను 16వ తేదిన 11 మంది వ్యక్తులను అరెస్టు చేసారు.ఏలూరు జిల్లా ఎస్‌పి డి మేరి ప్రశాంతి అదేశాలతో ఏలూరు డిఎస్‌పి పైడేశ్వరరావు రాబడిన సమాచారం మేరకు గణపవరం సిఐ ఎం.వి సుభాష్ నిడమర్రు ఇంచార్జీ ఎస్ఐ ఎం వెంకటేశ్వరరావు,చేబ్రోలు ఎస్ఐ కె స్వామి ముద్దాయిలను అదుపులోకి తీసుకోన్నారు. ఏలూరు డిఎస్‌పి పైడేశ్వరరావు మాట్లడుతూ ఈ నెల 14వ తేదిన నిడమర్రు మండలం పెదనింద్రకోలను గ్రామంలో హైస్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు వ్యక్తులు ధ్వంసం చేసారు.ముత్యాల దుర్గగణేష్,సెనసాల భాప్కరరావు,తోట వెంకటేశ్వరరావు, కర్నాటి నరిసింహమూర్తి,గుండబథులా శ్రీనివాసకళ్యాణ్, నరమామిడి ప్రశాంత్‌కుమార్,దాసరి నరేష్,కర్నాటి వెంకటేష్, మరియు ముగ్గురు బాలురు హైస్కూల్ గేటు తాళం పగలకోట్టి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసారు.అ విగ్రహాన్ని పట్టుకోని కోల్లేరు వెళ్ళే దారిలో స్మశానం దాటిన తరువాత పందికోడు కాలువలో పడవెసినారు. ఈ ముద్దాయిలు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి గ్రామంలో అల్లర్లు సృష్టించాలని ప్రయత్నించారు.వీరు మద్యం మత్తులో విగ్రహాన్ని ధ్వంసం చేసారు.వారి వద్ద నుండి 9 సెల్ ఫోన్‌లను.నాలుగు మోటర్‌సైకిల్‌ను స్వాధీనం కోన్నామని అన్నారు. గణపవరం సిఐ సుభాష్,గణపవరం ఎస్ఐ వెంకటేశ్వరరావు,చేబ్రోలు ఎస్ఐ స్వామిని నాగరాజు, శ్రీనివాసు,జగపతిని ఎస్‌పి అభినందించారు.



మీడియా సమావేశంలో మాట్లడుతున్న డిఎస్‌పి పైడేశ్వరరావు

## నేడు ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రంజాన్ మాసం సందర్భంగా ఏపీ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇస్తుంది.ఈ నెల 17వ తేదిన విజయవాడ వన్‌టౌన్ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ విందులో సీఎం జగన్ పాల్గొంటారు.సాయంత్రం 5.45 గంటల నుంచి 7.15 గంటల మధ్య ఇఫ్తార్ విందు జరుగుతుంది.సాయంత్రం 5.30గంటలకు తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలు దేరి ఇఫ్తార్ జరిగే స్థలానికి చేరుకుంటారు.ఇస్లాం సంప్రదాయక ప్రార్థనల అనంతరం సీఎం జగన్ ఇఫ్తార్‌లో పాల్గొంటారు.విందు అనంతరం 7.30గంటల సమయానికి సీఎం జగన్ తన నివాస గృహానికి చేరుకుంటారు.ఇఫార్ విందు సందర్భంగా సీఎం వచ్చే దారిలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.

**అనంతపురం పర్యటన వాయిదా:** సీఎం జగన్ ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన అనంతపురం పర్యటన వాయిదా పడింది.ఈ పర్యటనను ఆయన ఈనెల26కి వాయిదా పడినట్లు సీఎంవో అధికారులు తెలిపారు.జగననన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం జగన్ అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్తున్నారు.



## తిరుమల ఘాట్‌లో మళ్లీ ఏనుగులు

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో శనివారంరాత్రి ఏనుగులగుంపు సంచారం మొదలైంది. ఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలోని అటవీప్రాంతంలో గుంపుగా ఉండటంతో నడకదారి భక్తులు గమనించారు. తిరుపతికి వెళ్ళే వాహనదారులు హడలిపోయారు. అటవీశాఖ సమాచారం అందుకుని ఏనుగులను అడవిలోకి తరిమేసే చర్యలు చేపట్టారు. వేసవికాలం కావడంతో ఆడవిలో ఆహారం దొరక్క,తాగునీరు లేక ఇలా దారితప్పి ఘాట్‌పైకి వచ్చేశాయి. ఘాట్‌లో నడకమార్గం అనుబంధంగా ఉన్న చోట్ల ఏనుగులు గుంపుగా వస్తుండటంతో భక్తులు, వాహనదారులు భయపడుతున్నారు.



## వేడుకగా భాష్యకార్ల ఉత్సవం

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంధానికి "శ్రీభాష్యం"పేరుతో వ్యాఖ్యానం చేసి భాష్యకార్ల ఉత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం వెంకన్న ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. 19రోజులపాటు ఈ ఉత్సవం జరుగుతుంది. 25వతేదీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భాష్యకార్ల ఉత్సవం మొదటిరోజు ఆదివారం ఉదయం తిరుమలేశుని ఆలయంలో మొదటి గంట అనంతరం శ్రీరామానుజులవారిని బంగారు తిరుచ్చిపై నాలుగుమాఢ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా జీయంగార్లు దివ్యప్రబంధ గోష్టిచేపట్టారు. ఈ వేడుకల్లో పెద్దజీయర్, చిన్నజీయర్, పార్‌పత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## అలిపిరి నడకదారి భక్తులకు భూదేవికాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్లు

### సర్వదర్శనంటైమ్‌స్లాట్ టోకెన్లు తిరుపతిలోనే జారీ

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తుల సౌలభ్యం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం పునరుద్ధరించిన 'దివ్యదర్శనమ్ టోకెన్ల'ను అలిపిరి నడకదారి భక్తులకు భూదేవికాంప్లెక్స్‌లోని కౌంటర్లలో జారీ చేస్తున్నారు. ఇప్పటికే ఈ విధానం అమలవుతోంది. నడకదారి భక్తులు తప్పనిసరిగా అలిపిరి భూదేవికాంప్లెక్స్‌కు చేరుకుని అలిపిరి మెట్లమార్గంలో నడిచివెళ్ళడానికి ముందు ఎటువంటి దర్శనం టోకెన్లు, టిక్కెట్లు లేనివాళ్ళు దివ్యదర్శనమ్ టోకెన్లు పొందాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. రోజువారీగా 15వేల దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తుండగా అలిపిరి నడకమార్గం భక్తులకు 10వేల టోకెన్లు, శ్రీవారిమెట్టుమార్గం భక్తులకు 5వేల టోకెన్లు కేటాయిస్తున్న విషయం విదితమే. అలిపిరిలో టోకెన్లు పొందిన భక్తులు గాలిగోపురం 2,083వ మెట్టు వద్ద టోకెన్లు స్కానింగ్ చేసుకోవాలి. స్కాన్ చేసుకోని టోకెన్లు దర్శనానికి అనుమతించబడరు. శ్రీవారి మెట్లుమార్గంలో మాత్రం 1,240వ మెట్టు వద్ద యధాతథంగా దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తారు. ఇక సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ ఉచిత టోకెన్లు తిరుపతిలోని ఆర్టీసి బస్టాండుకు సమీపంలోని శ్రీనివాసం వసతి సముదాయం, రైల్వేస్టేషన్ వద్ద ఉన్న విష్ణునివాసం వసతిసముదాయం, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు వద్ద ఎప్పటిలాగే ఈ సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ అవుతాయి.

## రాష్ట్రంలో హిజ్రాల సంక్షేమం కోసం ట్రాన్స్‌జెండర్ పాలసీ

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో హిజ్రాల సంక్షేమం కోసం ట్రాన్స్‌జెండర్ పాలసీని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 2,207 మంది ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్ర వ్యాప్తంగా నెల,నెల లబ్దిని ప్రభుత్వం అందిస్తోంది.1,683 మంది హిజ్రాలకు గుర్తింపు కార్డులు,571మందికి ఇళ్ళ స్థలాలు,432 మందికి ఇళ్ళు కేటాయించింది. 17స్వయంశక్తి సంఘాలు(ఎస్‌హెచ్‌జి) ద్వారా 267 మందికి లబ్ధికల్పించింది. స్వయం ఉపాధిరంగాల్లో 24మంది హిజ్రాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. నైపుణ్యాభివృద్ధి రంగాల్లో 137గురు హిజ్రాలకు శిక్షణ,48 హిజ్రాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది,తాజాగా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ఒక విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.ఈ విధానం ద్వారా హిజ్రాల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపట్టింది.ఇందుకుగాను వారి కోసం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తోంది. ట్రాన్స్‌జెండర్లుకు సరైన విద్య,వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.వారు నివసించే ప్రాంతాల్లో వారి కోసం అందరిమాదిరిగానే మంచినీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు.ఇళ్ళ స్థలాలు, ఇళ్లు,ఆర్థిక సహాయాలు అందిస్తోంది,వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇచ్చి సాధికారత సాధించేలా సహకారాన్ని అందిస్తుంది.మొత్తంగా వారికి సామాజిక భద్రతకల్పించేలా ప్రభుత్వం పాలసీ అమలు చేస్తోంది,రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లుకు గుర్తింపుకార్డులు జారీచేయనుంది. ట్రాన్స్‌జెండర్ల హక్కులను కాపాడటంతోపాటు వారి సంక్షేమానికి,అభివృద్ధికి రూ.రెండుకోట్లు కేటాయించింది.

వార్త


ప్రపంచాన్ని మరిచిపోయినవాడే ఈ ప్రపంచంలో ఆనందంగా ఉండగలడు.

-అనటోల్ ఫ్రాన్స్

# పెంటగాన్‌ను షేక్‌చేసిన భారీ లీక్!


అమెరికా చరిత్రలో అతిపెద్ద రక్షణరంగ రహస్యాలు లీక్ అయి ప్రపంచదేశాలను కుదిపేసింది. పెంటాగన్ రక్షణ వ్యవస్థ నుంచి లీక్ అయిందాలేక ఎక్కడినుంచి వచ్చాయన్నది ఇప్పటికీ చెప్పకపోయినా ఉక్రెయిన్‌కు అందించే యుద్ధ సాయం, సైనికశిక్షణ, సామగ్రి సరఫరా, నిధుల సాయం వంటి అంశాలు వీటిలో చోటుచేసుకున్నాయి. ఇందుకు సంబంధించి నిఘా వ్యవస్థల్లో పనిచేసిన ఒక యువకుడే ఈ పనికి పాల్పడినట్లు చెపుతూ అమెరికా నిఘా అధికారులు ఒక 21ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. అయితే ఇపుడు ఈపత్రాలు ఎక్కడినుంచి అతడికి వచ్చాయి?ఎలా సంపాదించాడు?ఎవరి సాయంతో వీటిని సాధించగలిగాడు?వీటిని బహిర్గతంచేయడంలో అతనిలక్ష్యం ఏమిటి? యుద్ధతంత్రాలు ఇతరత్రా కీలకరహస్యాలను శత్రుదేశాలకు చేరవేయడం రివాజు. లేదా శత్రుదేశాలకు సంబంధించిన గూఢచారులు అదేపనిలోఉంటూ వాటిని చేజిక్కించుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తుండటం మనం చూస్తున్నాం.అన్నింటికీ భిన్నంగా ఈ యువకుడు చేసిన ఈ హ్యాకింగ్,ఆ తర్వాత సోషల్ వెబ్‌సైట్‌లలో వాటిని బహిర్గతం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఎవ్వరికీ అంతుబట్టకుండా ఉంది. పైగా అరెస్టు అయిన వ్యక్తి ఇప్పటికీ అమెరికా సెక్యూరిటీ వ్యవస్థల్లోనే పనిచేస్తుండటం గమనార్హం.ఈ దశాబ్దకాలంలో ఇంతపెద్ద రహస్యాల లీక్ ఇదేనని రక్షణరంగ నిపుణులుసైతం పేర్కొంటున్నారు. ఎయిర్ నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో జర్నీమ్యాన్ ఈ రహస్యపత్రాల భారీ లీక్‌కు కారణం అయ్యాడంటే అధికారులే విస్తుపోతున్నారు. అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారంసేకరిస్తారు.ఇరాక్, సిరియావంటి చోట్లఅమెరికా పదాతిదళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు కూడా వీటిద్వారానే అమలవుతుంది. అమెరికాలోని 600 మందికిపైగా సైనిక అధికారులకు మాత్రమే వీటితో అనుసంధానం ఉండే లింక్‌లు కేవలం 21 ఏళ్ల కుర్రాడికి ఎలాచేరాయన్నది ఇపుడు అమెరికా సిఐఎ విశ్లేషించాల్సి న అవసరం వచ్చింది.ఈ రక్షణ రహస్యాలు మొట్టమొదటిసారిగా డిస్కార్డ్ అనే సోషల్ వెబ్‌సైట్‌పై కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య రానురాను పెరుగుతూవచ్చింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌ల కోసం వినియోగిస్తుంటారు. వాటిలో మైన్‌క్రాఫ్ట్ అనే గేమ్ కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటు చేసినచాట్‌రూమ్‌లో ఇవి కనిపించాయి.రానురాను ఈ పత్రాలు మరిన్ని ఎక్కువ సంఖ్యలో కనిపించడంతో అమెరికా గూఢచర్య యంత్రాంగం మొత్తం విస్తుపోయింది.14నెలలక్రితం రష్యాదాడితో ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత అమెరికా సైన్యంనుంచి బయటకువచ్చిన అతిపెద్ద రహస్య పత్రాల లీకేజీగా వారే అంగీకరిస్తున్నా రు. వీటిలో కొన్ని ఆరువారాల క్రితమే రూపొందించినవి కూడా ఉన్నాయి. పెంటగాన్ అధికారులు కూడా ఇవి వాస్తవపత్రాలేనని అంగీకరించడం గమనార్హం.ఉక్రెయిన్‌కు అందిస్తున్నయుద్ధ సామగ్రి, సైనికుల శిక్షణకు సంబంధించిన వివరాలున్నాయి. మరికొన్నివారాల్లో మొదలు కాబోతున్న కొత్తదాడుల వ్యూహాల వివరాలు,కొన్ని బ్రిగేడ్ల వివరాలు కూడా వీటిలో ఉండటంచూసి అమెరికా పాలనవ్యవస్థ మొత్తం ఆశ్చర్యానికిలోనైంది. ఇతరదేశాలనుంచి రహస్య డాక్యుమెంట్లు సేకరించివాటిని తమకు అనుగుణంగా మార్చుకోవడం ఈ రష్యా,చైనా,అమెరికా దేశాలకు నిత్యకృత్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.కేవలం ఈమూడేకాదు ప్రపంచంలోని ఏ ఇతర పెద్ద దేశమైనా ఇదేవిధానాలు అనుసరిస్తుంటాయి.తాజాగా ఈ లీక్ వ్యవహారంలో ఏయేట్యాంకులు అందించే వివరాలుకూడా ఉన్నాయి.ఉక్రెయిన్‌కు ఎక్కువగా పశ్చిమదేశాలు అందించినవే ఉన్నాయి. మరోపత్రంలో ఉక్రెయిన్ తూర్పుప్రాంతంలో క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మార్పులు కూడా వివరించారు.శీతాకాలంలో ఉక్రెయిన్ వైమానిక దళానికి ఒకపరీక్షలాగే కొనసాగింది.ఈవైమానిక సామర్థ్యం ఎలాఉంది అనేవివరాలు కూడా ఈ లీక్‌అయిన పత్రాల్లో ఉన్నాయంటే ఈ యువకుడు ఎంతో నైపుణ్యంతోనే కీలకపత్రాలను బహిర్గతం చేసాడన్నది నిర్వివాదాంశం. ఇజ్రాయిల్‌తో మొదలుకుని దక్షిణకొరియా వరకూ ఉక్రెయిన్‌పై ఎలాంటిచర్చలు జరిగాయన్న వివరాలుకూడా వెల్లడిఅయ్యాయి.వీటిలో కొన్ని డాక్యుమెంట్లు టాప్‌సీక్రెట్ అని మార్క్‌చేసారు. మరికొన్ని అమెరికాకు మిత్రపక్షాలుగా ఉన్న దేశాల నిఘావిభాగాలే చూసేందుకు అనుమతి ఉందని కూడా వీటిలో ప్రస్తావించడంచూస్తే అత్యంతలోతుగా ఎంతో వ్యూహాత్మకంగానే వ్యవహరించి వీటినిరాబట్టినట్లు తెలుస్తోంది.అయితే ఉక్రెయిన్‌యుద్ధంలో మృతులవివరాలపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 1.25 లక్షలనుంచి 1.31 లక్షలుగా చెప్పారు.అలాగే రష్యా సైనికులు2.23 లక్షలవరకూ చనిపోయినట్లు ప్రస్తావించిన అంశాలనేరష్యా కూడా అంగీకరించడంలేదు. రష్యాను నిస్తేజపరిచేందుకు మాత్రమే ఈపత్రాల లీక్‌ను అమెరికా వ్యూహాత్మకంగా బయటపెట్టిందని దీనివల్ల రష్యాకు ఎంతమాత్రం నష్టంలేదని ఈలీక్ అంతా భూటకమని కొట్టిపారేస్తోంది.ఇలాంటి లీకులు 2019లో కూడా బ్రిటన్ ఎన్నికల ముందు అమెరికా బ్రిటన్‌వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేసే కీలకపత్రాలు వెలుగులోకి వచ్చాయి. రెడిట్, ఫోర్‌చాన్ మరికొన్ని సోషల్ వెబ్‌సైట్లలో దర్శనమిచ్చాయి. అయితే ఈపత్రాలు తమకు రష్యా వైపునుంచి వచ్చాయని రెడిట్ అంగీకరించింది కూడా గత ఏడాది ఆన్‌లైన్ గేమ్ వార్ థండర్‌లోకూడా కొందరు ప్లేయర్లు ఇలాంటి కొన్ని కీలక డాక్యుమెంట్లను పోస్టుచేసారు. అయితే ఇపుడు ఇవన్నీ బయటకువచ్చిన తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహం ఏమిటన్నదే ఇపుడు ప్రపంచదేశాల్లో చర్చజరుగుతోంది. వ్యూహం మార్చి రష్యా మరింతభీకర పోరుకు దిగితే ఉక్రెయిన్‌పరిస్థితి ఏమిటి? మద్దతిచ్చే దేశాల నుంచి ఉక్రెయిన్‌కు ఎంతమాత్రం అండదండలుంటాయి అన్నదే ఇపుడు మిలియన్ డాలర్‌ప్రశ్నగా మారింది.

అది చేస్తాను, ఇది చేస్తాను అని ప్రతినలు చేయకు. అది నీ శక్తిని ప్రదర్శించకపోగా, నీ వెనుక నీవే పరుగెత్తేటట్లు చేస్తుంది.



పుల్లర్

అతి తక్కువ అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.



వాల్ట్ విట్‌మన్

## ప్రజావాక్కు

### ప్రేరణ కోణం తేల్చండి!

కోడికత్తికేసులో కుట్రకోణం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సంస్థ నిగ్గు తేల్చింది. అంతేకాకుండా నిందితుడు జగన్మోహన్‌రెడ్డి వీరాభిమాని అనికూడా దర్యాప్తులో వెల్లడయినట్లు చెప్పడంజరిగింది.మరి దాడి ఎందుకు చేసినట్లు? అసలు గాయం అయిందా? రాష్ట్రపోలీసులకు ఫిర్యాదు చేయకుండా, వారిపై నమ్మకం లేదని చెప్పడమే కుట్రపూరితం.వైద్యం చేసిన వైద్యులను కూడా విచారించాలి. జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల తర్వాత తాజాగా కోర్టులో వేసిన పిటిషన్ కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. రాజకీయ లబ్ధికోసమే ఈ డ్రామా నడిపించినట్లు ప్రజలు భావిస్తున్నారు. నిందితుడిని, కేసుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న అందరినీ విచారించి డ్రామా కోణాన్ని కూడా ఛేదించాలి. జగన్మోహన్‌రెడ్డి తాజాగా వేసిన పిటిషన్‌లో అనేక అవాస్తవాలు ఉన్నాయి. విమానాశ్రయంలో సిసికెమెరాలు పనిచేస్తున్నా చేయడం లేదని కోర్టును తప్పుదారిపట్టించారు. కుట్రకోణం ఉందనడం పెద్ద కుట్రగా భావించాలి. చట్టం ముందు అందరూ సమానమే! నిజం నిగ్గు తేలాలి. తప్పుచేసిన వారికి శిక్షపడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రతి వ్యక్తికి బాదుడు సెగ?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు.నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధికంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటేఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది.అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చు భారీగా పెరిగాయి.నవరత్నాలు అంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆవాసాలు ఏర్పాటు చేయాలి

పట్టణ ప్రాంతాల్లో, రోడ్లమీద, బస్టాండుల్లో ఎక్కడ చూసినా బిచ్చగాళ్లు కనిపిస్తుంటారు. అద్దాలు అతికించి బస్టాండ్లు కడితే అక్కడ అడుక్కునేవారిని చూస్తే మనసు చలిస్తుంది. ప్రభుత్వం వారి స్థితిగతుల్ని తెలుసుకొని వారికి ఉపాధిని కల్పించి నివాస గృహాలు ఏర్పాటు చేయాలి. అప్పుడే సంపూర్ణ అభివృద్ధి అవుతుంది. పేదరికం అనే అసమానతలు తగ్గుతాయి.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### అమూల్ వద్దు!

పక్కన కర్ణాటక రాష్ట్రంలో అమూల్ పాలు, పాల ఉత్పత్తులకు వ్యతిరేకంగా అక్కడిప్రజలు పెద్దఎత్తున సంఘటితం అవుతున్నారు. అక్కడి పాలకుల దుర్బుద్ధి నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చిన ప్రజాస్పందనగా అర్థం అవుతున్నది. మన రాష్ట్రంలో కూడా పాలకులు పాడి రైతులకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్‌కు ఎర్రతివాచీపరిచి అన్ని విధాలాసహకరిస్తున్నారు.అందుకు ఎంతోప్రజాధనం ఖర్చుపెడుతున్నారు. అధికార యంత్రాంగం మొత్తం అమూల్ సేవలకు అంకితమైపోయింది. పోటీతత్వాన్ని పెంచితే పర్వాలేదు కానీ దుర్బుద్ధితో స్థానికడెయిరీలను దెబ్బతీయడానికి అధికార దుర్వినియోగంచేస్తున్న పాలకులకుయుక్తులను ప్రజలు తిప్పికొట్టాలి. మన రాష్ట్రంలో కూడా పాడి రైతులు అమూల్ సంస్థకు పాల విక్రయాలు నిలిపివేయాలి. వినియోగదారులు కూడా బహిష్కరించి స్థానిక సహకార డెయిరీల ఉత్పత్తులు వినియోగించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం చేపట్టిన అన్నా క్యాంటీన్లు తొలగించారు. అయితే వాటిస్థానంలో రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌తోపాటు ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినఘనత స్వర్గీయ రాజశేఖరెడ్డి గారిది. ఆయన పేరు మీద రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.పేదలకు మంచి జరుగుతుంది.ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్ రైలు సికింద్రాబాద్ నుంచి తిరుపతి వేశారు. 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్పవరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అంతా బాగానే ఉందికానీ రైల్వే ఛార్జీలు మాత్రం చాలా ఎక్కువగాఉన్నాయి. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్‌నుంచి విజయవాడకు నాలుగుగంటల సమయం పడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు గమ్యస్థానానికి ఆరుగంటల్లో చేరుస్తాయి. టిక్కెట్లు ధర చాలా ఎక్కువ. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. రెండుగంటల సమయానికి ఆ రెండు గంటల సమయం కోసం అదనంగాచెల్లించుకోవాల్సి వస్తుంది.

-ఎం.రామస్వామి, హైదరాబాద్

# సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించలేమా?

*కార్యనిర్వాహక వ్యవస్థలో ఓ అతి సంవేదనా శీలమైన విభాగంగా కొనసాగుతున్న సిబిఐ అవినీతిపై బ్రహ్మాస్త్రంగా మారాలంటే అధికార పక్షానికి నమ్మిన బంటనే అపకీర్తికి దూరంగా నిష్పక్షపాతం, నిజాయితీలే తన సహజ ఆభరణాలుగా, రాజ్యాంగ విధేయతతో విధి నిర్వహణలో రుజువర్తనతో ముందుకు సాగినప్పుడే ఇటీవల ఈ దేశ ప్రధానమంత్రి గారన్నట్లు అవినీతి నిర్మూలనకు బ్రాండ్ అంబాసిడర్‌గా సిబిఐ తన అస్థిత్వాన్ని కాపాడుకోగలుగుతుంది. లేనిపక్షంలో దేశంలో పెద్దపెద్ద నేరాలను పరిశోధించి నేరస్తులను కఠినంగా శిక్షించే బాధ్యతను మోయాల్సిన అత్యంత ప్రతిష్ఠాత్మక నేరపరిశోధన సంస్థయైన సిబిఐ ప్రతిష్ఠ మసకబారి, నేరాల సంఖ్య పెచ్చుమీరి సామాజిక భద్రతకూ, దేశ ప్రగతికి అవరోధంగా మారి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రమాదంలో పడవచ్చనే మేధావుల, ప్రజాస్వామిక వాదుల అభిప్రాయాన్ని గౌరవించ కతప్పదు.*



డాక్టర్ నీలం సంపత్

కేంద్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నేర పరిశోధనా సంస్థ నిన్నటికి నిన్న సిబిఐ వజ్రోత్సవాలు జరుపుకున్న శుభవేళ ఆసంస్థ 60 సంవత్సరాల చరిత్రలో చిరస్మరణీయమైన విజయాలతోపాటు, చెరపలేని ఆరోప ణలమకిలీని అంటించుకున్న సంఘటనలూ అనేకమే. ఢిల్లీ ప్రత్యేక పోలీస్ చట్టంస్థాయి నుండి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా రూపాంతరం చెందిన తర్వాత నుండి నేటివరకూ కేంద్రంలోని ఏ రాజకీయ పార్టీ అధికారంలో కొనసాగినా సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన దర్యాప్తుసంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వ చెప్పుచేతల్లోనే వ్యవహరించే జేబుసంస్థగా వ్యవహరిస్తుందనే అపఖ్యాతిని మూటగట్టుకోవడం గమనార్హం.తొలినాళ్లలో ఆ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ డి.పి కోహ్లి గారన్నట్లుగా ఆ సంస్థ ఉద్యోగులకు కర్తవ్యానికి విధేయులుగా, బాధ్యతల నిర్వహణలో సామర్థ్యం,రుజువర్తనలే గీటురాళ్లుగా విధి నిర్వహణను కొనసాగించే పరిస్థితులు నేడు ఉన్నాయానే ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఎందుకంటే తదనంతర డైరెక్టర్లంతా పలుసందర్భాల్లో సిబిఐని కేంద్రప్రభుత్వ ఉక్కుపంజరంలో బందీయైన చిలకగా అభివర్ణించడాన్ని నిష్ఠుర నిజంగా భావించక తప్పదు.ఆనాడే కాదు నేడుకూడా దేశంలో ఏ ఘోర నేరంజరిగినా వెంటనే దాని నిగ్గుతేల్చే బాధ్యతను సిబిఐకి అప్పగించాల్సిందేననే డిమాండ్ అధికార విపక్షమనే తేడా లేకుండా ముందుకు రావడం నేరపరిశోధనలో దాని తిరుగులేని సామర్థ్యానికి ప్రతీకగా అభివర్ణించక తప్పదు. కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాన్ని నడిపిన కాంగ్రెస్, సిబిఐని నియంత్రించిన శైలిని బట్టి ఆనాడు సిబిఐని కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా ప్రతిపక్షాలు ఆరోపించడం తెలిసినదే. ఇకపోతే గత తొమ్మిదేళ్లలో జరిగిన ఘటనలూ, గణాంకాలతో సహాసిబిఐ పనితీరుని విశ్లేషించినప్పుడు సిబిఐపెడుతున్న కేసుల్లో తొంభైశాతం కేసులు కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీ ప్రత్యర్థులైన విపక్షరాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులపై వారిని రాజకీయంగా అణచివేసే బ్రహ్మాస్త్రంగా, నేలమట్టం చేసే బుల్‌డోజర్‌గా వ్యవహరిస్తున్న వైనాన్నిబట్టి సిబిఐ స్వభావం మారలేదనే సత్యాన్ని రుజువు చేస్తోందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. మరోవైపు ఆరోపణలను ఎదుర్కొంటున్న సదరు వ్యక్తులు అధికార పార్టీలోచేరితే విచారణ స్తబ్ధతను చేరుకొని కేసుల మూసివేతకు దారితీస్తున్నాయనే ఆరోపణ వార్తల్లోని నిజాల నిగ్గు తేల్చాల్సిందే. రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా నేరస్తులకు అరదండాలు వేయడంలో సిబిఐ విశ్వసనీయత పాతాళానికి చేరిందనే కఠోర వాస్తవాల నేపథ్యంలో వివక్షాపూరితమైన సిబిఐ దాడుల నుండి తమను తాము కాపాడుకోవడానికి ప్రతిపక్షపార్టీల పాలనలో ఉన్న తొమ్మిదిపార్టీలలో నేర పరిశోధన కోసం సిబిఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ తమతమ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానాలు చేయడం రాజకీయాలకు అతీతంగా నిజాయితీకి నిష్పక్షికతకూ నిలువెత్తూ నిదర్శనంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన నేరపరిశోధన సంస్థగా సిబిఐ పనిచేయడం లేదనే అభిప్రాయాన్ని పాలనా నిపుణులే కాదు, న్యాయస్థానాలు సైతం వ్యక్తీకరిస్తుండడం గమనార్హం. నిన్నగాక మొన్న మహారాష్ట్రలో ప్రతిపక్షంలో ఉన్న ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వం ఆ రాష్ట్రంలో సిబిఐ ప్రవేశాన్ని నిలుపుదల చేయగా తదనంతర పరిణామాల నేపథ్యంలోఅధికారంలోకి వచ్చిన ఏకనాథ్‌షిండే ప్రభుత్వం సిబిఐకి ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలకడం కేంద్ర ప్రభుత్వానికి సిబిఐకి మధ్య ఉన్న అనుబంధానికి నిలువెత్తు ఉదాహరణగా భావించకతప్పదు. అంతెందుకు నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఎరకేసును సిబిఐకి అప్పగించాల్సిందేనని కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ న్యాయస్థానాల తలుపు తట్టినవైనం ఆ కోవలోకే వస్తుందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈనేపథ్యంలో సిబిఐ ప్రజాస్వామ్యవ్యవస్థ




మూడు మూలస్తంభాలలోఒకటైన కార్యనిర్వాహక వ్యవస్థ, పోలీసు శాఖల ప్రామాణిక గైడ్‌లైన్స్‌ను త్రికరణశుద్ధిగా పాటిస్తూ రాజ్యాంగానికి, చట్టాలకు విధేయతతో పనిచేయాలే తప్ప అధికారంలో ఉన్న రాజకీయపార్టీల ప్రయోజనాల కోసంకాదనే భారత సర్వోన్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి. రమణ గతేడాది చేసిన ఉద్బోధన దాని వ్యవహారశైలికలో ఎలాంటి మార్పుని తీసుకురాకపోవడం గమనార్హం. 2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌కు చేసిన సవరణ ప్రకారం లంచాన్ని తీసుకునే వారితోపాటు దాన్నిఇచ్చేవారు కూడా నేరస్తులూ. చట్టప్రకారం శిక్షార్హులే అయినప్పుడు తప్పని పరిస్థితుల్లో లంచాలను ఇచ్చినవారు తాము లంచాలనిచ్చామని తెలియచేస్తూ శిక్షకు గురికావడానికి ఎలా సిద్ధపడతారో తెలియడం లేదనే అభిప్రాయాన్ని సిబిఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు గారు వ్యక్తీకరించడం గమనార్హం. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతిలేకుండా ఆరోపణలను ఎదుర్కొంటున్న ఏ వ్యక్తులపై, సంస్థలపై కూడా సిబిఐ కేసులు ఫైల్ చేయడానికి వీల్లేదు.ఈ సవరణ ఫలితంగా వికృత రాజకీయ కోణాలు ఆవిష్కరించబడి అధికార పార్టీకి చెందిన వారికి సదరు నేరాల నుండి ఇమ్యూనిటీ లభించడమే కాకుండా ప్రతిపక్షపార్టీలకుచెందిన వ్యక్తులపై, వ్యవస్థలపై కక్షసాధింపు కేసుల సంఖ్య పెరుగుతుందనే వాదనకు వాస్తవ గణాంకాలు బలాన్ని చేకూరుస్తున్నాయనిపిస్తోంది. ఈ దేశ ఆర్థికమూలాలను సైతం బలహీనపరిచే అనేక కుంభకోణాలలో రాజకీయ నాయకుల పాత్రపై ఆరోపణల నేపథ్యంలో దశాబ్దాలు గడిచినా కనీసం అభియోగపత్రాలు దాఖలు చేయడానికి ఆసక్తిని కనపరచకపోవడం ఫలితంగా ఓవైపు పెండింగ్ కేసుల సంఖ్య పెరగడమేకాదు సరైన సాక్ష్యాలు లేకనో,ఆధారాలను సేకరించడంలో వైఫల్యం చెందడం మూలాననోగాని న్యాయస్థానాలలో అత్యధికశాతం, సిబిఐ కేసులలో కన్విక్షన్ రేటు తగ్గిపోతుండడం గమనార్హం. రాజకీయ ఒత్తిళ్ల మూలాన నత్తను మరిపిస్తున్న సిబిఐ విచారణ ప్రక్రియతో 20 సంవత్సరాలు గడిచినా ఇంకా అభియోగ పత్రాలను దాఖలు పరచని కేసులపట్ల సాక్షాత్తూ ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం అసహనాన్ని ప్రదర్శించడమేకాదు ఆక్షేపించినా ఆశించిన ఫలితాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో సదరు నేర పరిశోధన సంస్థ పని తీరుని సమగ్రంగా మదింపు చేయాలనే నిర్ణయాన్ని 2021లోనే ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న వైనం ఆ సంస్థ పనితీరుపై అనేకప్రశ్నలు తలయెత్తేలా చేయడమే కాకుండా దాని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేదే.పాలనలో పారదర్శకత మార్గదర్శకాలలో స్పష్టతలు కార్యనిర్వాహక వ్యవస్థ ప్రాధమ్యాలైనప్పుడు ప్రభుత్వపరంగా లబ్ధిదారులైన ప్రజలకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఫలితాలు అందేక్రమంలో అవినీతి పుట్టుకకు ఆస్కారమేలేదు. కాని ఆచరణలో వివిధ చట్టాలు,పాలనా విధానాల అమలులో లోపాల ఫలితంగా అవినీతి పేట్రేగిపోతుంది.లంచాలు లేకుండా అడుగు కదపని బ్యూరోక్రసీ వ్యవహారశైలితోపాటు రాజకీయాలు, ఎన్నికలు ఓ లాభసాటి వ్యాపారంగా మారుతున్న నేపథ్యంలో అక్రమ మార్గాల ద్వారా కోట్లను గడించడం రాజ్యాంగ వ్యవస్థయైన ఎన్నికల కమిషన్ కళ్లు గప్పి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి కోట్లాది రూపాయలను ఖర్చుచేయడం ద్వారా మాత్రమే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే పరిస్థితులేర్పడడం, మళ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత తాము ఎన్నికల్లో పెట్టిన కోట్ల రూపాయలను వడ్డీతోసహా తిరిగి సంపాదించుకోవడానికి అనేక కుంభకోణాలకు పాల్పడుతున్న వైనాన్ని గమనించినప్పుడు ఇదో విషవలయంగా మారి రాజకీయ అవినీతి పెరుగుదలకు కారణభూతంగా మారుతుందని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఒకకోణంలో ఎన్నికల అవినీతే రాజకీయఅవినీతిగా రూపాంతరం చెందుతూ మిగతా అన్ని రకాల అవినీతులకు మూలంగా మారుతున్న నేపథ్యంలో ఈఅవినీతిని నియంత్రించాల్సిన బాధ్యత నిక్కచ్చిగా ప్రభుత్వాలదే. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నేర పరిశోధనా సంస్థగా పేరుగాంచిన సిబిఐ కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ఒత్తిళ్ల సంకెళ్ల నుండి విడివడి పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన నేరపరిశోధన సంస్థగా పనిచేస్తూ పార్లమెంటుకు ప్రజలకూ జవాబుదారీగా వ్యవహరించాలంటే ఓప్రత్యేక చట్టం ద్వారా ఆ వెసులుబాటుని కలిగించడంతోబాటు ఆ సంస్థ డైరెక్టర్ నియామకం కూడా ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలాగా జరిగితే బాగుంటుందనే న్యాయనిపుణుల అభిప్రాయంతో ఏకీభవించతప్పదు.అదేవిధంగా ఆయన పదవీ కాలపరిమితి రెండు సంవత్సరాలకు మించి ఉండరాదనే సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ తమ కిష్టమైనవారిని ఐదు సం॥ కాలపరిమితితో కొనసాగించవచ్చనే ఆర్డినెన్స్‌ను వెనక్కితీసుకోవాలి. సిబిఐ తన సంస్థాగత సమస్యల నుండి బయటపడి నాణ్యమైన సేవలను అందించాలంటే అందులో ఖాళీగాఉన్న 1673 ఉద్యోగాలను సమర్థులైన అధికారులచే తక్షణమే భర్తీ చేయాలని పార్లమెంటరీ స్థాయీ సంఘంచేసిన సిఫార్సులను అమలుపరచాల్సిందే. ●

# 'స్టిక్కర్ రాజకీయం'తో టిక్కెట్‌లేని వినోదం!



అన్నవరపు బ్రహ్మయ్య

రాజకీయ పార్టీల స్టిక్కర్ల పోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు టిక్కెట్ లేని వినోదాన్ని కలిగిస్తోంది.దాదాపు ముప్పయి నలభైఏళ్లక్రితం గ్రామ పంచాయితీ, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు డోర్ పోస్టర్ల పేరిట సాధారణ పేపరుపై తమ ఎన్నికలగుర్తును ముద్రించి ఇంటి తలుపులపై మైదా పిండితో అంటించేవారు. దానినే పెద్ద ప్రచారం అనిభావించేవారు.ఎవరికివారు తమ గొప్పతనాన్ని చెప్పుకొంటుంటే సెల్ఫ్‌డబ్బా లేదా సొంత డబ్బాఅంటారు. గతంలో కొంతకాకపోయినా కొంతైనా ఎవరికి వారుతన గురించి తానే చెప్పికోవడానికి కొంచెం సిగ్గుపడేవారు. కానీ నేడు సొంత డబ్బా కొట్టుకోవడం అలవాటైంది. పైగా మన డబ్బామనం కొట్టుకోవాలే కానీ మన డబ్బాఇతరులు ఎందుకు వాయిస్తారు?అంటూ తప్పులేదనట్టుగా మాట్లాడుతారు. అందుకే కాబోలు మీరే మా నమ్మకం అని స్టిక్కర్లు అంటిస్తుంటే కాదు కాదు మీరే మా దరిద్రం అని కౌంటర్‌గా స్టిక్కర్లు వస్తున్నాయి.జగన్ కాదు పవన్ మా నమ్మకం అని ఒకరు స్టిక్కర్లు అంటిస్తున్నారు. నిజానికి ఎవరి కాళ్లు వారు మర్దనం చేసుకొంటే అంతగా బాగోదు. మన కాళ్లను ఇతరులు మర్దన చేస్తే బాగుంటుంది కాని ఇదేమి విచిత్రమో ఒకవైపు షెడ్యూల్ ప్రకారం బటన్‌నొక్కి వందల కోట్లను ధారపోస్తున్నారు. అయినా ప్రజల నుంచి స్పందన లేకుండాపోయింది. అందుకే కాబోలు సొంత డబ్బా అనివార్యమైంది. గతంలో సాధారణ ఎన్నికలొస్తే వీధులలోని గోడలన్నీ కరాబయ్యేవి.రాజకీయ పార్టీ అభ్యర్థులేకాదు స్వతంత్ర అభ్యర్థులు కూడా తన శక్తి మేరకే తన గుర్తుకు లేదా తన పార్టీకి ఓటు వేయండిఅంటూ రాయించేవారు. ఒక దశలో ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందుగానే ఎన్నికల్లో పోటీ చేయాలను కొనే అభ్యర్థులు తమ సొంతింటి గోడలన్నట్టుగా వీధులలోని



గోడల మీద రిజర్వ్‌డ్ అని రాసుకొనేవారు.వారికి పార్టీ టిక్కెట్ వచ్చిన తర్వాత గోడలపై రాతలు రాసుకొనేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత పోటీచేసిన అభ్యర్థులు ఎవ్వరూ గోడలను పట్టించుకొనేవారు కాదు. స్తోమత కలిగిన ఇంటి యజమానులు గోడలకు సొంత ఖర్చులతో సున్నాలు వేయించుకొంటే అటువంటి స్తోమత లేనివారి గోడలను వదిలేసేవారు. దాంతో మళ్లీ ఎన్నికలు వచ్చేవరకుగోడలపై రాసిన నేతలపేర్లు ఎండకు ఎండి, వానకు తడిసి వెలిసిపోయి, మాసిపోయి ఉండేవి. కొంత మంది ఎవరికి వారే తమ పేర్ల ముందు వారు చేస్తున్న పనిని బట్టి పెద్దపెద్ద సమాసాలతో, ఎవరికి అర్థంకానీ పదాలే కాకుండా సామ్రాట్,రత్నం, కిరీటి,మహనీయుడు అనే పదాలు తగిలించుకొంటారు. ఈ బిరుదులు ఎవరు ఇచ్చారు మహానుభావా? అని అడిగితే మీరు భలే వారండీ గంగిరెద్దు మీద పాత వస్త్రాలు ఎంత మంది వేయడం లేదూ అనేవారూ ఉన్నారు. ఇటువంటి సమస్య ఏదోవస్తుందని ఇబ్బంది కలుగుతుందనే ముందు జాగ్ర త్తతో ముందుగానే తన సొంత వ్యయంతో ఏదో ఒకసంస్థ పేరుతో సన్మానం చేయించుకొని బిరుదులు, సన్మాన పత్రాలు రాయించుకొంటారు. వారికి అదోతృప్తి. గతంలో దినపత్రికలలో అప్పుడ ప్పుడు వ్యంగ వ్యాసాలు వచ్చేవి. ఎన్నికల సమయంలో ఒక రచయిత వీధి గోడల సమావేశం అంటూ ఒక సెటైర్ రాశారు. ఆ సమావేశంలో వీధి గోడలన్నీ రాజధాని నగరంలో సమావే శమై, తమపై దుష్టులు, దుర్మార్గుల పేర్లు రాయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. పాపం వీధి గోడల ఇబ్బందులను గమనించిన శేషన్ అనే ఎన్నికల అధికారి గోడలపై రాతలను నిషేధించారు.మీ ప్రచారం కోసం అమాయక ప్రజల గోడలను కలుషితం చేసే హక్కు మీకెవరు ఇచ్చారంటూ ప్రశ్నించడమే కాకుండా అలా గోడలపై రాతలు రాసే అభ్యర్థులకు పోటీ చేసే అర్హత లేకుండా చేస్తానంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో వీధులలోని గోడలు, ఆ గోడల యజమానులు బతికిపోయారు. ప్రస్తుతం పోటీ పడి వివిధ పార్టీల కార్యకర్తలు తమ పార్టీ నేతలకు లేని గొప్పలను స్టిక్కర్లుగా మార్చి అంటిస్తుండడంతో తమ గురించి పట్టించుకొనేవారు ఎవరు? అంటూ స్టిక్కర్లను మోస్తున్న ఇంటి తలుపులు, గోడలు ఆవేదన చెందుతున్నాయి. తమను ఆదుకొనే శేషన్ల కోసం ఇంటి తలుపులు, గోడలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం!



రామకిష్టయ్య సంగనభట్ల

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవికాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో యేటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టులు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్లు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ,ఆస్తి, నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబర్‌కు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలుఅందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది.వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్నిప్రమాదం జరిగినవెంటనే 101కు ఫోన్‌చేసి వివరాలు తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల



వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్నిప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీస్థలం ఉండాలి.భవనాల చుట్టూ,ముందుభాగంలో గాలి, వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగులు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యంగల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్ కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమాహాళ్లు తదితర వాటిల్లో ఖచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.ఇళ్లలో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌమండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్నపొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు,లైటర్లు, కిరోసిన్, దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం,వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజీ సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలోనిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడంవల్ల సామాన్యంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయి.వీటిపట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఇంటి తలుపులు మూపి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారు పడక జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పు అంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేల మీద పడకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటంవల్ల మంటలను ఆర్పుకోవాలి.ఒళ్లు కాలి గాయ మైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తమ్మవరంలో రైతు సమస్యలపై

## ప్రభుత్వం తక్షణం స్పందించాలి

జనసేన పిఎసి సభ్యులు పంతం నానాజీ డిమాండ్

6 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ప్రజలతో మమేకం అవ్వడానికే జగనన్నే

# మా భవిష్యత్

ఎంపీ సుభాష్ చంద్ర బోస్



అయినవిల్లి, ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ) : జగనన్నే మా భవిష్యత్‌ః అనే నినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు.అయినవిల్లి మండలం కె జగన్నాధపురం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ బోస్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు- జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. నవరత్నాలు పథకాలు ద్వారా అర్హులైన పేదలందరికీ కూడా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్ కే దక్కిందని అన్నారు. ప్రజలందరూ కూడా జగన్ ఆశీర్వదించాలని వారు ప్రజలను అభ్యర్థించారు.

తరువాయి 6లో..



సోమవారం ఏప్రిల్ 17 వ తేదీ

యధాతథంగా జిల్లా కలెక్టరేట్లో కూడా

# స్పందన

• ఎన్. తేజ్ భరత్

రాజమహేంద్రవరం ఏప్రిల్ 16, ప్రభాత వార్త బ్యూరో : ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి స్పందన కార్యక్రమం రేపు యధావిధిగా జరుగుతుందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను

తరువాయి 6లో..

భక్తుల భావాలను అర్థం చేసుకునే బావాతీతుడు

## భావనారాయణుడు

: పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక




కాకినాడ రూరల్,ఏప్రిల్ 16(ప్రభాతవార్త) : రూరల్ మండలం సర్పవరం క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణస్వామి ఆలయానికి ఆదివారం రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి శర్మ దంపతులు విచ్చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పుల్లా నారాయణరావు, వైసిపి నాయకులు పుల్లా చందు పూలమాలను వేసి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరావు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి స్వామివారి వైభవాన్ని తెలియజేశారు.

తరువాయి 6లో..

సంక్షేమం, అభివృద్ధి వైసీపీ తోనే

## సాధ్యం

ఎమ్మెల్యే కొండేటి



అంబాజీపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : సంక్షేమం,అభివృద్ధి పథకాల అమలు వైసీపీతోనే సాధ్యమని, ప్రతిపక్ష పార్టీల కళ్ళబొల్లి కబుర్లను ప్రజలు తిరస్కరించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని మాచవరం సచివాలయం-4 పరిధిలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో గడపగడపకూ- మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

తరువాయి 2లో..



అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వం పున

# ప్రతిష్ట చేయాలి

- తొలగించిన పోలీస్ రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి
- విగ్రహాలను నెలకొల్పే వరకు ఉద్యమం కొనసాగిస్తాం
- దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన

అమలాపురం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలగించిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే పునప్రతిష్ట చేయాలని తొలగించిన పోలీస్ మరియు రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గడియార స్తంభం సెంటర్లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు రాజ్యాంగ

తరువాయి 6లో..

పీల్లలంక ఫ్రెంచికెనాల్ లాకు వద్ద మోటార్లుపెట్టి నీటిని

# పంపింగ్ చేయాలి

ఎమ్మెల్యే అశోక్ పిడబ్ల్యుడి అధికారులకు సూచన




యానాం ఏప్రిల్ 16,ప్రభాత వార్త: యానాం నియోజకవర్గం యానాంలో ఫ్రెంచికెనాల్ నుంచి తాగునీరు సక్రమంగా రావాలంటే పిల్లంక- బ్రహ్మపురి మధ్య ఉన్న పీల్లలంక ఫ్రెంచికెనాల్ లాకులు వద్ద మోటార్లు పెట్టి పంపింగ్ చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ సూచించారు. ఆదివారం ఆయన పిల్లంక - బ్రహ్మపురి మధ్యలో ఉన్న ఫ్రెంచి కెనాల్ లాకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే యానాంకు తాగునీటి సమస్య తలెత్తకుండా సహాయపడాలని ధవళేశ్వరం సూపరిండెంట్ ఇంజనీరును స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసినమీదట ఆయన స్పందించారన్నారు. యానాంకు సైతం వంతులు ఇస్తామని ఫ్రెంచి లాకులు వద్ద క్రాస్ బండ్ వేసుకుని నీటిని మళ్లించుకోవాలని సూచించారన్నారు. గతంలో సైతం

- తరువాయి 6లో..

ఇమ్మిడివరప్పాడులో

# సమస్యలు స్వాగతం

- అసంపూర్తిగా ఎస్సీ కమ్యూనిటీ హాల్
- ఇందిరమ్మ కాలనీలో మౌళిక సదుపాయాలు కరువు
- అభివృదికి నోచుకోని ప్రధాన రోడ్లు



అమలాపురం రూరల్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):

అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి...అసంపూర్తి పనులు వెక్కిరిస్తున్నాయి... ప్రధాన రోడ్లు అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు, బాటసారులు, వాహనచోదకుల సెటైర్లకు అధికారపక్షం ప్రజాప్రతినిధులు తలదించుకునే పరిస్థితులు తలెత్తుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్న కాలనీల్లో సరైన మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు ఎదురుచూపులు చూస్తున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరిట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు పినిపే శ్రీకాంత్ లు నేడు ఇమ్మిడివరప్పాడు గ్రామంలో పర్యటించనున్న సందర్భంగా ఈ సమస్యలన్నీ స్వాగతం పలుకుతూ పరిష్కారానికి వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నాయి. ఇమ్మిడివరప్పాడు ఎస్సీ కాలనీలో గతంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

తరువాయి 6లో..




పేదలకు అందుబాటు ధరలో

## వైద్యం అందించాలి

: ఎమ్మెల్యే చిట్టిబాబు

అయినవిల్లి, ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ) : పేద ప్రజలకు అందుబాటు ధరలో వైద్యం అందించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రైవేటు వైద్యులకు సూచించారు.అయినవిల్లి మండల కేంద్రమైన అయినవిల్లి గ్రామంలో నూతనంగా

తరువాయి 6లో..

## సోమవారం ఏప్రిల్ 17 వ తేదీ యధాతధంగా జిల్లా కలెక్టరేట్లో కూడా స్పందన

స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం తరహాలోనే సోమవారం రాజమహేంద్రవరం రూరల్ లో హర్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలోని ఎస్ఎసి భవనంలోని కలెక్టరేట్ నకు ఆర్టీసి బస్టాండ్ నుంచి ఉచిత బస్సు సర్వీసు ఉ.9 నుంచి మ.2 వరకు నడుపుతున్నట్లు ఆయన తెలియచేశారు. రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో స్పందన ఫిర్యాదులు అందచేయాలని ఇంఛార్జి కలెక్టర్ తెలియచేశారు.

## సంక్షేమం, అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం..

సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన ప్రగతిని వివరిస్తూ,స్థానికుల సమస్యలు తెలుసుకుంటూ, వినతులు స్వీకరించారు. ప్రతీ గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి, సమస్యలు, బాగోగుల్ని అడిగి తెలుసుకుని లబ్దిదారులకు బ్రోచర్లు అందించారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాల్ని అందిస్తున్నట్లు చెప్పారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాలనీల్లో డ్రైనేజీలు, రహదారులను అభివృద్ధి చేయాలని, శ్రీరామ్ నగర్ శెట్టిబలిజ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేకు స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ ఇన్చార్జి పేరి శ్రీనివాస్, ఎంపీటీసీ మట్టా పార్వతి, జే సి ఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, నాయకులు బొంతు శ్రీనివాస్, కొర్లపాటి కోటబాబు,కుసుమ శ్రీను, అప్పన శ్రీను, మట్టా వెంకటేశ్వరరావు, కుంపట్ల నాగప్రసాద్, చప్పిడి సుబ్రహ్మణ్యం, సూదాబత్తుల రాము,కుసుమ వరలక్ష్మి, కుసుమ కుమారి, గుత్తుల శ్రీను, మైలా ఆనందరావు, కుసుమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మిడివరప్పాడులో సమస్యలు స్వాగతం


అయితే నిధులు కొరత కారణంగా ఆ భవనాన్ని అసంపూర్తిగా వదిలేశారు. ఆ కమ్యూనిటీ హాల్ చాలా కాలం నుండి అసంపూర్తిగా చూపరులను వెక్కిరిస్తుంది. దాంతో ఎస్సీలు సమావేశాలు నిర్వహించుకునేందుకు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ కాలనీలో నేటి వరకు సరైన మౌళిక సదుపాయాలు కల్పించలేదు. ఇటు రోడ్లుగాని, అటు డ్రైనేజీలుగాని సక్రమంగా లేకపోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్రధాన రోడ్ల విషయానికొస్తే... ఇమ్మిడివరప్పాడు గ్రామం నుండి తాండవపల్లి గ్రామం వరకు గతంలో లింక్ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. దాంతో ఈ రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఒక వైపు తాండపల్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,మరో వైపు తాండవపల్లి క్లస్టర్ పరిధిలోకి ఇమ్మిడివరప్పాడు గ్రామం రావడంతో అక్కడికి వెళ్లే ప్రజలు చాలా సంతోషించారు. అయితే వారి సంతోషం ఎంతో కాలం నిలవలేదు. ఏళ్లు గడుస్తున్న నేటి వరకు నూతన రోడ్డు నిర్మాణానికి అడుగులు పడలేదు. అలాగే ఇమ్మిడివరప్పాడు గ్రామం నుండి రోళ్ళపాలెం గ్రామం వరకు గల బీటీ రోడ్డు ధ్వంసం అయ్యింది. దాంతో వాహన చోదకులు ప్రభుత్వ పాలనపై మండిపడుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ఇమ్మిడివరప్పాడు గ్రామం వస్తున్న మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు శ్రీకాంత్ లు ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం చూపితే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడతామంటూ స్థానికుల నోటి వెంట వినబడుతోంది. అయితే ఇటు ప్రజాప్రతినిధులు,అటు అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

## పీల్లలంక ఫ్రెంచికెనాల్ లాకు వద్ద మోటార్లుపెట్టి నీటిని పంపింగ్ చేయాలి

ఇదేవిధానాన్ని అనుసరించారన్నారు. ఈ నేపథ్యంలో క్రాస్ బండ్ వేసి నీటిని తోడేందుకు పనులు మొదలు పెట్టాలని సంబంధిత పిడబ్ల్యుడి అధికారులకు ఆదేశిస్తే పనులు మొదలు పెట్టకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. అంతకుముందు తాగునీటి ఎద్దడి నివారణకు 55 ఎకరాల్లో నీటిని నింపాల్సిన పరిస్థితి తదితర విషయాలపై ఎమ్మెల్యే అశోక్ ఆర్ఎఇ మునిస్వామితో చర్చించారు. పరిశీలనా స్థలానికి రాని పిడబ్ల్యుడి ఇంజనీర్లు... పిల్లంక -బ్రహ్మపురి మధ్యలో ఉన్న ఫ్రెంచికెనాల్ లాకుల వద్ద వాటర్ లెవిల్సు పరిశీలించడానికి వెళ్లిన ఎమ్మెల్యే అశోక్ తో స్థానిక పిడబ్ల్యుడి ఇంజనీర్లు వెళ్లకపోవడంపై ఆగ్రహం వ్యక్తం అవుతుంది. తాగునీటిని అందించాల్సిన బాధ్యతగల ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం, ఎమ్మెల్యే కు సహాయనిరాకరణ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇనగంటివారిపేటలో ఇఫ్తార్ విందు

**సీతానగరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** మండలంలో ఇనగంటివారిపేటలో ఇఫ్తార్ విందులో జనసేన నాయకులు పాల్గొన్నారు. మదీనా మసీదులో 300మంది ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు జరుగగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఐక్యరాజ్యసమితి అవార్డ్



గ్రహీత మేడా గురుదత్త ప్రసాద్, జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూపాదేవి, ప్రధానకార్యదర్శి మైరెడ్డి గంగాధర్, పార్టీ కమిటీ సభ్యులు జమాల్ హాలీ, హాజరైనారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఐటీ కో- ఆర్డినేటర్ వెంటపాటి రామకృష్ణ, సీతానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కారిచర్ల విజయ్ శంకర్, జనసేన పార్టీ సీతానగరం మండల కో-కన్వీనర్ కాత సత్యనారాయణ, తణుకు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చిడిపి నాగేష్, దుబాయ్ శ్రీను, గేదల సత్తిబాబు, జనసేన పార్టీ వీరమహిళ కందికట్ల అరుణ కుమారి రాజానగరం మండల యూత్ ఐకాన్ పల్లా హేమంత్, గ్రామ జనసేన పార్టీ నాయకులు బాషా, కొండేటి సత్య పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వం పున ప్రతిష్ట చేయాలి

మొదటి పేజీ తరువాయి

నిర్మాత పట్ల పోలీసుల దౌర్జన్య వైఖరి నశించాలి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన అధికారులను సస్పెండ్ చేయాలి విగ్రహాన్ని నెలకొల్పే వరకు పోరాటం చేస్తాం అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సాక్షాత్తు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐదు విగ్రహాలకు పైగా తొలగించడం అన్యాయమని అన్నారు ఒకపక్క ప్రభుత్వాలు వందల వేల అడుగులతో అంబేద్కర్ విగ్రహాలు నిర్మిస్తుంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొంతమంది కుల దురహంకారులు అంబేద్కర్ కు వ్యతిరేకంగా తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడంతో ఏమాత్రం ఆలోచన చేయకుండా కొంతమంది అధికారులు కావాలని కుల వివక్షతతో అంబేద్కర్ విగ్రహాలను గడ్డపారలతో జెసిబి మిషన్లతో దౌర్జన్యంగా తొలగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ఆత్మగౌరవం కోసం దళితులు బలహీన వర్గాలు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగ నిర్మాత పట్ల అధికారుల దౌర్జన్యం ఏంటని ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ విగ్రహాలను అనుమతులు లేవని సాకుతో తొలగించడం ఆపాలని తొలగించిన విగ్రహాలను ప్రభుత్వ నిధులతోనే పున ప్రతిష్ట చేయాలని డిమాండ్ చేశారు కామన గురువు లో అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించిన తాలూకా ఎస్సై పంచాయితీ సెక్రటరీ వీఆర్వోలను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను పున ప్రతిష్ట చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు డిబి లోక్ జంగా బాబురావు ఇసుకపట్ల రఘుబాబు రేవు తిరుపతిరావు బొంతు రమణ మెండు రమేష్ బాబు పాలమూరి మోహన్ బాబు పియ్యాల పరశురాముడు పులపర్తి వెంకటేశ్వరరావు విప్పర్తి రమణ జల్లి శ్రీను ఎం సురేష్ బాబు గోటం సాయి ముత్తబత్తుల శ్రీను కొండేపూడి రవి బొంతు రవికుమార్ బుడత రాజు తదితరులు పాల్గొన్నారు

## భక్తుల భావాలను అర్దం చేసుకునే బావాతీతుడు భావనారాయణుడు

ఈ సందర్భంగా మీడియాతో జమ్మలమడక మాట్లాడుతూ స్వయంభుగా వెలిసిన భావనారాయణ స్వామి భక్తుల భావాలను బాధలను అర్థం చేసుకొనే బావా తీతుడు దర్శనం పూర్వజన్మ సుకృతమన్నారు. వైసిపి నాయకులు పుల్లా చందు మాట్లాడుతూ వేల సంవత్సరాల ఆలయ చరిత్ర కలిగిన పురాతన దేవాలయం కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉండటం కాకినాడ ప్రజలు, సర్పవరం ప్రజలు చేసుకున్న పూర్వజన్మ పుణ్య ఫలమన్నారు. స్వామిని నమ్మినవారికి, భక్తి ప్రార్థించి కోరిన కోర్కెలు తీర్చే సత్యస్వామి అన్నారు. పదవి చేపట్టిన తరువాత తొలిసారిగా స్వామిని దర్శించుకుని వారి ఆశీస్సులు తీసుకోవాలన్న సంకల్పంతో ఆలయ సందర్శనం చేసామన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పుల్ల చంద్రరావు చారిటబుల్ ట్రస్టు సభ్యులు పుల్లా ధర్మరాజు, ఆలయ కమిటీ సభ్యులు పుల్ల వీరవెంకట సత్యనారాయణ, జోకా సత్తిబాబు, గంటసాల భద్రీనారాయణ, వార్డు సభ్యులు గంటసాల సతీష్, పుల్ల చక్రధర్, జెడ్పీహైస్కూల్ కోఆప్టెడ్ సభ్యులు ఎల్.ఎస్.వీరభద్రరాజు, తెడ్లపు వెంకటలక్ష్మి, ఎం.అయ్యన్న, కె.వి.రమణ, ఎం.వి. భాస్కరరావు(చౌదరి), మహిళా భక్తులు నాగలక్ష్మి, లక్ష్మినారాయణమ్మ, ఉమ, సాయిలక్ష్మి, టి.లక్ష్మి, ఎం.లక్ష్మి, సుబ్బు,పుల్లా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తమ్మవరంలో రైతు సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి

### జనసేన పిఎసి సభ్యులు పంతం నానాజీ డిమాండ్

**కాకినాడ రూరల్,ఏప్రిల్ 16(ప్రభాతవార్త):** రూరల్ మండలం తమ్మవరం గ్రామంలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు , రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ జనం కోసం పవన్ - పవన్ కోసం మనం కార్యక్రమం లో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మీడియాతో నానాజీ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారితమైన గ్రామాలలో వైసీపీ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలు కాలువలు పూడికలు తీయకపోవడం వల్ల సముద్రంలోకి పోకుండా పంట భూములలోకి రావడం తో సుమారు 30 ఎకరాలభూమి బంజరు భూమిగా ఉండిపోయింది అని, కాలువలు సరిగా లేకపోవడం తో పంటలు పండక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వారికీ, సెజ్ వారికీ భూములు ఇచ్చిన రైతులు చాలా నష్ట పోయారని స్థానిక పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్ ని ఏకగ్రీవం చేస్తే, రైతు సమస్యలు, భూ సమస్యలు లేకుండా చేస్తాను అని చెప్పి నాలుగు సంవత్సరాలుగా రైతులను మోసం చేస్తూ



పబ్బం గడుపుతున్నారని తెలిపారు. రైతు సమస్యలపై ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని, గ్రామంలోని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నానాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కరెండ్ల గోవిందు, మాదారపు తాతాజీ, తమ్మవరం జనసైనికులు బాబీ, లోకేష్, రామకృష్ణ,మణికంత, శ్రవణ్,వీరబాబు, సురేష్,విజయ్ అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెద్దనపల్లిలో ఇదేం ఖర్మ

**కాట్రేనికోన ఏప్రిల్16(ప్రభాతవార్త) :** గెద్దనపల్లి పంచాయతీ పరిధిలో అడ్డపుంత న్యూ కాలనీ, పోరగరువు, పోరపేట తదితర గ్రామాలులో ఆదివారం'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'' అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ , గెద్దనపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు దంతులూరి సీతారామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి సభ్యులు,క్లస్టర్ 5 ఇంచార్జ్ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు,కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్, జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, గెద్దనపల్లి యూనిట్ ఇంచార్జ్ గోడి వెంకట్రావు,గెద్దనపల్లి మాజీ సర్పంచ్ గిడ్డి వెంకటటరమణ నాగరాజు మాజీ ఎంపీటీసి కముజు లక్ష్మీరమణారావు,పిన్నమరాజు రంగరాజు,దండుప్రోలు సత్యం, మండల ప్రధానకార్యదర్శి జనిపల్లి పిన్నమరాజు రమణరాజు,కంచర్ల కృష్ణ, కడలి వెంకట సత్యనారాయణ,జంగా శ్రీనివాస్, బండారు యేసు,యనమదల వెంకటరమణ, మండల మహిళా అధ్యక్షురాలు మాదే యోగీశ్వరి, మాగాపు లక్ష్మణ్,ఈదరపల్లి



బాబీరాజు,కసిరెడ్డి రాజా, బోణం సూరిబాబు, ఈదరపల్లి కాశీ రాజు, చేకూరి వాసురాజు, గెద్దనపల్లి వైస్ ప్రెసిడెంట్ పట్టా లక్ష్మణ్, చింతా లోవరాజు, కొండేటి చినబాబు,కాండ్రేగుల సత్య ప్రసాద్, మట్ట రమేష్, జీవన్ రావు, చెల్లి నడవపల్లి, బడుగు శ్రీరామ్, మూడే నాగరాజు,పెన్మెత్స పుల్లంరాజు, పోలవరపు వెంకటరమణ, మట్టపర్తి శ్రీనివాసరావు,కోరుమిల్లి రాంబాబు, పెయ్యల రవికుమార్, రామకృష్ణ, తాడి బుల్లికృష్ణ,గిడ్డి దుర్గ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మామిడికుదురు.ఏప్రిల్16 ప్రభాతవార్త :** పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నందు నియోజకవర్గ నాయకుడు ములపర్తి మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు జంగా గౌతమ్, డి.సి.సి.అధ్యక్షుడు కామన ప్రభాకరరావు లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ భవిషత్ నాశనం అయ్యిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి జగన్ లొంగుబాటును ప్రదర్శించడం మూలంగా ప్రత్యేక హెూదా అమలు కాకుండా పోయిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్ళిన వారంతా తిరిగి పార్టీ లోకి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి అవినీతిపైన, అదానీ కంపెనీల్లో జరిగిన అవకతవకలపైన



రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, ముషినీ రామకృష్ణ, మాచవరపు శివన్నారాయణ, కూనపురెడ్డి కృష్ణ, నెల్లి వెంకటరమణ, గెడ్డం వెంకటేశ్వర రావు, అప్పన రామకృష్ణ, చిట్యాల జోగేస్వర రావు, వాకపల్లి రాంబాబు, ఆదుర్తి నారాయణ మూర్తి, ఎన్. సరోజినీ, శర్మ, గంటి ప్రవీణ్ కుమార్, చిలకపాటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలతో మమేకం అవ్వడానికే జగనన్నే

## మా భవిష్యత్

అమలాపురం ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ సమస్యలనేవి ప్రతీ చోటా ఉంటాయని,ఆసమస్యలను అందరూ కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామంలో వివిధ రోడ్ల నిర్మాణానికి రూ.35లక్షలు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ముక్తేశ్వరం - కె జగన్నాధపురం వరకు రోడ్డు నిర్మాణం మే 15 నాటికి పూర్తి కానున్నట్లు తెలిపారు.ఇందుకు గాను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో వారు చరవాణి ద్వారా ప్రజల మధ్య మాట్లాడారు.అంతకముందు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను గ్రామస్తులు వారి ముందు ఉంచారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్, పేరి శ్రీను,వాసంశెట్టి చినబాబు,గుత్తుల నాగబాబు, కడలి భూపతి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటు ధరలో వైద్యం అందించాలి : ఎమ్మెల్యే చిట్టిబాబు

నిర్మించిన సూర్యా ఆసుపత్రిని ఆదివారం ఎమ్మెల్యే చిట్టిబాబు చేతుల మీదుగా ప్రారంభించగా అమలాపురం ఎంపీ చింతా అనురాధ జ్యోతి ప్రజ్వలన చేయగా టిడిపి నాయకులు గంటి హరీష్ మాధూర్,మెట్ల రమణబాబు , కల్వకొలను తాతాజీ తదితరులు ఆసుపత్రికలో ల్యాబ్,తదితర గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఉత్తమ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా గ్రామీణ పేదలకు కూడా సరసమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అందించాలని అన్నారు.అత్యవసర పరిస్థితిలో వైద్యులు, అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లు ఒక ప్రాణం కాపాడే రక్షకులుగా ఉండాలన్నారు.ఎంపి అనురాధ మాట్లాడుతూ ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ప్రతి ఆసుపత్రిలో చార్జ్ ల బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. సూర్య హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ సూర్యకుమారి మాట్లాడుతూ ఈ హాస్పిటల్లో తాను మధుమేహం, జనరల్ వ్యాధుల నిపుణురాలినని తెలిపారు.అంతేకాకుండా డాక్టర్ ఏకే శివప్రసాద్ గుండె వైద్య నిపుణులని , డాక్టర్ ఎన్ విజయకుమార్ ఎముకల వ్యాధి నిపుణులని, డాక్టర్ టి వేణుకుమార్ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులని తెలిపారు.టైపాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి విషపూరిత జ్వరాలు, ఒంటినొప్పి, తలనొప్పి,దగ్గు,ఆయాశం, గ్యాస్ట్రిక్ సమస్యలు, మూత్రం నుందు మంట, కిడ్నీ లో రాళ్ళు,కామేర్లు,అలెర్జీ,స్త్రీల సంబంధిత తదితర వ్యాధులు కూడా చూడబడతాయని తెలిపారు.ఆసుపత్రిలో ల్యాబ్,ఇసిజి,24 గంటలు పార్మాశి, వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు.పేద ప్రజలకు అందుబాటు ధరల్లోనే వైద్య సేవలు అందించనున్నామని,మా వైద్య సేవలు అందుకోవాలని ఆమే కోరారు.ఈకార్యక్రమంలో అడ్డాల రాంబాబు,కాకర శ్రీనివాస్,జడ్పీటీసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, మాజీ జడ్పిటీసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్, రేవు శ్రీను,వార లక్ష్మి నరసింహ రామ్,సలాది బాబూరావు,సయ్యప్పరాజు సత్తిబాబు రాజు,తోలేటి ఉమా,విళ్ళ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి ప్రధాతలకు ఘన సత్కారం

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** అమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయం నూతన పాలకమండలి ఏర్పడిన తరువాత ఆరునెలల కాలంలోనే ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఈ ఏడాది కల్యాణోత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి ఫణి దంపతులకు ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమం భక్తులు,అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు.శనివారం రాత్రి జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈవెంకన్న ఆలయాన్ని ఆరునెలల కాలంలోనే అపురూప క్షేత్రంగా తీర్చిదిద్దిన ఘనత దూడల విరీతదేవీఫణికే దక్కుతుందని అన్నారు. నూతనపాలకవర్గం ఆలయాభివృద్ధికి కృషి చేసిందని ట్రస్టు బోర్డు సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్ తో పాటు అల్లాడస్వామినాయుడు, తిక్కిరెడ్డినేతాజీ, యెండురి సీత, సుమంగళి రత్నాజి, గుర్రం రామకృష్ణరావు, బోనం సత్యవరప్రసాద్, అబ్బిరెడ్డి సురేష్, బండారు రామ్మోహన్, మంగళంపల్లి అంజిబాబు, మోకావెంకటసుబ్బారావు, జంగా అబ్బాయివెంకన్న, రాకుర్తి ప్రసాద్, ఆకుల ఏడుకొండలు, దొంగ దాసు, నులుసుబ్బారావు, వలవలశివరావు, తిక్కిరెడ్డి సురేష్, దాసం సురేష్, రేకపల్లి సూరిబాబు, గోకర కొండ సీతారామయ్య, అరిగెల మల్లేశ్వరావు, కుడుపూడి రాజు,ఈఓ లు బొక్క వెంకటేశ్వరావు, దునబోయిన సాయిబాబు తదితరులు విరీతదేవి ఫణి దంపతులను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా భారత్ వికాస్ పరిషత్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### - తుని శాఖ అధ్యక్షులుగా లక్ష్మణాచార్యులు

**తుని, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** భారత్ వికాస్ పరిషత్ తుని శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో తుని పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ తుని శాఖ అధ్యక్షులుగా పమ్మి లక్ష్మణాచార్యులు, కార్యదర్శిగా ఆసిన సత్యనారాయణ, కోశాధికారిగా కొమ్మోజు గౌరీ శంకర్, ఉపాధ్యక్షులుగా బి ఎస్ ఎస్ ఎ జగదీష్, సహాయ కార్యదర్శిగా ఎన్ నాగేశ్వరరావులచే ముఖ్యఅతిథిగా హాజరైన వికాస్ పరిషత్ రీజనల్ జాయింట్ సెక్రెటరీ ఎమ్. వి.సూర్యనారాయణ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో వికాస్ పరిషత్ ప్రాంతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వి. ఎస్ ఆర్ ఆంజనేయ ప్రసాద్, చదరం శివాజీ, చిరంజీవి, గాజుల వేణుగోపాలస్వామి, ఆకెళ్ళ శాస్త్రి, ఎస్. వెంకటేశ్వర్లు, ప్రసాద్, సత్యనారాయణ, బాపిరాజు, అబ్బులు, అమ్మ తల్లి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేరూరు సర్పంచ్ దంపతులకు సత్కారం

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం పేరూరు మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న పేరూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి అరుణాడేవిడ్ దంపతులను ఘనంగా సత్కరించారు. వైకాపా రూరల్ ప్రధాన కార్యదర్శి సూదా గణపతి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొంకాపల్లిలో సర్పంచ్ అరుణాడేవిడ్ దంపతులకు దుస్సాల్వా కప్పి పూలమాలలతో సత్కారం చేశారు. సర్పంచ్ దంపతులు గ్రామాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ అల్లాడి వెంకటరమణ, మట్టపర్తి సూర్యనారాయణ, మటపర్తి చంద్రరావు, కైరం హరిబాబు, పనసా కొండయ్య, మట్టపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దిగబడిన పల్లం వంతెన

## అర్ధరాత్రి సముద్రపు ఇసుక తరలింపుతో ఘటన

## ఆందోళనలో గ్రామస్తులు



**కాట్రేనికోన ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** మండలంలోని మత్స్యకార గ్రామాల్లో ఒకటైన పల్లం గ్రామానికి చేరుకోవాలంటే ఉన్న ఒక్క వంతెన దిగుబడిపోయింది సముద్రపు ఇసుకను రాత్రి వేళలో ట్రాక్టర్ల ద్వారా తరలించడంతో ఈ ఘటన చోటుచేసుకుందని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు పల్లం గ్రామ సమీపంలో సుమారు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించే వాటర్ ప్రాజెక్ట్ కు అవసరమైన ఇసుకను తరలించే క్రమంలో వంతెన ర్యాంపు వద్ద కుంగిపోయింది దీంతో హడావుడిగా మెటల్ చిప్స్ ను దిగబోసి కవర్ చేశారు గ్రామస్తులు బాహ్య ప్రపంచానికి రావాలంటే ఈ వంతెన దాటి రావాలి. ఈ క్రమంలో వీరు భయాందోళనలకు గురవుతున్నారు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని వీరు కోరుతున్నారు



# కడియపులంకలో దోసాలమ్మ జాతర, తీర్థ మహోత్సవాలు

**కడియం,ఏప్రిల్16(ప్రభాతవార్త):** పచ్చని నర్సరీల మధ్య కడియం, వీరవరం రోడ్డు పక్కన వేంచేసి, దోసాలను పొగొట్టి భక్తులకు కొంగుబంగారం ప్రసాధించే ఇలవేల్పు కడియపులంక గ్రామదేవత జాతర శనివారం రాత్రి ప్రారంభమైంది. ప్రతీ ఏటా చైత్ర మాసంలో అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అదే స్థాయిలో ఈ ఏడాది ఆలయ కమిటీ భారీ జాతర, తీర్థ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసింది.పురాణ ప్రాశస్త్యం కల్గిన అమ్మవారి ఆలయం పరిసరాలు అనూహ్యంగా అభివృద్ధి చెందాయి.ఆ దేవత పేరున దోసాలమ్మ కాలనీ కూడా ఏర్పడింది. ఆలయం అనుకొని ఉన్న పల్ల వెంకన్న, మార్గాని వంటి నర్సరీలు ప్రాముఖ్యత పొందాయి.అమ్మ మహిమగా భావించే భక్తులు జాతర మహోత్సవాలు అదే స్థాయిలో నిర్వహిస్తారు.ఆలయ కమిటి తో పాటు పల్ల వెంకన్న చారటిబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్ల సత్యనారాయణ మూర్తి కూడా అమ్మవారి జాతర ఉత్సవాలు పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఆదివారం జరిగిన దోసాలమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు హాజరై అమ్మను దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# రైతుల నుంచి వినతులు స్వీకరించేందుకు కంట్రోల్ రూంలు ఏర్పాటు : ఆర్డీవో మల్లిబాబు



**రాజమహేంద్రవరం ఏప్రిల్ 16, ప్రభాత వార్త బ్యూరో :** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరం వారి సూచనలమేరకు రెవెన్యూ డివిజన్, డివిజను పరిధిలోని తొమ్మిది మండలముల లో రబీ సీజను కు సంబంధించి రైతుల నుంచి వినతులు స్వీకరించేందుకు కంట్రోల్ రూం లని ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో ఎస్. మల్లి బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రములను సంబంధిత రైతు భరోసా కేంద్రముల యందు ఏర్పాటు చేయదమైనది. కావున రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రములయందు సంప్రదించి వారి ధాన్యము కొనుగోలుకు సంబంధించి వివరములు పొందవలసినదిగా మల్లిబాబు తెలియచేయడ మైనది. మరియు ధాన్యము కొనుగోళ్లకు సంబంధించి వివరములు తెలుసుకొనుటకు కొవ్వూరు రెవెన్యూ డివిజనలు కార్యాలయము, కొవ్వూరు డివిజన్ లోని తొమ్మిది మండలాల్లో నందు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ కేంద్రములు ఏళ్ల ఎల్లవేళలా రైతులకి అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. సదరు కంట్రోల్ రూమ్స్ నకు రైతులు ఫోన్ ద్వారా ధాన్యము కొనుగోలుకు సంబందించి సమస్యలు తెలియపరచుకొనవచ్చును.

**డివిజనలు కార్యాలయమునందలి కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు :**

కొవ్వూరు రెవెన్యూ డివిజన్ :94402-95493

| | | |
|---|---|---|
| నల్లజర్ల | : | 9014198005, 8639972181 |
| కొవ్వూరు | : | 7207966078, 9000848448 |
| తాళ్లపూడి | : | 9848936807, 7095497420 |
| గోపాలపురం | : | 8500897205, 8897758343 |
| నిడదవోలు | : | 9866590229, 9959186209 |
| పెరవలి | : | 9949930552,8790663442, 7036326345 |
| ఉండ్రాజావరం | : | 8897599201, 9052267220 |
| దేవరపల్లి | : | 8179477417, 9381615563 |
| చాగల్లు | : | 6281215578, 6301473256 |

నెంబర్లు ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ మల్లిబాబు తెలిపారు.

# అక్రమ కేసు కొట్టివేత పై దళిత నేతల హర్షం

**రావులపాలెం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) :** గత పది నెలల క్రితం గోపాలపురం గ్రామంలో అంబేద్కర్ చిత్రంతో ఉన్న ఎంగిలి ప్లేట్లను వినియోగిస్తున్న ఒక హెూటల్ నిర్వాహకుడిని దళిత యువకులు ప్రశ్నించిన నేపథ్యంలో పోలీసులు అతుత్సాహం ప్రదర్శించి వారిపైనే అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని, ఈ సంఘటనలో దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా యస్.సి.సెల్ అధ్యక్షుడు కప్పల శ్రీధర్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్ లు హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం రావులపాలెం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు పది నెలల క్రితం గోపాలపురం గ్రామంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అన్నపూర్ణ హెూటల్ నిర్వాహకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని టిఫిన్ ప్లేట్లపై ముద్రించి అవమానపరచడమే కాకుండా విక్రయాల సాగిస్తుండడంతో గ్రామానికి చెందిన కొందరు దళిత యువకులు దీనిని ప్రశ్నించారని, కోపద్రిక్కుడైన హెూటల్ యజమాని తమ హెూటల్ పై దాడి చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై స్థానిక పోలీసులు దళిత యువకులుపై ఎటువంటి విచారణ లేకుండా అక్రమ కేసులు నమోదు చేసారని అన్నారు. దీనిపై ప్రభుత్వ విప్, కొత్తపేట



ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పోలీసులు చర్యలను తప్పుపడుతూ పోలీస్ స్టేషన్ నిర్బంధించి జరిగిన సంఘటనను ఉన్నతాధికారులతోపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి దళిత యువకులుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకునేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నరు. ఈ నేపథ్యంలో దళిత యువకులు దాడికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేసినట్లు తెలిపారు. యువకులను విడుదలకు కృషి చేసిన వారందరికీ కృత్ఞతలు తెలిపారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధి

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :** సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని గోర్స గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచి రొంగల వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. వీవర్స్ వీధిలో ఎమ్మెల్యే మ్యాచింగ్ గ్రాంట్ రూ. 5 లక్షలతో మల్టీ పర్పస్ భవనం, వెలంపేటలో ఉన్న రామాలయానికి రూ. 8లక్షల ఎమ్మెల్యే నిధులతో ప్రహరీ, మల్టీ పర్పస్ భవనం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందన్నారు. శ్రీరామనవమి కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా వేలంపేటలో రామాలయ వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు రూ. 10వేలు అందించారు కార్యక్రమంలో జడ్పీటిసి గుబ్బల తులసీ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, మండల వైయస్సార్ సిపి అధ్యక్షుడు ఆనాల



సుదర్శన్, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆగంటి ప్రభాకర్ రావు, మత్స్యకార నాయకుడు ఉమ్మిడి జాన్, స్థానిక నాయకులు గంధం అన్నవరం, వాసంశెట్టి ఆదినారాయణ, వెలిగట్ల శ్రీనివాసరావు, పూజ్యం సతీష్ బాబు, పెదిరెడ్ల నాగేశ్వరరావు, కొఠాని వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సంపతనగరంలో ఉత్సహంగా ఎడ్ల పందాలు

**రాజానగరం ఏప్రిల్ 16 (ప్రభాత వార్త)** వ్యవసాయంలో ప్రత్యేక పాత్ర పోషించిన ఎడ్లు నేడు పందాలలో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి సంపత్ నగరం గ్రామంలో గ్రామ రైతులు అందరు కలిసి ఎడ్ల పందాలు నిర్వహించారు ఈ సందర్భంగా రాజానగరం ఎంపీపీ మందారపు సీతారత్నం వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ఈ ఎడ్ల పందాలును ప్రారంభించారు పూర్వం నుంచి ఎడ్ల పందాలు కొన సాగుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో పండుగలకు మాత్రమే పరిమితమయ్యేవి గతంలో ప్రత్యేక పండుగ రోజులు ప్రత్యేక సందర్భాలలో మాత్రమే నిర్వహించే ఈ పందాలు నేడు మామూలు సమయంలోను కొనసాగుతున్నాయి కేవలం పందెంలో గెలుపే లక్ష్యంగా లక్షల వెచ్చించి మరీ ఎడ్లను పెంచడంలో పలువురు రైతులు ఆసక్తి చూపుతున్నారు పందెంలో గెలిస్తే వచ్చేది చిన్న మొత్తమే అయినా దాని ద్వారా వచ్చే సంతృప్తి వెలకట్టలేనిదని రైతులు చెబుతున్నారు.ఎడ్లు అవి లాగే బండ్లు వ్యవసాయంతో కీలకపాత్ర పోషించిన ఇప్పుడు యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రతి రైతు వెంట ఉండే ఎడ్ల బళ్ళు ఇప్పుడు అంతగా కనిపించడం లేదు కానీ కొందరు రైతులు ఎడ్లబడల పోటీలు కోసమే ప్రత్యేకంగా ఎడ్లను పెంచుతున్నారు జిల్లాలో ప్రతినెల ఏదో ఒక చోట ఎడ్ల పరుగు పందాలు జరుగుతుండగా పందాలు కోసం రైతులు తమ ఎడ్లను తీసుకొని వస్తున్నారు ఈ పందాలలో



సుమారు 14 ప్రాంతాల నుంచి వచ్చిన ఎడ్లు పాల్గొనగా ఈ ఎడ్ల పందాలలో గెలుపొందిన ప్రథమ బహుమతి సీతారాంపురం గ్రామానికి చెందిన నూనె రామసూర్యకి,ద్వితీయ బహుమతి తోకలంక గ్రామానికి చెందిన గెడ్డం ప్రసాద్ తృతీయ బహుమతి మూలస్థానం గ్రామానికి చెందిన గోపు రామారావు లకు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఈ బహుమతులు అందజేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్క రాజబాబు,లంక రామకృష్ణ ఉప సర్పంచ్ నల్ల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ యాళ్ళ.సదానంద కిషోర్, చిలకలపూడి ఆంజనేయులు యాళ్ల.రాంబాబు,పెంటగట్ల పుల్లయ్య లంక.మాచర్రావు మరియు గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు



# ఆర్.బి.కె.ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ

**మామిడికుదురు.ఏప్రిల్16 ప్రభాతవార్త :** మొగలికుదురు రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు మట్టి నమూనా సేకరణ పై మండలం వ్యవసాయ అధికారిని బి.మృదుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.మట్టి నమూనా సేకరణ, మట్టి నమూనా పరీక్ష ఫలితాల విశ్లేషణ, సాయిల్ హెల్త్ కార్డు ఆధారంగా ఎరువుల వాడకం పై శిక్షణ ఇచ్చారు.అనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనా ఏ విధంగా సేకరించాలో తెలియచేశారు.

# శ్రీ నూకలమ్మ అమ్మ తల్లి ని దర్శించుకున్న

## .. మాజీమంత్రి గొల్లపల్లి



**మల్కిపురంఏప్రిల్ 16 ప్రభాత వార్త :** మలికిపురం మండలం, గూడపల్లి గ్రామము లో గ్రామదేవత శ్రీ నూకలమ్మ తల్లి వారి జాతర మహెూత్సవాలు సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ని ఆలయ మర్యాదలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించి, అమ్మవారికి అరటిపళ్ళు గెల, చీర రవికలగుడ్డ సమర్పించారు. అనంతరం మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారిని, రాజోలు ఎంపీపీ కేతా శ్రీను ని దుశ్శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, సర్పంచ్ సుందర తాతాజీ, సర్పంచ్ చెల్లుబోయిన పెద్ద, పున్నం గంగరావు, కటికరెడ్డి గోపాలకృష్ణ, కటికరెడ్డి సత్యనారాయణ, సుందరనీడి బ్రహ్మయ్య, సాగి సత్యనారాయణ రాజు, చాగంటి స్వామి, గుబ్బల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి సమావేశం

**యానాం ఏప్రిల్ 16,ప్రభాత వార్త :** యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి ప్రభుత్వ విద్యుత్ చట్టం 2003 లోని నిబంధనల ప్రకారం విద్యుత్ వినియోగదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి ఏప్రిల్ 18న ఉదయం 9 నుండి విద్యుత్ శాఖ కార్యాలయంలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు లంక కృష్ణారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు బిల్లులు జారీ ఆలస్యం,సవరణ,మీటర్ల మార్పు, విద్యుత్ అంతరాయం,తక్కువ వోల్టేజ్ తదితర అంశాలపై ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు.

# స్వామివారి కళ్యాణం చూతము రారండి

**అంబాజీపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** అంబాజీపేట కొర్లపాటివారి పాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చూతము రారండి.. అంటూ ఆలయ కమిటీ సభ్యులు భక్తులను ఆహ్వానించారు. ఈనెల 30న జరిగే శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణంను కనులారా తిలకించేందుకు ఆలయానికి తరలిరావాలని ఆహ్వానిస్తూ స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో కొర్లపాటివారి పాలెంలో గ్రామోత్సవం నిర్వహిస్తూ భక్తులను ఆహ్వానించి, కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మేడిది చిన్న, నయినాల ప్రభాకర్, రవణం హరిబాబు, పళ్ళ నరసింహారావు, వీరా సతీష్, కొర్లపాటి బాబి, గొలకోటి రాజు, పళ్ళ ఏడుకొండలు, అరిగెల బాబి, తోరం సతీష్, సూదాబత్తుల రమేష్, రవణం విజయ్, బడుతు పుల్లయ్య, దూలం వీరబాబు, దంగేటి సత్యనారాయణ, నందెపు రాజు, సూదాబత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.





## రబీ సీజన్ ధాన్యం కొనుగోలు నేపథ్యంలో డివిజన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

### : ఆర్డీవో చైత్ర వర్షిణి

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 16, ప్రభాత వార్త బ్యూరో** : ప్రస్తుత రబీ సీజన్ 2022-23 లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాజమహేంద్రవరం డివిజన్ రైతుల నుండి వినతులు స్వీకరించడం కొరకు డివిజన్ పరిధిలో పది కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసి నట్లు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ. చైత్ర వర్షిణి ఆదివారం వారం ఒక ప్రకటనలో తెలిపారు.

**రాజమండ్రి ఆర్డీవో కార్యాలయం:**
**కంట్రోల్ రూం నంబర్ 90320-34601, 810622-0484**
**మండలాలు వారీగా కంట్రోల్ రూం నెంబర్లు**

| | |
|---|---|
| అనపర్తి : | 9866468146, 9963605608 |
| బిక్కవోలు : | 9701384511 , 9505552517 |
| గోకవరం : | 9666870671, 9441495609 |
| కడియం : | 9573054178, 9553447750 |
| కోరుకొండ : | 9441061117 , 7893407743 |
| రాజమహేంద్రవరం రూరల్ : | 7286957829, 9948993099 |
| రాజానగరం : | 8639523233, 8185065121 |
| రంగంపేట : | 9441488731, 9502695499 |
| సీతానగరం : | 7661900670, 9885252627 |
| ఉండ్రాజవరం : | 8897599201, 9052267220 |

సదరు కంట్రోల్ రూం ద్వారా సేవలు నిరంతరం అందుబాటులో ఉంటూ రైతుల నుంచి ఎప్పటికప్పుడు వినతులు స్వీకరించి నమోదు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

### వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక



**శంఖవరం,ఏప్రిల్16,ప్రభాతవార్త** : సృష్టి లయకారకుడు పరమేశ్వరుని కళ్యాణ వేడుక శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు శంకవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల నుంచి వేదపండితులు చేరుకురి వీరబాబు పండిత బృందం కల్యాణ వేడుక నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ అల్లుడు తిరుమలరెడ్డి శ్రీనివాస్ దంపతుల చే పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులు తెలియజేశారు. కళ్యాణం అనంతరం ప్రసాదాలను తలంబ్రాలను భక్తులకు ఆలయ పురోహితుడు ర్యాలీ సుబ్రహ్మణ్యం కుమార్ శర్మఅందజేశారు ఈ కార్యక్రమంలో చరుకురు దత్తు,శ్రీనివాస్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి రమణ మూర్తి చంటి బాబు కోల దుర్గ ప్రసాద్ అధిక సంఖ్యలోభక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మే 2న మావుళ్ళమ్మ తీర్థ మహోత్సవం

**కాట్రేనికోన ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** మే రెండవ తేదీన కాట్రేనికోన గ్రామ దేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం పురోహితుడు ఆణివిళ్ళ ఫణికాంత్ తెలిపారు ఏప్రిల్ 25 నా వెంకమ్మచెరువు 26న కొప్పిశెట్టి వారి వీధి 27న దేవి సెంటర్ 28న హనుమాన్ జంక్షన్ 29న తామర చెరువు గట్టు 30న తిమ్మాపురం వారిచే చినజాగరం మే 1న దేవస్థానం ఆధ్వర్యంలో పెద్ద జాగరం 7న దండి ఉత్సవం జరుగుతాయని ఆయన చెప్పారు ఏప్రిల్ 15 నుండి అమ్మవారి గ్రామ సందర్శన కార్యక్రమం ప్రారంభమైందని దేవస్థానం అధ్యక్షుడు సాయిబాబా చెప్పారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే జాగరం కార్యక్రమంలో వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కార్యనిర్వహణ కర్త ఆణివిళ్ళ సుబ్రహ్మణ్య రామకృష్ణ పరమహంస (కిట్టయ్య) తెలిపారు.



## మగ శిశువు అదృశ్యంపై ఫిర్యాదు..

# బిడ్డ ఆచూకీ లభ్యం

### పసిబిడ్డను తల్లికి అప్పగించిన అధికారులు

**అంబాజీపేట,ఏప్రిల్ 16, ప్రభాతవార్త** : డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఓ బాలిక ప్రసవించిన మగ శిశువు అదృశ్యం కావడంతో సంచలనం రేకెత్తించింది. సుమారు 40 రోజుల తర్వాత మగ శిశువు ఆచూకీ లభించడంతో అధికారుల సమక్షంలో తల్లి ఒడికి చేరాడు. ఇందుకు సంబంధించి పి.గన్నవరం సీడీపీఓ వై. విజయశ్రీ, తహసీల్దార్ టి. మంగతాయారు, ఉమ్మడి జిల్లాల చైల్డ్ కేర్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ల సమక్షంలో అంబాజీపేట పోలీస్ స్టేషన్ లో శిశువును తల్లికి అప్పగించారు. అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పుల్లేటికుర్రు శివారు చీకురుమిల్లివారిపేటకు చెందిన బాలిక అమలాపురంలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో మార్చి 5న మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. ప్రసవ అనంతరం బిడ్డను పోషించే స్థోమత లేక పోవడంతో బంధువులతో సంప్రదించకుండా పి.గన్నవరంకు చెందిన ఒక కుటుంబానికి శిశువును బాలిక, ఆమె తండ్రి ఇచ్చారన్నారు. ఆస్పత్రిలో పుట్టిన మగబిడ్డ ఏమయ్యాడో దర్యాప్తు చేయాలని బాలిక బంధువులు, స్థానికులు జిల్లా కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో పాటు, జిల్లా చైల్డ్ కేర్ 1908కి ఫోన్ లో సమాచారం అందించారు. దాంతో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి జి.వి.సత్యవాణి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాల ఆదేశాల మేరకు కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి పుల్లేటికుర్రులో నాలుగు రోజుల క్రితం విచారణ చేపట్టారన్నారు. ఆసుపత్రిలో మాయమైన మగ శిశువు పి.గన్నవరంలో ఓ దంపతుల వద్ద ఉన్నట్లూలీసుల ద్వారా సమాచారం రావడంతో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్కు బిడ్డను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ విజయశ్రీ, తహసీల్దార్ మంగతాయారులు బాలికకు అవగాహన కల్పించారు. ఎంత కష్టమైన తన బిడ్డను తానే పోషించుకుంటానని బాలిక, ఆమె తండ్రి తెలపడంతో వారి కుటుంబ సభ్యులు, అధికారుల సమక్షంలో ప్రభుత్వ నిబంధనల మేరకు బిడ్డను తల్లికి అప్పగించామన్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా బిడ్డను తీసుకుని వెళితే జువలైన్ జెస్టిస్ చట్టప్రకారం నేరమని ఇరువురికి అవగాహన కల్పించారు. పుల్లేటికుర్రు సచివాలయ మహిళా పోలీస్ ఎ.రమాదేవి, వీఆర్వో తదితరులు అధికారుల వెంట ఉన్నారు.

# జగన్ దళిత ద్రోహి

### టిడిపి హెచ్ ఆర్ డి సభ్యుడు వీర్రాజు



**అయినవిల్లి, ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త )** : రాష్ట్రంలో దళితులకు జగన్ సర్కార్ అపకారం చేస్తోందని, సీఎం ఒక దళిత ద్రోహి అంటూ టిడిపి రాష్ట్ర హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వైసీపీ సర్కార్ పూర్తిగా దారి మళ్లిస్తోందని అన్నారు. జీవో నెం. 77 తెచ్చి.. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్?మెంట్? లేకుండా జగన్ సర్కార్ చేసిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకి ఇచ్చిన డీ పట్టాలను లాక్కున్నారని ఆవేదన చెందారు. ఎస్సీ, ఎస్టీలను జగన్ తీవ్రమైన మోసం చేస్తున్నారని తెలిపారు. అయినా ఎస్సీ, ఎస్టీ మంత్రులు, వైసీపీ నేతలు మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీనవర్గాలకు చెందిన 28 పథకాలను తొలగించారని, వాటిని టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల మీదే అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత జగన్ కే దక్కుతుందని చెప్పుకొచ్చారు.దళిత విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని కూడా రద్దు చేసి దళితులకు విద్యను దూరం చేసారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా ఉండాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం తమ పార్టీ ప్రవేశపెట్టిన స్వంత పథకాలైన నవరత్నాలకు వాడుకుంటుందని విమర్శించారు. అవి నవరత్నాలు కావని దళిత, గిరిజనుల పట్ల నవవినాశకాలని దుయ్యబట్టారు. దేశంలోను, రాష్ట్రంలోను దళితుల పరిస్థితి మరీ దారుణంగా వున్నదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దళితులపై సవతిప్రేమ మాని వారికి రావాల్సిన సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించకుండా దళిత, గిరిజన అభ్యున్నతికి కృషి చేయాలని, రద్దు చేసిన 27 పథకాలను తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.యువగళం పాదయాత్రతో ప్రజల కష్టాలు విని వారికి అండగా లోకేష్ నిలబడుతున్నారని,ప్రజా మద్దతంతా లోకేష్ వుంటుందనే అక్కసుతోనే మా యువనేత నారా లోకేష్ పై తమ పత్రిక సాక్షిలో తప్పుడు కథనాలు రాస్తున్నారని ఆరోపించారు.తప్పుడు రాతలు రాయడం ఆ పత్రికలు బాగా అలవాటని,కోడి కత్తి నుండి,వివేకా హత్య వరకూ తప్పుడు రాతల గురించి ప్రజలకు తెలుసని అన్నారు.వారు చేసినవన్ని వేరొకరిపై రుద్దాలని దోరణితో జగన్ తమ సొంత మీడియాతో ఇలాంటి తప్పులు చేస్తూనే వున్నారని,ఆ అబద్ధపు రాతలన్నీ ఒక్కొక్కటిగా నిజాలు బయటపడుతున్నాయని తెలిపారు.ప్రజల్లో జగన్ పై వ్యతిరేఖత మొదలైందని అది కప్పిపుచ్చుకోవడానికే లోకేష్ పై ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## ఘనంగా శ్రీ బాలా త్రిపుర సుందరి యిష్టకాంతేశ్వర

# స్వామి వారి కళ్యాణం



**మండపేట ఏప్రిల్ 16, ప్రభాతవార్త** : ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం వ్యాస మహామునిచే ప్రతిష్ట గాంచిన ఆలయం. ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలత్రిపుర సుందరి యిష్టకాంతేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖ, గ్రామస్తుల సహాయ సహకారాలతో ఆలయ అర్చకులు పుల్లేటికుర్తి సాంబశివరావు సమక్షంలో వేదపండితులు కాళ్లకూరి దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కాళ్లకూరి సూర్య సత్య సుబ్రహ్మణ్య శర్మ కొత్తలంక విష్ణువర్ధన్ వేద ఆగమన పండితుల సమక్షంలో ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు గ్రామానికి చెందిన పేరూరు సాంబమూర్తి దంపతులు అందజేశారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, గణపతి పూజ పుణ్యావచనం, పంచగవ్యం, మార్జనలు, అస్త్రరాజార్చన, అంకురార్పణ, ధ్వజారోహం, ప్రధానహోమలు, ఔపాసన, బలిహరణలు నిర్వహించారు.అనంతరం డోలు సన్నాయి మేళతాళాలతో స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ ఘట్టాన్ని వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు సాంబశివరావు మాట్లాడుతూ స్వామివారి ప్రత్యేకతను వారు వివరించారు. భక్తుల ఇష్టమైన కోర్కెలు తీర్చే స్వామిగా ఈ ఊరిలో స్వామివారికి యిష్టకాంతేశ్వర స్వామి అని పేరు పెట్టడం జరిగిందన్నారు. శివ నామస్మరణ చేసిన సర్వ పాపాలు తొలగిపోయి ఐశ్వర్యం సిద్ధిస్తుంది అన్నారు. ఈశ్వర శబ్దం ఉన్నచోట ఐశ్వర్యం ఉంటుందని భక్తుల నమ్మకం అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడకు భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యని ర్వాహణ అధికారి మద్దూరి శివరామకృష్ణ, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బత్తులతోనే మా ప్రయాణం

## ఎమ్మార్పీఎస్ నాయకులు

**కోరుకొండ ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)** రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ తోనే మా ప్రయాణం చేస్తామంటూ బూరుగుపూడి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ యువనాయకులు ప్రతిన బూనారు. ఆదివారంకోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామం నుంచి బత్తుల బలరామకృష్ణ దంపతులు చేసే సేవా కార్యక్రమాలు నచ్చి, వారి ఇంటికి వెళ్లి దంపతుల్ని సాదరంగా ఆహ్వానించి సాలువాతో సన్మానించి వారితోనే మా ప్రయాణం అని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వాగ్దానం ఇచ్చారు.అనంతరం బత్తుల దంపతుల ఆధ్వర్యంలో పార్టీ



కండువా కప్పుకుని జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఇక నుండి మా ప్రయాణం బత్తుల బలరామకృష్ణ గారితోనే చేస్తామని వారికి తోడుగా ఉంటామని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా త్వరలో బూరుగుపూడి గ్రామానికి విచ్చేయాలని యువకులు బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోపాటు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జోరుగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):** మండలంలోని ప్రతి గ్రామంలోనూ వైయస్సార్ సిపి నాయకులు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం ద్వారా పొందిన, పొందుతున్న లబ్ధిని వివరిస్తున్నారు. పాత ఇసుకపల్లిలో వైయస్సార్ సిపి నాయకులు ఎరకం నూకారెడ్డి, ఎరకం దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రపంచ శాంతికి ప్రతీక ఇఫ్తార్

### శాంతి న్యాయ పోరాట ఉద్యమం రాష్ట కోశాధికారి షేక్ వలి



**ఆత్రేయపురం ఏప్రిల్ 16( ప్రభాతవార్త ):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి మ్యాజిక్ హౌస్ లో శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా శాంతి న్యాయ పోరాట ఉద్యమం రాష్ట కోశాధికారి షేక్ వలి ముఖ్య అతిథిగా పాల్గొని ఇఫ్తార్ విందు అనేది ప్రపంచ శాంతికి, జాతీయ సమైక్యతకు ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా నిరంతరం నిస్వార్థంగా కులమతాలకు అతీతంగా సమాజ సేవ చేస్తూ గత 25సంవత్సారాలు క్రమం తప్పకుండా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న మ్యాజిక్ ఫ్యామిలీ కి ఆ భగవంతుడు మరింత శక్తిని దైర్యాన్నీ ఇవ్వాలని మనస్పూర్తిగా ఆభగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ముస్లిం పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,గౌస్, బాబ్జి, ఆదాం, సమీర్, రెహ్మాన్, ఇస్మాయిల్, మసీద్ అధ్యక్షులు షేక్ వలియా, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్, అన్నపూర్ణ, శ్రీకాంత్, తేజశ్రీ, ఋషిత్, జాన్విక, సూర్య చంద్ర రావు, నాగవీర మణి, ముస్లిం సోదరి సోదరీ మణులు పాల్గొన్నారు.

## తుక్కేశ్వరరావు మృతి తీరని లోటు



**అమలాపురం రూరల్ ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):** రాష్ట్ర దగాపడ్డ చర్మకారుల మహాసభ అధ్యక్షులు, అంబేద్కర్ జిల్లా కోసం పోరాటం చేసిన యోధుడు ఈతకోట తుక్కేశ్వరరావు మృతి ఎన్నటికీ తీరనిలోటని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, బాబు జగజ్జీవన్ రామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మోకాటి నాగేశ్వరరావులు అన్నారు. అమలాపురం రూరల్ మండలం సాకుర్రు గ్రామంలో ఆదివారం జరిగిన తుక్కేశ్వరరావు సంతాప సభకు మోకాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత తుక్కేశ్వరరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాబు జగజ్జీవన్ రామ్ వెల్ఫేర్ సొసైటీ తరుపున మోకాటి నాగేశ్వరరావు కుమారుడు మోకాటి శ్రీనివాస్ చేతుల మీదుగా రూ 25వేల ఆర్థిక సాయాన్ని తుక్కేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పి కృపాకర్ మాదిగ, యార్లగడ్డ రవీంద్ర, మోకాటి శ్రీనివాస్, సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావు, చేట్ల సత్యనారాయణ. పొలమూరి ధర్మపాల్. ములపర్తి సత్యనారాయణ. పొలమూరి బాలకృష్ణ, కాప నాగభూషణం, ఇసుకపట్ల రఘుబాబు,మడికి శ్రీరాములు, పెయ్యల పరశురాముడు, మోకాటి అమ్మిరాజు, ముప్పిడి దైవ వరప్రసాద్,ఈతకోట సంపతరావు, ఈతకోట వెంకటేశ్వరరావు,వీళంగి శ్యాం,తొత్తరమూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్ సివిరామన్ స్కూల్ కు 'ద బెస్ట్ స్కూల్ అవార్డ్'




**అమలాపురం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** : అమలాపురం పట్టణం లోని సర్ సివి రామన్ స్కూల్ కు ద బెస్ట్ స్కూల్ అవార్డును ఈ అభ్యాస్ అకాడమీ వారు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఉత్తమ విద్యా సంస్థగా ఈ స్కూల్ ని వారు గుర్తించి, ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావుకు ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని రవీంద్ర భారతి కళావేదికపై చాలా ఘనంగా నిర్వహించారు ఉత్తమ స్కూల్ అవార్డు పొందిన సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కాఫీ మానలేకపోతున్నారా ?



**ఉదయాన్నే కాఫీ తాగందే మంచం దిగరు చాలామంది. అది మొదలుకుని రోజంతా కప్పు మీద కప్పు తాగేస్తుంటారు కాఫీ ప్రియులు.** అందులోని కెఫీన్ మరీ ఎక్కువైనా ఆరోగ్యానికి సమస్యేనని తెలిసినా ఆ అలవాటుని మానుకోలేరు. అలాంటి వాళ్లకి డికె ఫెనేటెడ్ కాఫీ (97 శాతం కెఫీన్‌ను తొలగించిన కాఫీ) మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు.

ఎందుకంటే ఒక్కసారిగా కాఫీ మానేస్తే వాళ్లలో తలనొప్పి చికాకూ అలసటా.. వంటివి ఎక్కువగా ఉంటుంటాయి. అదే ఈ డికాఫె తాగితే ఆ సమస్యలేవీ ఉండవు అంటున్నారు. డికాఫెలో కెఫీన్ ఉండదు కానీ రుచిలోనూ పోషకాల్లోనూ పెద్దగా తేడా ఉండదు. ఇందుకోసం వీళ్లు రోజుకి మూడు కప్పుల కాఫీ తాగే అలవాటున్నవాళ్లని రెండు విభాగాలుగా చేసి ఒకరికి కాఫీకి బదులు నీళ్లూ మరో వర్గానికి డికాఫెనీ ఇచ్చారట. మూడో వర్గానికి మాత్రం కాఫీ అని చెప్పి డికాఫెనే ఇచ్చారట. కొన్నాళ్ల తరవాత చూస్తే నీళ్లు తాగినవాళ్లకన్నా డికాఫెని తాగినవాళ్లే కాఫీ అలవాటుని తగ్గించుకోగలిగినట్లు గుర్తించారు. కాఫీ అనుకుని తాగినవాళ్లు ఎటూ దానికే అలవాటుపడ్డారట. కాబట్టి ఈ పరిశోధన ఆధారంగా ఆల్కహాలూ మాదకద్రవ్యాల అలవాటునీ మానిపించవచ్చు అని భావిస్తున్నారు. ❑

# ప్రపంచంలోనే తొలి మహిళా తబలా విద్వాంసురాలు..



**ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్, శంకర్‌ఘోష్.. తబలా విద్వాంసులనగానే వీళ్ల పేర్లే వినిపిస్తాయి. వాళ్లతో పాటుగా ఖ్యాతి గడించారు అనురాధాపాల్. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా విద్వాంసురాలామె!**

ముంబయిలో అనురాధా పాల్ కచేరీ! దానికి హాజరైన చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ కచేరీ పూర్తయ్యాక ఆమెను కలిసి 'రేపు మీ ఇంటికి వస్తా' అని చెప్పి వెళ్లారట. అన్నట్టుగానే కలిసి నా గజ్‌గామిని సినిమాకి నువ్వే నేపథ్య సంగీత మివ్వాలి అన్నారట. మాధురీ దీక్షిత్ నటించిన సినిమా అది ' నా వల్ల అవుతుందా' అన్నా ఆయన పట్టుబట్టి ఆమెను ఒప్పించారట. ఆ సినిమా అంతా అనురాధ ఒక్కరే తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ చేశారు. ప్రపంచంలో ఒక స్త్రీ తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ పూర్తి చేసిన సినిమా అదొక్కటే అంటారు సంగీత పండితులు.

అనురాధా పాల్ పుట్టింది ముంబయి. ఆమెలోని సంగీత జ్ఞానాన్ని అమ్మమ్మ సరోజ్‌బెన్ గుర్తించి శాస్త్రీయ సంగీత శిక్షణలో చేర్పించారు. హిందుస్థానీ, కర్ణాటక సంగీతాలను ఒకేసారి నేర్చుకున్న ఆవిడ గాత్రానికి తోడుగా వాయిస్తున్న తబలాపై మనసు పారేసుకున్నారు. 'ఆడపిల్లలు సితార్, వీణ, వయోలిన్ వంటివి నేర్చు కోవాలి. తబలా అబ్బాయిలకి' అని ఎందరన్నా పట్టుబట్టి నేర్చుకున్నారామె.

ప్రముఖ తబలా విద్వాంసుల వద్ద శిక్షణ తీసుకొని 14 ఏళ్లకే సంగీత కచేరీల్లో ప్రముఖులతో వేదిక పంచుకొనే స్థాయికెదిగారు. 'ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్ వంటి వారికి శిష్యురాలినవ్వడం అదృష్టం. కళ పట్ల గౌరవం, క్రమశిక్షణ వారి నుంచే నేర్చుకున్నా గంటల తరబడి సాధనుండేది. శారీరక సామర్థ్యమూ తప్పనిసరే! ఇది మగవారి కళంటూ చాలామంది నిరుత్సాహ పరిచేవారు. సహనంతో, అంకితభావంతో కృషి చేస్తే ఏదైనా సాధించొచ్చన్న అమ్మానాన్నల ప్రోత్సాహమే నడిపింది. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా మాస్ట్రోగా నిలిపింది' అనే అనురాధ మ్యూజిక్‌లో ఎంఎ చేశారు. హార్వర్డ్, న్యూ ఇంగ్లండ్ వంటి ఎన్నో విశ్వవిద్యాలయాల్లో శిక్షణిస్తున్నారు. 30 దేశాల్లో అయిదువేల కచేరీలిచ్చిన ఈమె 40 రకాల వాద్యాలను వాయించగలరు. 'అనూరాధపాల్ కల్చరల్ అకాడమీ' నిర్వహిస్తూ దేశ విదేశాల్లో శిష్యులను సంపాదించుకున్నారు. రాష్ట్రపతి అవార్డు సహా 108కిపైగా పురస్కాలను అందు కున్నారు. ఈ క్రమంలో లింగ వివక్ష, అవమానాలు, ఎన్నో



ఇబ్బం దులూ ఎదురర్కొన్నారు. 'నా శక్తికి విలువివ్వండి మహిళల నని మెచ్చుకోలులో వాటా ఇవ్వకండి' అనే ఈమె మహిళా విద్వాంసులతో 'స్త్రీ శక్తి' అనే బ్యాండ్‌ను ఏర్పాటు చేసి 27 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలిస్తున్నారు. క్లాసికల్‌కు వెస్ట్రన్ జత చేస్తూ 'రీచార్జ్, సుఫోరే, తబలా సింగ్ స్టోరీస్ బ్యాండ్‌లనీ ప్రారంభించారు. పలు చలనచిత్రాలు, లఘు చిత్రాలు, మ్యూజిక్ ఆల్బమ్స్‌కు సంగీతాన్ని సమ కూర్చారు. '15 ఏళ్లప్పుడు గురువు ఉస్తాద్ జాకీర్ హుసేన్‌తో కలిసి, 16 ఏళ్లకు పండిట్ జస్రాజ్‌జీ భజనలు పాడుతుంటే సహవాద్యంగా, ఉస్తాద్ సుల్తాన్‌ఖాన్‌తో కలిసి వేదిక పంచుకోవడం, పండిట్ రవిశంకర్‌తో జుగల్‌బందీ తీపి జ్ఞాపకాలు' అంటారామె. ❑

## చెలి చిట్కా



జిడ్డుపట్టిన వెండి వస్తువుల్ని బేకింగ్‌సోడాలో అద్దిన అల్యూమినియం ఫాయిల్‌తో రుద్దితే వెంటనే శుభ్రపడతాయి. ❑

# శొంఠితో ఎన్నో ప్రయోజనాలు



**శొంఠిపొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది.జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!**

- రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠివేడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గుతుంది.
- కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
- కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
- శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది. ❑

## ఆరెంజ్ పీల్ టీ

**కావాల్సినవి :** కమలాపండు తొక్కలు–రెండు, నీళ్లు–కప్పున్నర, దాల్చిన చెక్క–చిన్న ముక్క, లవంగాలు–మూడు, ఆకుపచ్చ ఇలాచీలు–రెండు, బెల్లం – చెంచా.

**తయారీ :** గిన్నెలో నీళ్లు పోసి మంటను మధ్యస్థంగా పెట్టి వేడి చేయాలి. దీంట్లో బెల్లం తప్ప కమలాపండు తొక్కలతోపాటు ఇతర దినుసులన్నీ వేయాలి. రెండు మూడు నిమిషాలు బాగా మరిగించాలి. పొయ్యి కట్టేసి టినీ కప్పులోకి వడగట్టుకోవాలి. ఇందులో బెల్లం కలిపితే వేడి వేడి ఆరెజర్ పీల్ టీ రెండీ. దీన్ని క్రమ తప్పకుండా



తీసుకుంటే రోగనిరోధకత పెరుగుతుంది. తయారీ వేరేవిధంగా ఉన్నా యాపిల్ తొక్కతోనూ టీ చేసుకోవచ్చు.

## కీరా తొక్కల రైతా

**కావాల్సినవి :** పెరుగు–పెద్ద కప్పు, కీరా తొక్కలు– అయిదారు, కొత్తిమీర తరుగు– రెండు పెద్ద చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు–రెండు, పచ్చిమిర్చి–నాలుగు, ఉప్పు–తగినంత.



**తయారీ :** చిన్న మిక్సీ జార్‌లో కీరా తొక్కలు, పచ్చి మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, రెండు చెంచాల పెరుగు, చిటికెడు ఉప్పు వేసి మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని మొత్తం పెరుగులో వేసి ఉప్పు, కొత్తిమీర జత చేసి బాగా కలపాలి. టేస్టీ కీరా తొక్కల రైతా రెడీ.

# అందమైన ఊలు కుసుమాలు









**పూలను చూస్తే పరవశించని మనసుంటుందా? అందాన్ని, ఆహ్లాదాన్ని తెచ్చిపెట్టే కుసుమాలు తెచ్చిపెట్టే ఆకర్షణ ఎంతో. అందుకే అలంకరణలో వీటిదే పై చేయి. అలాగని ఎప్పటికప్పుడు తాజా కుసుమాలను తెచ్చి వాజులో పెట్టుకోవడం అన్నిసార్లూ కుదరని పని. అలాంటివారు. ఊలుదారంతో అల్లిన విరులను కూజాల్లో పెట్టుకోవచ్చు. అలాంటివే ఈ చామంతులూ, గులాబీలూ, గుత్తులుగా పూసిన హైడ్రాంజియాలూ, రంగు రంగుల తులిప్‌లూ.. చూడటానికి ఎంత సహజంగా ఉన్నాయో కదా!**



















# ముఖానికి ఇవి వద్దు !

అందమంటే ముఖ్యంగా ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడుతుంటారు అమ్మాయిలు. ఈ క్రమంలో ఇటు ఇంటి చిట్కాలను, అటు బయట దొరికే వివిధ రకాల సౌందర్యం ఉత్పత్తుల్ని వాడుతుంటారు. అయితే వీటిలో ముఖానికి వాడకూడని పదార్థాలు కూడా కొన్నున్నాయంటున్నారు నిపుణులు. ఆ విషయం తెలియక చాలామంది తమ ముఖ సౌందర్యాన్ని చేజేతులా పాడుచేసుకుంటున్నారని చెబుతున్నారు. మరి, ఇంతకీ అందాన్ని సంరక్షించుకునే క్రమంలో ముఖానికి వాడకూడదని ఆ పదార్థాలేంటో తెలుసుకుందాం రండి.



**బాడీ లోషన్....** చర్మానికి తేమనందించడానికి బాడీ లోషన్ ఉపయోగించడం మనకు అలవాటే అయితే కొంతమంది దీన్నే ముఖానికి కూడా వాడుతుంటారు. ఫలితంగా ఇందులోని జిడ్డుదనం ముఖ చర్మ రంధ్రాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావడానికి దారితీస్తుంది. ఇక దీనిలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉండే ముఖ చర్మ రంధ్రాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావడానికి దారితీస్తుంది. ఇక దీనిలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉండే ముఖ చర్మంపై అలర్జీలు రావడానికి కారణమవుతాయి. కాబట్టి ముఖం కోసం ప్రత్యేకంగా తయారుచేసి బ్యూటీ ఉత్పత్తులు.. అది కూడా పారాబెన్.. వంటి రసాయనం లేనివి ఎంచుకోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకే వీటిని కొనేముందు ఒసారి లేబుల్ పరిశీలించడం మర్చిపోవద్దు.

**నిమ్మకు బదులు..** ముఖానికి ఉపయోగించే స్క్రబ్స్, ఫేస్‌ప్యాక్స్.. వంటి వాటిలో నిమ్మను ఉపయోగించడం సహజమే. కొంతమందైతే నిమ్మచెక్కను నేరుగా ముఖంపై రుద్దుకుంటుం టారు. అయితే ఇందులోని కొన్ని సమ్మేళనాలు కొంతమందిలో ముఖ చర్మాన్ని మరింత సున్నితంగా మార్చుతాయి. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు చర్మం ఇరిటేషన్‌కి గురై దురద, మంట.. వంటి సమస్యలొస్తాయి. కాబట్టి దీనికి బదులుగా బంగాళాదుంప, టొమాటో.. వంటి ప్రత్యామ్నాయ మార్గాలైతే మంచివంటున్నారు నిపుణులు.



**టూత్‌పేస్ట్ వద్దు ...** మొటిమలున్న చోట టూత్‌పేస్ట్ రాయమని సలహా ఇస్తుంటారు చాలామంది. కానీ వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది అప్లై చేసిన చోట చర్మంలో మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కొంతమందిలో ఆ ప్రదేశంలో నల్ల మచ్చలు, రంగు మారడం.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంటుందట. అలాగే ఇందులోని గాఢమైన పదార్థాల వల్ల కొంతమందిలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు కూడా రావచ్చుట.



**వ్యాక్స్ చేస్తున్నారా ? ...** ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది అనుసరించే పద్ధతి వ్యాక్స్ చేసుకోవడం. ఇందుకు అనుగుణంగానే వ్యాక్స్ స్ట్రిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. అయితే చర్మతత్వాన్ని బట్టి వీటిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్మం ఎరుపెక్కడం, దద్దుర్లు రావడం, ముడతలు పడడంతోపాటు చర్మం మరింత సున్నితంగా మారుతుంది. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు కందిపోవడం, ర్యాషెస్.. వంటి సమస్యలొస్తాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ ఎంచుకునే ముందు చర్మతత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడం, ఇంట్లో తయారు చేసుకున్న వ్యాక్స్ అయినా.. బయటి నుంచి తెచ్చిన స్ట్రిప్ అయినా.. అప్లై చేసుకునే ముందు ఒసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑



# పిల్లల కోపానికి కారణం ..

కొంత మంది పిల్లలకు కోపమెక్కువ. చిన్నదానికీ గట్టిగా అరుస్తారు. చేతిలోని వస్తువును దూరంగా విసిరేస్తారు. చిన్నారుల కోపానికి కారణాన్ని ఆదిలోనే తల్లిదండ్రులు గుర్తించాలంటున్నారు నిపుణులు. పిల్లలు అలసినప్పుడు లేదా ఆకలి వేసినప్పుడు వారి కోపం తారస్థాయికి చేరుకుంటుంది. దాన్ని ఎలా ప్రదర్శించాలో తెలీక కోపంగా ఉంటారు. ఇతరుల వల్ల వారి మనసు గాయపడిన ప్పుడు లేదా ఒత్తిడి. ఆందోళనకు గురైనా వారికి కోపమే శరణ్యమవుతుంది. పిల్లలకు వారిక్కావలసింది దొరక్కపోయినా లేదా అవసరమైంది చేతిలోకి రాకపోయినా ఎలా చెప్పాలో తెలియని స్థితిలో కోపంతో ఊగిపోతారు. ఈ కారణాల్లో ఏది వారి మనసులో ఉందో తెలుసుకోగలగాలి. అప్పుడే వాటికి పరిష్కారాన్ని అందించగలుగుతాం.

**అవగాహన :..** చిన్నారులు కోపంగా ఉన్నప్పుడు ప్రేమగా దగ్గరకు తీసుకుని శాంతపరచాలి. కారణాన్ని అడిగి తెలుసుకోవలి. ఆ తర్వాత ప్రశాంతంగా ఉన్నప్పుడు అలా ప్రవర్తించడం తప్పని వారికి తెలిసేలా చెప్పాలి.



అప్పుడే తిరిగి వాళ్లు అలా ప్రవర్తించకుండా ఉంటారు. ఒకవేళ తిరిగి అదే కోపాన్ని ప్రదర్శించినా పెద్దవాళ్లు దండించకుండా సహనం వహించి ముందు చేసిన ప్రయత్నమే తిరిగి చేసుండాలి. క్రమేపీ వారి కోపాన్ని అదుపులో తేవడానికి కృషి చేస్తూనే ఉండాలి. భవిష్యత్తులో కోపం వల్ల కలిగే అనర్థాలు, ఎదురయ్యే సమస్యలపై వారికి ఎప్పటికప్పుడు చెబుతూనే ఉండాలి. కోపం వచ్చినప్పుడు దాన్నెలా అదుపు చేసుకోవాలో కూడా వివరించాలి. అలాంటి సందర్భాల్లో కాసేపు మౌనంగా ఉండటం, అంకెలు లెక్కబెట్టడం, మనసుకు నచ్చిన పనేదైనా మొదలు పెట్టడం వంటివన్నీ కోపాన్ని నియంత్రించుకునే మంత్రాలే అని వారికి చెబితే చాలు. ❑

# ఆచారాలు

**మురుగన్** అనే భక్తుడు తన తల్లి తద్దినం రోజు సందర్భంగా ఆశ్రమ వాసులందరికీ పనస తొనలు పంచుతున్నాడు. అది చూసిన రమణులు చనిపోయిన తల్లి మీద మమకారంతో నువ్విలా చేస్తున్నావు! కానీ దీనివల్ల ఇవి తీసుకున్న వారందరితో నీకు తిరిగి కర్మ, రుణబంధం ఏర్పడుతోందని గ్రహించు. ఇది ఆచారమే కావచ్చు. కానీ ఈ ఆచారాలన్నీ కూడా బంధాలను పెంచుతాయి. అప్పుడు ముక్తి దొరకదు. ఇందుకు బదులుగా ఒకచోట నిశ్చలంగా కూర్చుని నీ మాతృమూర్తి గురించి ధ్యానం చేస్తే ఆమె ఆత్మ నీ వద్దకు వచ్చి సేదతీరుతుంది. అన్నారు. అలాగే చనిపోయిన తండ్రికి తర్పణం వదలడం కోసం అల్పాహారం మానేసిన సుందరేశ్వర్ అయ్యర్ అనే శిష్యునితో 'ఆచారాలనేవి దేహానికి మాత్రమే, ఆత్మకి కాదు. నీకు ఆత్మశుద్ధి ఉంది. కనుక ముందు ఫలహారం తిను' అన్నారు. ఆశ్రమంలో స్త్రీలకు నెలసరి సమయంలో బయట వడ్డించడం చూసి ' అది దేహ ధర్మం. వారిని లోపలికి పిలిచి భోజనం వడ్డించండి. ఆత్మకు మైల లేదని గీతలో కృష్ణుడు చెప్పాడు కదా! శరీరమే మనమనే భావన వదిలి, ఆత్మబలాన్ని గ్రహించాలి. అప్పుడిక మడి, మైల, ఆచారాలతో పనేముంది' అన్నారు. ❑



ఆధ్యాత్మికం

# రుద్రంగి అనే ఊరు చుట్టూ సాగే కథ

ఒకప్పటి స్టార్ హీరో జగపతిబాబు ఇపుడు వరుసగా అనేక చిత్రాల్లో పలు పాత్రలతో ఆకట్టుకుంటున్నారు. తాజాగా రుద్రంగి సినిమా చేస్తున్నారు. ఈచిత్రాన్ని ఎమ్మెల్యే, కవి, గాయకుడు రసమయి బాలకిషన్ నిర్మిస్తున్నారు. అజయ్ సామ్రాట్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది. మమతా మోహన్‌దాస్, జ్వాలా భాయ్ దేశ్‌ముఖ్‌గా దొరసాని పాత్రలో అద్భుతంగా నటించారు. ఇందులో ఆశీష్‌గాంధీ మల్లేష్ కన్పించారు..టీజర్‌ను చూస్తుంటే సినిమా మొత్తం రుద్రంగి అనే ఊరు



చుట్టూ సాగే కథలా అన్పిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాజుల పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారనే అంశంపై తెరకెక్కింది. రుద్రంగి చిత్రంలో జగపతిబాబు పాత్రను ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ అదిరిపోయింది. డైలాగులు అద్భుతంగా ఉన్నాయి.. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మరింత ఆసక్తికరంగా ఫస్ట్ సింగిల్

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా భారీచిత్రం ఆదిపురుష్.. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. రామాయణం ఆధారంగా తెరకెక్కించిన ఈచిత్రంలో ప్రభాస్ శ్రీరాముడిగా, కృతిసనన్



సీతగా కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి మోస్ట్ అవైటెడ్ ఉన్న అప్‌డేట్ ఏదైనా ఉందంటే అది కచ్చితంగా సినిమా మొదటి సాంగ్ అని చెప్పాల్సిందే.. రీసెంట్‌గానే ఈసినిమా నుంచి జైశ్రీరామ్ సాంగ్ చిన్న బిట్‌ను మేకర్స్ అనధికారికంగా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే..ముఖ్యంగా సంగీత ప్రియులు రామభక్తులకు ఎంతగానో నచ్చిన ఈ పాట ప్రోమోలో ఫుల్ సాంగ్ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు. ఈ సాంగ్ ఈ నెలలోనే విడుదల కానుందనే టాక్ విన్పిస్తోంది. దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# హీరో రామ్ పోతినేని లేటెస్ట్ లుక్



యువహీరో రామ్ పోతినేని.. ప్రస్తుతం మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఒక భారీ పాన్‌ఇండియా మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని శ్రీనివాస్ సిల్వర్ స్క్రీన్ బ్యార్‌పై శ్రీనివాస్ చిట్లూరి ఎంతో భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. యువ అందాల నటి శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రంపై ఆయన అభిమానులు భారీఅంచనాలతో ఎదురు చూస్తున్నారు.ఎప్పటికపుడు లేటెస్ట్ ఫ్యాషన్స్‌ను అలాగే ట్రెండ్‌ను ఫాలో అయ్యే రామ్ పోతినేని తాజాగా బ్లాక్ కలర్ ట్రెండీ స్టైల్ కాస్ట్యూమ్స్‌తో ఆకట్టుకున్నారు.. ఈ డ్రెస్‌లోని ఫొటో షూట్ ఫొటోలు వైరల్ అయ్యాయి..



# కుర్రాళ్ల గుండెల్లో హీట్

అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో 'కెరటం' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన ఛాన్సులు అందిపుచ్చుకుంది.. స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది..అందం, అభినయంతో కోట్లాది మంది అభిమానులకు చేరువైంది.. తెలుగులో ఆమె నటించిన చాలా చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. ఆపై ఇతర ఇండస్ట్రీలపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా బాలీవుడ్‌లో పలు చిత్రాలు చేసింది.. ఇదిలా ఉంటే ఆమె నిత్యం సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు టచ్‌లోనే ఉంటుందని సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు తన పర్సనల్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన పలు విషయాలను అభిమానులతో షేర్ చేసుకుంటుంది.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఫొటోను షేర్ చేసింది.. అందులో అదిరిపోయే ఔట్‌ఫిట్‌లో కన్పించి కుర్రాళ్ల గుండెల్లో హీటు పెంచేసింది.. వైట్ కలర్ సింగిల్ పీస్ ధరించి అందంగా కన్పించింది.. ఈఫొటోను చూసిన నెటిజన్లు స్పందిస్తున్నారు.. ' నీ అందం అదిరింది..' అంటూ కొందరు.. కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో అంతర్జాలంలో వైరలై కూర్చుంది.



న్యూ ఈవెంట్ పిక్: తాజాగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరోయిన్ శ్రీలీల

# 'ఫెమీనా మిస్ ఇండియా'గా రాజస్థాన్ బ్యూటీ


ప్రతిష్టాత్మక ఫెమీనా మిస్ ఇండియా 2023 కిరీటాన్ని ఈ ఏడాది రాజస్థాన్ బ్యూటీ దక్కించుకుంది. 59వ ఎడిషన్ తుది పోటీ మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని లంపక్ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరిగింది. మొత్తం 29 రాష్ట్రాలకు చెందిన అందగత్తెలు ఈ పోటీలో పాల్గొన్నారు. అందరినీ వెనక్కినెట్టి 19 ఏళ్ల రాజస్థాన్ బ్యూటీ నందినీ గుప్తా కిరీటాన్ని సొంతం చేసుకుంది.. పోటీలో ఎవరికి వారిదే పైచేయి అన్నట్టు సాగింది. అందచందాలతో మిరమిట్లు గొలిపారు ముద్దుగుమ్మలు. అంతిమంగా రాజస్థాన్ బ్యూటీకి కిరీటం దక్కింది.. అన్ని పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నందినీ గుప్తా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకుంది.. ఎంతో




అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో బాలీవుడ్ ప్రముఖ సెలబ్రిటీలు హాజరయ్యారు.. గత ఏడాది మిస్ ఇండియాగా ఎంపికైన సినీశెట్టి నందినీగుప్తాకు ఈఏడాది కిరీటాన్ని తొడిగింది.. కాగా ఢిల్లీకి చెందిన శ్రేయా పూర్జా, మణిపూర్‌కు చెందిన తౌనోజమ్ స్ట్రెలా లువాంగ్ వరుస స్థానాల్లో నిలిచారు. ఈ పోటీలకు ఎపి నుంచి గోమతి, తెలంగాణ నుంచి ఊర్మిలా చౌహాలు తుదివరకు పోటీ నిచ్చారు. కాగా నందినీ గుప్తా రాజస్థాన్‌లోని కోట ఆమె స్వస్థలం,. చిన్ననాటి నుంచి చదువులో యాక్టివ్‌గా ఉంటూ వచ్చింది. పెయింట్ పాల్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసింది. ప్రస్తుతం లాలా లజపతిరాయ్ కళాశాలలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చదువుతోంది..

# 'కేన్స్' ఫెస్టివల్‌లో సన్నీలియోన్ మూవీ

సన్నీలియోన్.. శృంగార తారగా కెరీర్‌ను స్టార్‌చేసిన బ్యూటీ.. ఆతర్వాత సినిమా హీరోయిన్‌గా ప్రమోట్ అయ్యిం ది.. బాలీవుడ్ మూవీస్ ఆమె కెరీర్‌ను మలుపుతిప్పాయి. బాలీ వుడ్ నుంచి సౌత్‌లో మరింత ఫేమస్ అయ్యింది.. తెలుగులో కొన్ని సినిమాలు కూడ చేసిం ది.. తాజాగా సన్నీలియోన్ నటించిన ఓ సినిమా ఇపుడు ఏకంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపికైంది.. అను రాగ్ కశ్యప్ దర్శకత్వంలో వహించిన 'కెన్నెడీ' లో ఆమె నటించింది. ఆందులో రాహుల్ భట్ కీలకపాత్రలో నటించారు.. ఈసినిమా కేన్స్‌కు ఎంపిక కావటంతో సన్నీలియోన్ ఆనందంతో ఉన్నారు.. ' ఇది నేను నమ్మలేకపోతున్నాను.. నా కెరీర్‌లో గర్వించే క్షణాల్లో ఇదొకటి అంటూ పేర్కొంది.. నేను ఎప్పటికీ మీ చార్లీగానే ఉంటాను అంటూ ఎమోషన్ అయ్యింది.. కెరీర్ పరంగా చూస్తే ఇపుడు సన్నీ బాలీవుడ్‌లో బిజీగాఉంది. అంతేకాదు తమిళ, మలయాళ చిత్రాల్లో నటిస్తోంది.



# వైల్డ్ అవతార్‌లో 'ఏజెంట్' లుక్



యంగ్ హీరో అఖిల్ అక్కినేని హీరోగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఏజెంట్'. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా బ్యానర్లపై రామ బ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నారు. సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి సరికొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఇందులో సిక్స్ ప్యాక్ బాడీతో, రెండు చేతుల్లోగొలుసులతో అఖిల్ కన్పిస్తున్నారు. ఈవైల్డ్ అవతార్ ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ఈనెల 18న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా టైంను రివీల్ చేవారు. కాకినాడలోని ఎంసి లారిన్ హైస్కూల్ గ్రౌండ్స్‌లోఈ వేడుక జరగనుంది. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి విదితమే .

# క్రిస్మస్ కానుకగా నాని 30 మూవీ

నాచురల్ స్టార్ నాని.. తాజాగా దసరా మూవీ హిట్‌తో మంచి ఊపు మీద ఉన్నారు. ఈచిత్రం సక్సెస్‌కొట్టినా ఏమాత్రం లేట్ చేయకుడా తన తదుపరి చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు. వైరా క్రియేషన్స్ బ్యానర్‌పై శౌర్యున్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది నాని 30వ చిత్రం.. ఈచిత్రానికి సంబంధించి రిలీజ్ డేట్‌ను మేకర్స్ లాక్ చేశారు. ఈచిత్రం డిసెంబర్‌లో రిలీజ్ ఫిక్స్‌చేశారు. డిసెంబర్ 21న నాని 30వ చిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. క్రిస్మస్ కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈచిత్రంలో నాని సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాలో నాని మరోసారి తండ్రి పాత్రలో కన్పించ నున్నారు. తెలుగు ప్రేక్షకులకు కొత్త కథలను అందిస్తూ తన మార్క్ నటనతోమెప్పిస్తున్న నాని రేంజ్ దసరా మూవీ హిట్ అయ్యాక మరింత పెరిగింది.. కాగా నాని 30వ చిత్రం మరో ప్రయోగాత్మక సినిమాగా రాబోతోందని తెలిసింది.. గోవాలో ప్రస్తుతం షూటిం గ్ జరుపుకుంటోంది.. ఈ చిత్రానికి సంబంధించి కథ, వివరాలను మేకర్స్ వెల్లడించనున్నారు..




# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా, బబ్లీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం '18 పేజెస్'. ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, అభిమానులను విశేషంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. బాక్సాఫీసు వద్ద డీసెంట్ పెర్ఫామెన్స్‌ను చూపించిన ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అవుతోంది. ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఏప్రిల్ 23న సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ప్రసారం కానుంది.. ఈచిత్రానికి పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించారు.. గోపీ సుందర్ సంగీతం అందించారు.. జిఎ2 పిక్చర్స్, సుకు మార్ రైటింగ్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందింది.




# ఇండో-ఆస్ట్రేలియన్ పాట విడుదల

రవి ఆనంద్ వెలుదండి అందమైన సాహిత్యం, సతీష్‌వర్మ వినూత్న దర్శకత్వంలో ఐసియుసి ద మూన్ పాటను చిత్రీకరించారు. పాట ప్రేమయొక్క అందం, దాని మంత్ర ముగ్ధమైన రాగం, హృదయ పూర్వక సాహిత్యంతో శృంగార సారాన్ని పట్టుకుని సున్నితత్వం, అనురాగ భావాలను కలగలిపి ఉంటుంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్మాన్ మాలిక్ మాట్లాడుతూ, ఈ మనోహరమైన మెలొడీ లో భాగమైనందుకు ఆనందంగా ఉందనానరు. మెల్బోర్న్ మామా మేకర్స్ ప్రతిభావం తమైన టీమ్‌కు అభినందలు అన్నారు.. కొత్తతరం ముందుకు రావాలని, హద్దులు దాటి మరిన్ని అందమైన ప్రాజెక్టులను రూపొందించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆర్మాన్ మాలిక్ చేతుల మీదుగా విడుదలైన ఈ పాట ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉనన సంగీతాభిమానుల హృద యాలను దోచు కుంటోంది.. అద్భుతమైన



# అతీక్ హత్యపై కాంగ్రెస్ పరోక్ష స్పందన

## చట్టాలకు లోబడే శిక్షించాలని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** నేరస్థులను కఠినంగా శిక్షించాల్సిందేనని..అయితే, అది చట్టానికి లోబడే జరగాలని కాంగ్రెస్ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం చట్టాన్ని అతిక్రమించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయ పడింది. రాజకీయ నేతగా ఎదిగిన ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్‌అహ్మద్(60), అతడి సోదరుడు అష్రాఫ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి 10 గంటల సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో కాల్చి చంపిన నేపథ్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఈ ప్రకటన విడుదల చేసింది.



అయితే, అతీక్ పేరుగానీ, కాల్పుల ఘటననుగానీ కాంగ్రెస్ పార్టీ నేరుగా ప్రస్తావించలేదు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలే అత్యుత్తమమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేశ్ అన్నారు. నేరానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాల్సిందేనని, అలాగే అలాంటి వారికి రక్షణ కల్పించేవారిని కూడా బాధ్యుల్ని చేయాల్సిందేనని రమేశ్ పేర్కొన్నారు. చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో చట్టం, న్యాయానికి సముచిత గౌరవం దక్కేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇదే అభిప్రాయాన్ని కాంగ్రెస్ మరో ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ కూడా ట్వీట్ చేశారు. అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రాఫ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి కాల్చి చంపారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఓ వైద్య కళాశాల వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. వైద్య పరీక్షల కోసం అతీక్,అష్రాఫ్‌లను తరలిస్తుండగా..మీడియా ప్రతినిధులు వారిని అనుసరిస్తూ ప్రశ్నలడిగారు. ఆ సమయంలోనే జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వారిపై తుపాకులతో అతి దగ్గరి నుంచి కాల్చారు. కాల్పుల దృశ్యాలు మీడియా కెమెరాల్లో రికార్డయ్యాయి. కాల్పులు జరిపిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అతీక్ సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేశారు.

# జవాబిచ్చే దాకా మోడీని ప్రశ్నిస్తూనే ఉంటా



## అనర్హతకు, జైలుకు బెదిరేవాడిని కాను

## కోలార్ కాంగ్రెస్ శ్రేణుల సభలో రాహుల్‌గాంధీ

**కోలార్, ఏప్రిల్ 16:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకుని ప్రశ్నలు సంధించడంలో భాగంగా తాజాగా ఆదివారం పారిశ్రామికవేత్త అదానితో ప్రధానికి ఉన్న బంధంపై మళ్లీ ప్రశ్నించారు. తనకు జవాబు ఇచ్చే వరకు ప్రధాని మోడీని ప్రశ్నిస్తూనే ఉంటానని ఆయన అన్నారు. పారి శ్రామికవేత్త గౌతం అదాని దేశంలోని అవినీతికి ఓ చిహ్నం అన్నారు. ఎన్నికల సమయంలో నాలుగేళ్ల క్రితం రాహుల్‌గాంధీ చేసిన 'మోడీ మరియు దొంగలు' వ్యాఖ్యలు లోక్‌సభలో ఆయన ఎంపి సభ్యత్వంపై వేటు పడటమే కాకుండా జైలు శిక్షకు దారితీసిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో తాను మాట్లాడడం, ప్రశ్నలు లేవనెత్తడం బిజెపి సభ్యుల కు రుచించలేదు. పారిశ్రామికవేత్త అదానీపై తాను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నిస్తానని వారు భయకంపితులయ్యారు. అందునే తనను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిని చేశారు. అలా చేస్తే తాను మౌనంగా ఉంటానని, భయపడతానని వారు తలపోశారు. అది ఎన్నటికీ జరగదు. తాను ఎవరికి భయపడే ప్రసక్తే లేదు. పైగా తాను ప్రధాని మోడీని ప్రశ్నిస్తూనే ఉంటానని కోలార్‌లో కాంగ్రెస్ శ్రేణుల మహాసభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ప్రధాని నుంచి తనకు సమాధానాలు వచ్చే దాకా తాను ఆయనను ప్రశ్నిస్తూనే ఉంటానని, అంతవరకు ఆగేదే లేదని ఆయన అన్నారు. తనను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిని చేసినా, జైలుకు పంపినా తనకు ఎటువంటి ప్రభావం పడదని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ఎంపిగా అనర్హుడిని చేయడాన్ని వ్యతిరేకిస్తూ, అలాగే ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చి బెంగళూరుకు 80 కి.మీ. దూరంలోని కోలార్‌లో నిర్వహించిన జై భారత్ సత్యాగ్రహాలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. వచ్చే నెల 10న కర్ణాటక అసెంబ్లీకి జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కార్యక్రమాల్లో ఈ కార్యక్రమం మొదటిది. ఈ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. పారిశ్రామికవేత్త గౌతంఅదానీతో ప్రధానికి ఉన్న సంబంధం ఏమిటని తాను పార్లమెంట్‌లో ప్రశ్నించానని అన్నారు. దాంతో మొదట తన గొంతు నొక్కే క్రమంలో భాగంగా మైక్‌ను కట్ చేశారు. ఆ తర్వాత తనపై బిజెపి మంత్రులు తనపై ఉన్నవి, లేనివి అబద్ధాలు చెప్పారు. పార్లమెంట్‌లో సభ్యుడిగా తనకున్న హక్కుతో సమాధానం కావాలని కోరగా లోక్‌సభ స్పీకర్ తనకు అనుమతి ఇవ్వలేదన్నారు. అసలు వాళ్లు తనను పార్లమెంట్‌లో మాట్లాడనీయొద్దను కున్నారు. అందులో భాగంగానే తనను సభ్యుడిగా అనర్హుడిని చేశారని రాహుల్‌గాంధీ అన్నారు. సాధారణంగానైతే పార్లమెంట్ సభాకార్యకాలాపాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటాయి, లేదా అడ్డుపడతాయి. కానీ చరిత్రలో మొదటిసారి అధికార పార్టీ సభ్యులే పార్లమెంట్‌ను స్తంభింపచేశారు. 2019 ఏప్రిల్ 13న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమయ్యాయి. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా కోలార్ జిల్లాలోని కోలార్ గోల్డ్‌ఫీల్డ్స్‌లో నిర్వహించిన ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. 2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వ పాలన అంతా అవినీతిమయం అయిందన్నారు. అలాగే దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఎందుకు ఉందన్నారు. అందులో భాగంగా రాహుల్‌గాంధీ ఉదాహరణగా లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అంటూ చెప్పుకొచ్చారు. కోలార్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు గెలిచిన మాజీ కేంద్రమంత్రి కె.హెచ్.మునియప్ప కోసం అప్పటి లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రచారం చేశారు. అయితే చివరకు బిజెపి అభ్యర్థి ఎస్.మునిస్వామి చేతిలో ఓటమిపాలయ్యారు. కర్ణాటకలోని మొత్తం 28 ఎంపి స్థానాల్లో 25 చోట్ల బిజెపి అభ్యర్థులే గెలిచారు. సూరత్ కోర్టులో దాఖలైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీ దోషిగా నిరూపణ అయి రెండేళ్ల జైలుశిక్ష పడింది. దాని పర్యవసానంగా పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యుడిగా అనర్హుడయ్యారు. సూరత్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పూర్ణేశ్‌మోడీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. అయితే తమ తీర్పుపై రాహుల్‌గాంధీ పైకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు శిక్షను 30 రోజుల పాటు సస్పెండ్ చేసింది. తన ప్రకటనల ద్వారా ఒబిసిలను అవమానపరిచారన్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ స్పందించారు. 2011లో నిర్వహించిన కుల గణనపై వివరాలన్నీ వెల్లడించాల్సిందిగా ఆయన ప్రధాని మోడీని సవాల్ చేశారు. తద్వారా దేశంలోని అన్ని సమాజాల వారు అభివృద్ధిలో భాగమవుతాయన్నారు.

అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ.. పబ్లిక్ రంగాలను కాపాడుకోవడంలో భాగంగా పారి శ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ప్రశ్నలు సంధించినందుకే సదరు వ్యక్తులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కావడం, ఆ తర్వాత జరిగిన పరిణామ క్రమంలోనే కోర్టు రాహుల్‌గాంధీని దోషిగా తేల్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సుర్జేవాలా, కె.సి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నదిలోకి పడిపోయిన ట్రాక్టర్ ట్రాలీ

## 13మంది మృతి, 22 మందికి గాయాలు

**లఖ్నో, ఏప్రిల్ 16:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 30మందికిపైగా భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి వంతెన మీది నుంచి గర్రా నదిలోకి పడిపోయింది. ఈ ఘటన తీహార్ గ్రామ సమీపంలోని బిర్సింగ్‌పూర్ వద్ద జరిగింది. ఈ ఘటనలో 13మంది చనిపోగా, మరో 22మంది గాయపడ్డారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. బాధితులంతా అజ్మత్‌పూర్ ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. గాయపడినవారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా గర్రా నదిలో పవిత్ర జలాల సేకరణ కోసం వెళ్లగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

# బిజెపికి మాజీ సిఎం శెట్టర్ రాజీనామా

## మా పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ ఆహ్వానం

**బెంగళూర్, ఏప్రిల్ 16:** కర్నాటకలో బిజెపికి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ రాష్ట్ర మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. ఆదివారం మధ్యాహ్నం శిరసి పట్టణానికి చేరుకున్న శెట్టర్..స్పీకర్ విశ్వేశ్వర్‌హెగ్డేకాగేరికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో శెట్టర్‌ను తమ పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ ఆహ్వానించింది. తాజా ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో బిజెపిపై శెట్టర్ ఆగ్రహంతో ఉన్నారు. పార్టీ అధిష్ఠానం తనను కరివేపాకులా వాడుకున్నదని మండిపడ్డారు.



తనకు టికెట్ నిరాకరించినందున ఇప్పుడు జరిగే ఎన్నికల్లో బిజెపి 20 నుంచి 25 సీట్లు కోల్పోతుందని ఆయన హెచ్చరించారు. శెట్టర్ రాజీనామాపై స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్..పార్టీ నిర్ణయం వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన శెట్టర్..ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈసారి ఎన్నికల్లోనూ ఎలాగైనా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఎంతో నిజాయితీగల నాయకుడిగా పేరున్న శెట్టర్ తమ పార్టీలో చేరుతానంటే ఆహ్వానిస్తామన్నారు.



# పాక్‌లో రూ.282కు చేరిన పెట్రోల్ ధర

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో మరోసారి పెట్రోల్ ధర పెరిగింది. ఒకేసారి లీటర్‌కు రూ.10 పెంచడంతో తాజా ధర రూ.282కు చేరుకుంది. శనివారం రాత్రి పాక్ ఆర్థికమంత్రి ఇషాఖ్‌దార్ ధరల పెరుగుదలపై ప్రకటన చేశారు. డీజిల్, లైట్ డీజిల్ ధరల్ని మాత్రం యథాతథంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వాటి ధరలు వరుసగా రూ.293, రూ.174.68గా ఉన్నాయి. కిరోసిన్ ధర కూడా రూ.5.78 పెరగడంతో తాజా ధర రూ.186.07కు చేరుకుంది. పెరిగిన ధరలు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి అమలులోకి వస్తాయని పాక్ ఆర్థికమంత్రి తెలిపారు. అదుపు తప్పిన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో పాక్ ప్రభుత్వం విఫలమవడంతో నిత్యావసరాల ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. దానికి తోడు చమురు ఉత్పత్తి దేశాలు ఇటీవల ధరలు పెంచేందుకు నిర్ణయించడంతో పెట్రోల్ ధరను మరింత పెంచారు.

# అతిక్ హంతకులు ముగ్గురూ యువకులే!

## ఇద్దరిపై కొనసాగుతున్న హిస్టరీ షీట్లు

**లక్నో, ఏప్రిల్ 16:** గ్యాంగ్‌స్టర్‌నుంచి రాజకీయ నేతగా ఎదిగిన ఆతిక్ అహ్మద్ ఆయన సోదరుడు అష్రాఫ్‌ను హత్యచేసిన ముగ్గురు హంతకులు జర్నలిస్టుల ముసుగులో వచ్చారు. మీడియా ఆతిక్‌ను ఇంటర్వ్యూచేస్తున్న సమయంలోనే చాకచక్యంగా వారు మధ్యలోంచి దూసుకుని వచ్చి ఇద్దరిపైనా కాల్పులుజరపడంతో అక్కడికక్కడే చనిపోయారు. జర్నలిస్టులు, విడియోమెన్ తరహాలోనే విడియోకెమేరాలు, మైకు, మీడియా గుర్తింపు కార్డులతో వచ్చారు.



అడిజి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రాథమిక ఇంటరాగేషన్‌లో తుర్కియేలో తయారయిన పిస్టోళ్లను వారు వినియోగించారు. పాయింట్ బ్లాంక్‌రేంజిలో గురిపెట్టి మరీ నిందితులపై కాల్పులుజరిపారు. హమీర్‌పూర్‌కు చెందిన 23 ఏళ్ల సన్నీ, బండాకు చెందిన 22 ఏళ్ల లవ్లేష్ తివారి, కష్‌గంజ్‌ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల మౌర్యలుగా వీరిని గుర్తించారు.అయితే వీరి కుటుంబాలతో కూడా వీరికి సత్సంబంధాలు లేవు. డ్రగ్స్‌కు అలవాటుపడి విచ్చలవిడిజీవితాలకు బానిసలయినట్లు తేలింది. ఈ ముగ్గురిలో సన్ని నేరాలే ప్రవృత్తిగా ఎంచుకున్నాడు. హిస్టరీషీట్‌కూడా ఉంది. 14 క్రిమినల్‌కేసులు ఆతనిపై ఉన్నాయి. హత్య, దోపిడీ, డ్రగ్స్ సరఫరా, హత్యాయత్నం కేసులున్నాయి. తివారి కూడా అక్రమ మద్యం విక్రమం, అందరిపైనా చేయిచేసుకుని దాడులుచేయడం,మహిళలను వేధించడం వంటికేసులున్నాయి. బండాలోని బెబెరు, బండా సిటీ పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయి. ఐటి చట్టం పరిధిలోకూడా ఆతనిపై కేసులున్నాయి. ఇక 18 ఏళ్ల మౌర్య నేరచరిత్రపైనా ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మూడు పిస్టోళ్లు, స్వాధీనంచేసున్నారు. వాటిలో ఎ30 పిస్టల్ తుర్కియేలో తయారయింది. 9ఎంఎం గిర్సన్ పిస్టల్, 9ఎంఎం జిగానా పిస్టల్ లు కూడా వారినుంచి తీసుకున్నారు. ఇవికూడా తుర్కియేలో తయారయనివే. షాగంజ్‌పోలీస్‌స్టేషన్‌లో వీరిపై కేసులునమోదయ్యాయి. మొత్తం నివేదికను జాతీయ మానవహక్కుల కమిషన్‌కు, రాష్ట్ర మానవహక్కుల సంస్థకు పంపించారు. ఆతిక్ అహ్మద్ గతంలోనే తాను ఎప్పుడో పోలీసుల ఎన్‌కౌంటర్‌కు బలవుతానని, పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసి తనను రోడ్డుపక్కపడేస్తారని చెప్పాడు. అనుకున్నట్లుగానే పోలీస్ భద్రతా వలయం మధ్యనే ఆతిక్ సోదరులు హత్యకు గురయ్యారు. దివంగత ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ నేతృత్వంలోనే మొట్టమొదటిసారి ఫుల్‌పూర్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి ఎన్నికల్లో గెలిచారు. ఇదే నియోజకవర్గంనుంచి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జవహర్‌లాల్‌నెహ్రూ మొదటిసారి పోటీచేసిన నియోజకవర్గంగా చెపుతారు.

అయితే ఆతర్వాత ఈ నియోజకవర్గంనుంచి పలువురు కీలకనేతలు పోటీచేసారు. ఆ మహనీయుడు పోటీచేసిన నియోజకవర్గంలో అత్యంత కరుడుకట్టిన నేరచరిత్ర ఉన్న ఆతిక్ అహ్మద్‌పోటీచేయడంపైనా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఐదుసార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి ఎస్‌పి ఎంపిగాను ఎన్నికయ్యారు. మరోసారి అప్నాదళ్ ఎస్ ఎంపిగా ఉన్నారు.

మూడుసార్లు అలహాబాద్ వెస్ట్ స్థానంనుంచి స్వతంత్రునిగా గెలిచారు. అంతేకాకుండా ఆతిక్ అహ్మద్ తనను నైనిజైలులో ఉంచడంపైనా గర్వంగా చెప్పుకుంటాడు. అదే జైలులో స్వాతంత్ర్య సంగ్రామాలో పండిన్‌నెహ్రూను కూడా నిర్బంధించారని తరచూ చెపుతుండేవాడని సమాచారం.

# దుబాయ్‌లో అగ్నిప్రమాదం

## నలుగురు భారతీయులు సహా 16మంది మృతి

**దుబాయ్, ఏప్రిల్ 16:** దుబాయ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు భారతీయులుసహా 16మంది చనిపోయారు. దుబాయ్‌లోని అల్‌రాస్ ప్రాంతంలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. ఐదంతస్థుల భవనంలోని నాలుగో అంతస్థులో నిర్వహిస్తున్న సూపర్ మార్కెట్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 16మంది మృతి చెందగా, 9మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు కేరళకు చెందిన దంపతులున్నారు. మలప్పురంలోని వంగెరకు చెందిన రిజేశ్(38), ఆయన భార్య జెషీ(32) ఈ ప్రమాదంలో చనిపోయారు. తమిళనాడుకు చెందిన అబ్దుల్ ఖాదర్, సలియాకుండ్ అనే మరో ఇద్దరు భారతీయులు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లోని మిగతావారు పాకిస్థాన్, నైజీరియా, సూడాన్‌కు చెందినవారని స్థానిక అధికారులు తెలిపారు.

# రోజురోజుకూ పెరుగుతున్న వైరస్ ఉధృతి

## ప్రపంచదేశాల్లో 68.52 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 16:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి క్రమేపీ పెరుగుతూ పోతోంది.మాయదారి మహమ్మారి మళ్లీ కబళించడం ప్రారంభించిందని చిన్నచిన్నదేశాలు తల్లడిల్లిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.56 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,538 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 65.83 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.04 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లోమొత్తం 24.83 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.34 లక్షలమంది చని పోయారు. మరో 6412 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.59 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,539 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,67,046 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా



బాధితులుంటే వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,74,304 మందిపరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,940 మంది చనిపోయారు. రికవరీలు 1.39 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1,56,703 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆ దేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# జర్నలిస్టులుగా వచ్చి అతిక్ సోదరుల హత్య

### సంచలనంకోసమే చేశామని ఒప్పుకోలు

### ఇంటరాగేషన్‌లో ముగ్గురు హంతకుల నుంచి సమాచారం

### యుపి మొత్తం రెడ్ అలర్ట్...సిఎం అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష

### హత్యపై విచారణకు న్యాయవిచారణకమిటీ

**లక్నో, ఏప్రిల్ 16:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడి హత్యపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విచారణకమిషన్ నియమించింది. ఆతిక్ అహ్మద్‌తోపాటు ఆతని సోదరుడు ఖలీద్ అజీమ్ అలియాస్ అష్రాఫ్‌లను పోలీస్ కస్టడీలో ఉండగానే ఆసుపత్రి ఆవరణలో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి సమగ్ర న్యాయవిచారణకు యుపి ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి అరవింద్‌కుమార్‌త్రిపాఠి, రిటైర్డ్ జడ్జి బ్రిజేష్‌కుమార్‌సోని, మాజీ డిజిపి సుభేష్‌కుమార్‌సింగ్‌లు సభ్యులుగా ప్రత్యేక విచారణ కమిటీని నియమించింది. కమిషన్ తన విచారణ నివేదికను రెండునెలల్లోపు అందచేయాలని సూచించింది. రాష్ట్ర హోంశాఖ ఇందుకు సంబంధించి కమిషన్ ఆఫ్ ఇంక్వయిరీ చట్టం 1952 పరిధిలో ఈకమిషన్‌ను నియమించినట్లు తెలిపింది. ముందురోజు రాత్రే ప్రయాగరాజ్‌లో ఆసుపత్రికి తీసుకువచ్చిన ఆతిక్ అహ్మద్, అష్రాఫ్‌లను ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపేసారు. 60 ఏళ్ల ఆతిక్ అహ్మద్,ఆతడి సోదరుడిని పాయింట్ బ్లాంక్‌రేంజ్‌లో కాల్చిచంపారు ఈ ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టులుగా పేర్కొంటూ మీడియా ఆతిక్‌ను ఇంటర్వ్యూచేస్తున్న సమయంలో వారిని తోసుకుని ముందుకువచ్చి కాల్చివేసారు. ప్రయాగరాజ్ జైలులోనే ఆతిక్ సోదరులిద్దరూ ఉన్నారు. వారిచేతికి బేడీలు వేసిఉన్న సమయంలో పలు టివిఛానళ్ల కెమేరా క్రూ ఉన్న తరుణంలోనే రాత్రి పది గంటల సమయంలో ఇరువురినీ కాల్చిచంపారు. సంఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముగ్గురుసభ్యుల న్యాయవిచారణకమిటీని నియమించినట్లు శాంతిభద్రతల విభాగం ప్రత్యేక డిజి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. స్పాట్‌లోనే ముగ్గురు హంతకులను అరెస్టుచేసారు. ప్రయాగరాజ్‌లో ఈసంఘటన తర్వాత సిఎం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను నిషేధాజ్ఞలు విధించినట్లు సమాచారశాఖ డైరెక్టర్ షిశిర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ రమిత్‌శర్మ మాట్లాడుతూ ముగ్గురు హంతకులను అరెస్టుచేసామని, మీడియా వ్యక్తుల గ్రూపులో చేరి అహ్మద్, అష్రాఫ్‌లనుంచి విడియోబైట్స్ తీసుకుంటున్నట్లు నటించారన్నారు. ఆతిక్ అహ్మద్, ఆష్రాఫలకు వైద్యపరీక్షలు అవసరమయినందున వారిని ఆసుపత్రికితీసుకువచ్చామన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టుల్లా వచ్చారు. మీడియా ముసుగులో గ్రూపును దాటుకుంటూ వచ్చి కాల్పులుజరిపారు. ఈ దాడిలో ఇద్దరుసోదరులు అక్కడికక్కడే చనిపోయారు. ప్రస్తుతం హంతకులను ఇంటరాగేట్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో కానిస్టేబుల్ మాన్‌సింగ్‌కు గాయాలయ్యాయని, ఒకపాత్రికేయుడికిసైతం గాయాలయ్యాయి. కాల్పులు జరిగిన తర్వాత జరిగిన తొక్కిసలాటలో వీరికి గాయాలయ్యాయి. ఇదిలా ఉంటే ఇంటరాగేషన్‌లో వారు సంచలనం చేయాలనే ఈ హత్యచేసినట్లు తెలిపినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఆతిక్ కుటుంబంలో ఇపుడు భార్యకూడా పరారీలో ఉంది. ఆమె విషయమై పోలీసులు కూడా దర్యాప్తు జరుపుతున్నారు. ఆమె ఆచూకీ కోసం ముమ్మరగాలింపు చేస్తున్నట్లుఉన్నతాధికారులు వెల్లడించారు.

# సూడాన్‌లో సాయుధ బలగాల మధ్య ఘర్షణలు

## ఓ భారతీయుడుసహా 56 మంది మృతి



**ఖార్తూమ్, ఏప్రిల్ 16:** ఆఫ్రికాలోని సూడాన్.. సైన్యం, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతోంది. రాజధాని ఖార్తూమ్‌లోనూ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. పలుచోట్ల కాల్పులు, బాంబు పేలుళ్ల ఘటనలు జరిగాయి. పరస్పర దాడుల్లో ఇప్పటివరకు 56మంది మృతి చెందగా, వందలమంది గాయపడ్డారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారని అక్కడి భారత రాయబార కార్యాలయం తెలిపింది. సూడాన్‌లోని దాల్ గ్రూప్ అనే ఓ కంపెనీలో పని చేస్తున్న భారతీయుడు ఆల్బర్ట్ ఆగస్టీన్(48) బుల్లెట్ గాయాలతో మరణించినట్లు పేర్కొంది. మృతుడిది కేరళలోని కన్నూర్ అని తెలిపింది. మృతదేహం తరలింపు విషయంలో కుటుంబసభ్యులు, అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని భారత ఎంబసీ పేర్కొంది. పారామిలిటరీ విభాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఫ్)ను రెగ్యులర్ సైన్యంలో విలీనం చేయడానికి రూపొందించిన ప్రతిపాదనపై ఆర్మీ..పారామిలిటరీ మధ్య విభేదాలే తాజా ఘర్షణలకు కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ఈ అంశంలో సైన్యాధినేత అబ్దెల్‌ఫతా అల్ బుర్హాన్‌కూ..పారా మిలిటరీ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డగాలో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు ఘర్షణలకు కారణమైనట్లు భావిస్తున్నారు. శని వారం మొదలైన ఈ ఘర్షణలు ఆదివారం తీవ్రరూపం దాల్చాయి. ఖార్తూమ్‌లోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఘర్షణల నేపథ్యంలో ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, అప్రమత్తంగా ఉండాలని సూడాన్‌లోని భారతీయులకు భారత దౌత్య కార్యాలయం సూచించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,089, మృతులు 19 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,48,18,115

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,ఏప్రిల్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,089కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,18,115కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,29,459మంది కోలుకోగా 57,542మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,114కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,55,189కి చేరారు.

# విద్యార్థులతో లైంగిక చర్యలు

## ఆరుగురు మహిళా టీచర్ల అరెస్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** విద్యార్థులతో లైంగిక చర్యలకు పాల్పడిన ఆరుగురు మహిళా టీచర్లను అరెస్ట్ చేసిన ఉదంతం అమెరికాలో జరిగింది. రెండు రోజుల వ్యవధిలోనే వీరి అరెస్టులు వేర్వేరు చోట్ల జరిగాయి. వీరిపై అత్యాచారం కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు...కాలిఫోర్నియాకు చెందిన ఎలెన్‌షెల్(38) స్థానిక పాఠశాలలోని 16 యేళ్ల వయసున్న ఇద్దరు యువకులతో పలుమార్లు లైంగిక చర్యలకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి గరార్డ్ కౌంటీ కోర్టు ముందు హాజరుపరిచారు. ఆమెపై థర్డ్ డిగ్రీ అత్యాచారం కింద కేసు నమోదు కావడం గమనార్హం. ఆర్కాన్సస్ రాష్ట్రానికి చెందిన హెథర్ హారే(32) అనే మహిళా టీచర్‌పైనా లైంగిక దాడికి సంబంధించిన కేసు నమోదైంది. టీనేజ్ విద్యార్థితో లైంగిక సంబంధం కొనసాగిస్తున్నట్లు ఆమెపై ఆరోపణలొచ్చాయి. ఒక్లహోమాకు చెందిన ఎమిలీ హాన్‌కాక్(26) అనే టీచర్ కూడా ఓ విద్యార్థితో లైంగిక సంబంధం కొనసాగిస్తుందన్న ఆరోపణలతో ఆమెను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. లింకన్‌కౌంటీలోని ఓ పాఠశాలలో ఒప్పంద అధ్యాపకురాలుగా పని చేస్తున్న ఎమ్మాడిలానే..అదే పాఠశాలలో 15 యేళ్ల విద్యార్థితో సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలొచ్చాయి. ఆ విద్యార్థితో స్నాప్‌చాట్‌లోనూ ఆమె సంభాషించినట్లు రికార్డయింది. అయోవా రాష్ట్రంలోని డెస్ మొయిన్స్‌లోని ఓ హైస్కూల్‌లో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేసే క్రిస్టెన్ గ్యాంట్..అదే పాఠశాలకు చెందిన టీనేజీ విద్యార్థితో లైంగిక చర్యలకు పాల్పడిన దృశ్యాలు సిసిటివిల్లోనూ రికార్డయ్యాయని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. వర్జీనియాలోని ఓ హైస్కూల్‌లో ఓ మహిళా టీచర్(33) ఓ విద్యార్థితో కొన్ని నెలలుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్న విషయం వెలుగు చూడటంతో ఆమెపై కేసు నమోదైంది. వీరితోపాటు పెన్సిల్వేనియాకు చెందిన జావెలిన్ కోచ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# నొప్పి సతాయించినా సెంచరీసాధించిన అయ్యర్!

**ముంబయి:** వాంఖడే స్టేడియం వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ సెంచరీతో చెలరేగిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా రెండో ఓవర్‌లోనే జగదీషన్ వికెట్ నష్టపోయింది. దీనితోమూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన వెంకటేశ్ అర్జున్ టెండూల్కర్‌బైలింగ్‌లో ఓఫోర్, సిక్స్ కొట్టి ఊపుమీద కనిపించాడు. కామెరాన్‌గ్రీన్‌వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో సిక్స్ కొట్టిన వెంకటేశ్ మరుసటి బంతికి స్కూప్‌షాటే ఆడే ప్రయత్నంచేయగా బంతి మోకాలిపైభాగంలో బలంగా తాకింది. దీనితో ఈ బ్యాటర్ నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియో మైదానంలోకి వచ్చి పరీక్షలుచేసాడు. నొప్పి ఎక్కువగా ఉన్నప్పటికీ వెంకటేశ్ మైదానాన్ని వీడలేదు. పెయిన్ కిల్లర్స్‌తీసుకుని బ్యాటింగ్‌కొనసాగించాడు. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నప్పటికీ అయ్యర్ మరో ఎండ్‌లో దూకుడుగా చెలరేగాడు. ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో ఫోర్‌కొట్టి 24 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసిన అయ్యర్ శార్దూల్‌ఠాకూర్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం ఇచ్చాడు. 49 బంతుల్లోనే సెంచరీచేసిన అయ్యర్ మెరిడిత్‌వేసిన 18.2 ఓవర్‌లో రివర్స్‌షాట్ ఆడబోయి జాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆరుఫోర్లు, తొమ్మిది సిక్స్‌లు బాదిన అయ్యర్ 51 బంతుల్లో 104 పరుగులుచేసాడు. దీనితో ఐదుమ్యాచ్‌ల్లో 234 పరుగులుచేసి వెంకటేశ్ అయ్యరు ఒక్కపరుగు తేడాతో శిఖర్‌ధావన్‌నుంచి ఆరెంజ్‌క్యాప్‌ను లాగేసుకున్నాడు. సన్‌రైజర్స్‌నుంచి హ్యారీబ్రూక్ ఈసీజన్‌లో తొలిసెంచరీ నమోదుచేయగా రెండోశతకం అయ్యర్‌చేసాడు. వెంకటేశ్ రాణించడంవల్లనే కోల్‌కత్తా 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది.



# ఎట్టకేలకు అర్జున్‌టెండూల్కర్‌కు ముంబయి ఇండియన్స్ ఛాన్స్



**ముంబయి:** ఐపిఎల్‌లో సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్‌కు ఎట్టకేలకు ముంబయి ఇండియన్స్ మొదటి ఛాన్స్ ఇచ్చింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో ఆదివారం వాఖండేలో జరిగిన మ్యాచ్‌కి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ కడుపునొప్పికారణంగా దూరం అయ్యాడు. దాంతో ఆతని స్థానంలో అర్జున్‌టెండూల్కర్ ముంబయి టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఎడమచేతివాటం ఫాస్ట్ బౌలర్ అయిన 23 ఏళ్ల అర్జున్ టెండూల్కర్ లోయర్ ఆర్డర్‌లో హిట్టింగ్‌కూడా చేయగలడు. అయితే 2021నుంచి ముంబయి ఇండియన్స్‌తోనే ఉన్నా ఆడే ఛాన్స్ మాత్రం రాలేదు. ఐపిఎల్ 2021 సీజన్ వేలానికి రూ.20 లక్షల కనీసధరతో వచ్చిన టెండూల్కర్‌ని ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. తర్వాత 2022లో వేలానికి వదిలేసినా మళ్లీ 30 లక్షల ధరకి కొనుగోలుచేసింది. అర్జున్‌కోసం ఈ ఏడాది ఢిల్లీ క్యాపిటల్స్ కూడా బిడ్‌వేసింది. కానీ ముంబయి వదల్లేదు. 2021, 2022 సీజన్లలో ముంబయి ఇండియన్స్‌తోనే ఉన్నా రిజర్వు బెంచ్‌కే పరిమితంచేసింది,సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా కూడా రాలేదు. ఈసీజన్‌లో మాత్రంముంబయి టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్‌బుమ్రా గాయంతో దూరం అయ్యాడు. జోఫ్రా ఆర్చర్‌కూడా గాయంతో మ్యాచ్‌లు ఆడలేనిస్థితిలో ఉన్నాడు. దీనితో అర్జున్‌కు ఛాన్స్ వచ్చింది. దేశాళి క్రికెట్‌లో ముంబయి జట్టుకూడా కొన్నేళ్లపాటు అర్జున్‌ని పక్కనపెట్టింది. దాంతో గత ఏడాది రంజీట్రోఫి ముంగిట ముంబయి జట్టుని వీడి గోవా టీమ్‌కి వెళ్లిన అరుజన్ టెండూల్కర్ ఏడు రంజీమ్యాచ్‌లు ఆడి 12 వికెట్లుతీసాడు. సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడి పది వికెట్లు తీసాడు. అర్జున్‌ఖాతాలో ఒక ఫస్ట్‌క్లాస్‌సెంచరీకూడా ఉంది.




## కెకెఆర్‌పై సునాయాసంగా గెలిచిన

# ముంబయి ఇండియన్స్

### ఐదు వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఓటమి

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో 22వ మ్యాచ్‌గా ఆదివారం ముంబయి ఇండియన్స్, కెకెఆర్ జట్లమధ్య జరిగిన పోటీలో ముంబయి ఇండియన్స్ ఐదు వికెట్ల తేడాతో 14 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యంఛేదించి విజయం సాధించింది. తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయినా తర్వాత పుంజుకుని వరుసగా రెండోమ్యాచ్‌లోకూడా విజయాన్ని అందుకునంది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాంఖడే వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 186 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఇండియన్స్ 14 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. కోల్‌కత్తా టీమ్‌లో వెంకటేష్ అయ్యర్ 104 పరుగులుచేసి ఆసాధారణ సెంచరీచేసినా ఆజట్టుకు చేదు అనుభవం ఎదురయింది. సీజన్‌లో ఐదో మ్యాచ్ ఆడిన కోల్‌కత్తాకి ఇది మూడో ఓటమి. మరోవైపు ముంబయికి రెండో గెలుపు. 186 పరుగులఛేదనలో ముంబయి టీమ్‌కి ఇషాన్‌కిషన్ 58 పరుగులుచేసాడు. 25 బంతుల్లో ఐదుఫోర్లు, ఐదు సిక్స్‌లు బాదేశాడు.పవర్‌ప్లేలోనే భారీ సిక్సర్‌లు బాదిన ఈ ఓపెనర్‌కి రోహిత్‌శర్మ నుంచి మంచి సహకారం లభించింది. రోహిత్ 13 బంతుల్లో 20 పరుగులేచేసినా ఇషాన్‌జోరుతో తొలతి వికెట్‌కి 4.5 ఓవర్లలోనే ముంబయికి 65 పరుగుల భాగస్వామ్యం లభించింది. అనంతరం వచ్చిన కెప్టెన్‌సూర్యకుమార్‌యాదవ్ 43 పరుగులుచేసాడు. 25 బంతుల్లో నాలుగుఫోర్లు, మూడు సిక్స్‌లు సాధించాడు. తిలక్‌వర్మ 30 పరుగులుసాధించాడు. చివరిలో టిమ్‌డేవిడ్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా 17.4 ఓవర్లలోనే ఐదు వికెట్ల నష్టానికి 186 పరుగులతో పూర్తిచేసేసాడు. మ్యాచ్‌లో అంతకుముందు వెంకటేశ్ అయ్యరో 51 బంతుల్లో 104 పరుగులుచేసి అర్ధసెంచరీ బాదాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్‌టీమ్ ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేసింది. టీమ్‌లో అయ్యర్‌మినహా ఇతరులు చెప్పుకోదగిన స్కోరుచేయలేకపోయారు. కెప్టెన్ నితీష్‌రాణా ఐదు, శార్దూల్‌ఠాకూర్ 13, రింకూసింగ్ 18, ఆండ్రీ రస్సెల్ 21 నాటౌట్‌గా ఉండి నిరాశపరిచారు. ముంబయి బౌలర్లలో హృతిక్ రెండు వికెట్లు తీసాడు.

# గంగూలీకి షేక్‌హ్యాండ్ ఇవ్వని కింగ్‌కోహ్లి




**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ ఛైర్మన్ సౌరభ్ గంగూలీ, ఆర్సీబీ విరాట్‌కోహ్లీలమధ్య విబేదాలున్నాయన్న ప్రచారం ఇటీవలి కాలంలో కొన్ని బలమైన ఆధారాలు చూపించింది. కోహ్లీని కెప్టెన్సీ నుంచి తప్పించింది గంగూలీయేనని స్టార్‌క్రికెటర్‌ఫ్యాన్స్ ఇప్పటికీ విమర్శలుచేస్తారు. ఆర్సీబీ ఢిల్లీకేపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌సందర్భంగా ఢిల్లీకేపిటల్స్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీకి షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కోహ్లీనిరాకరించాడు. మ్యాచ్ అనంతరం ఇరుజట్లకు చెందిన ఆటగాల్లు, సపోర్టింగ్ సిబ్బంది ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారు. దాదా కోహ్లీలు షేక్ హ్యాండ్ ఇచ్చుకోకుండాఉన్న విడియో ఇపువు నెట్టింట వైరల్ అవుతోంది. ఢిల్లీ బ్యాటింగ్ సమయంలో క్యాచ్ అందుకున్న కోహ్లీ గంగూలీవైపు తీక్షణంగాచూడటం కూడా కనిపించింది. 2021లో దక్షిణాఫ్రికా పర్యటనకుముందు కోహ్లీని టీమిండియా వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించిన బిసిసిఐ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ పగ్గాలుఇచ్చింది. దీనితో నొచ్చుకున్న కోహ్లీ టి20 కెప్టెన్సీ నుంచి కూడా వైదొలిగాడు. కెప్టెన్సీ మార్పుపై కోహ్లీకి చెప్పామన్నాడు. మీడియా సమావేశం నిర్వహించి కోహ్లీ తనకు కొద్దిగంటలముందే ఫోన్‌చేసి కెప్టెన్సీ నుంచి తప్పిస్తున్నట్లు చెప్పారన్నాడు. తాను టి20 కెప్టెన్సీ నుంచి తప్పుకుంటాననే స్పందించారని, దక్షిణాఫ్రికా సిరీస్‌తర్వాత కోహ్లీ అనుకున్నట్లుగానే కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు.

# ఒక్క క్యాచ్‌కోసం ముగ్గురు ఫీల్డర్ల తవాతవా



**అమ్మదాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్లఓ భాగంగారాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ బౌల్ట్‌వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని సాహా భారీ షాట్‌కుయత్నించగా బంతి బ్యాట్ ఎడ్జ్‌కు తాకి గాల్లోకి లేచింది. అయితే క్యాచ్ అందుకోడం కోసం అంటు సంజూశాంసన్, ఇటు హెట్‌మైర్; మధ్యలో జురెల్‌లు దూసుకొచ్చారు. ఒకరితో ఒకరు సమన్వయం లేకుండా పరిగెత్తుకొచ్చి చివరకు ఎవ్వరూ క్యాచ్‌పట్టకుండా వదిలేసారు. దీనితో అక్కడే ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ముగ్గురుచేతుల్లోనుంచి మిస్సయిన బంతిని మళ్లీ బౌల్ట్ సురక్షితంగా అందుకున్నాడు. దీనితో ఎటు తిరిగి సాహా అయితే క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అయితే హెట్‌మైర్, శాంసన్, జురేల్ చర్యలు మాత్రం నవ్వులు పూయించింది. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# మైదానంలో హృతిక్, నితీష్‌ల దుందుడుకు చర్యలు!



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్లఓ ముంబయి ఇండియన్స్ కోల్‌కత్తానైట్‌రైడర్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఆటగాళ్ల పాతగొడవులు బయటపడ్డాయి. కెకెఆర్ కెప్టెన్ నితీష్‌రాణా, ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షోకీన్‌మైదానంలోనే తిట్టుకున్నారు. పాతగొడవలను మనసులో పెట్టుకుఇ ఒకరిపైకి మరొకరు దూసుకువెళ్లారు. ముంబయి తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ పియూష్ చావ్లా అంపైర్లు జోక్యంచేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట వైరల్ అయింది. నితీష్ రాణా, హృతిక్‌షోకీన్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ జట్టుకే ఆడతారు. నితీశ్‌రాణా ఢిల్లీకెప్టెన్‌కాగా హృతిక్‌షోకీన్ ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. వీరిమధ్య గతంనుంచే విభేదాలున్నాయి. తాజా ఘటనతో ఢిల్లీ టీమ్ అంతర్గత విభేదాలు చర్చనీయాంశం అయ్యాయి. హృతిక్ షోకీన్‌వేసిన తొమ్మిదవ ఓవర్‌లో ఈఘటన చోటుచేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని నితీష్‌రాణా భారీ షాట్ ఆడగా డీప్‌లో రమణ్‌దీప్ సింగ్ అద్భుతంగా పట్టేసాడు. వికెట్‌సాధించిన ఆనందంలో హృతిక్‌షోకీన్ తనదైన రీతిలో సంబరాలుచేసుకోగా నితీష్‌రాణా ఆగ్రహించాడు. దాంతో హృతిక్ కూడా ధీటుగా బదులివ్వడంతో ఘర్షణ పెద్దదిగా మారింది. చివరకు జట్టు ప్లేయర్లు, అంపైర్ల జోక్యంతో సద్దుమణిగింది.

# ఐటి రంగంలో తగ్గుతున్న వ్యయ ప్రణాళికలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ప్రపంచ ఐటి రంగం బలహీనపడే అవకాశం ఉందని ఐడిసి అంచనా వేసింది. సాంకేతిక పెట్టుబడులు బలహీనపడుతుండడంతో ప్రపంచ ఐటి వ్యయం వరుసగా ఐదవ నెలలో 4.4శాతం తగ్గి 3.25లక్షల కోట్ల



డాలర్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఐటి వ్యయ వృద్ధికి సంబంధించి దాని కొత్త నెలవారీ అంచనాలో ఐడిసి ఈ సంవత్సరం మొత్తం వృద్ధిని మునుపటి అంచనాలో 4.5శాతం నుంచి కొద్దిగా తగ్గిస్తుందని అంచనా వేసింది. అక్టోబరు 2022లో 6 శాతం వృద్ధి అంచనా వేయగా దాన్ని తగ్గించింది. గత సంవత్సరం నాలుగవ త్రైమాసికం నుంచి ఐటి వ్యయం కొన్ని రంగాలలో మితమైన పుల్‌బ్యాక్ ఉందని ఐడిసి డేటా, అనలిటిక్స్ రీసెర్చ్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ స్టీఫెన్ మింటన్ అన్నారు. చారిత్రాత్మక ఆర్థిక మాంద్యం, ఇతర రకాల వ్యాపార వ్యయాలతో పోలిస్తే సాంకేతిక వ్యయం స్థితిస్థాపకంగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు ఇప్పుడు మూలధన వ్యయంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన తెలిపారు. ఒక నెల క్రితం పిసి అంచనాలను తగ్గించిన తర్వాత, ఐడిసి ఇప్పుడు సర్వర్‌లు, ధరించగలిగే పరికరాలు, పెరిఫెరల్స్‌తో సహా కొన్ని అదనపు హార్డ్‌వేర్ వర్గాల కోసం దాని అంచనాలను తగ్గించింది. ఎంటర్ ప్రైజ్ కొనుగోలు దారులచే ఆన్-ప్రిమిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడుల కోసం అంచనాలు తగ్గించారు. అయితే క్లౌడ్, సర్వీస్ ప్రొవైడర్ విస్తరణలు మొత్తం మీద మరింత స్థితి స్థాపకంగా ఉంటాయని ఐడిసి భావిస్తోంది. కొవిడ్ అనంతర వృద్ధికి పరిశ్రమ సర్దుబాటు చేయడంతో సర్వీస్ ప్రొవైడర్ ఖర్చు ఇప్పటికీ గత సంవత్సరం గరిష్టాల నుంచి బలహీన పడుతోందని వివరించింది. అయితే క్లౌడ్, హైపర్‌స్కేల్ ప్రొవైడర్ల ద్వారా ప్రణాళికా బద్ధమైన పెట్టుబడులు గత నెల నుంచి విస్తృతంగా కొనసాగుతున్నాయని పేర్కొంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ క్లౌడ్ సేవలకు బలమైన డిమాండ్ పెరుగుతూనే ఉందని చెప్పింది. అయితే క్లౌడ్ యేతర వ్యయం తగ్గుతుందని నివేదిక పేర్కొంది. వినియోగ దారుల ఐటి వ్యయం ఈ సంవత్సరం 2 శాతం తగ్గుతుంది అని కూడా చెప్పారు.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై పెరిగిన బ్రోకరేజ్ అంచనాలు

**ముంబై, ఏప్రిల్ 16:** దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మార్చి 31, 2023తో ముగిసిన కాలానికి తన ఆదాయాలను ప్రకటించనుంది. విలీనానికి కట్టుబడి ఉన్న రుణదాత వార్షిక పోలికపై బలమైన పని తీరును నివేదించే అవకాశం ఉంది. బ్రోకరేజ్‌సంస్థలు బ్యాంకుల నుంచి మరో బలమైన త్రైమాసికాన్ని ఆశిస్తున్నాయి. ప్రైవేట్ బ్యాంకులు సంవత్సరానికి ప్రాతిపదికన 25శాతం ఆదాయ వృద్ధిని నివేదించే అవకాశం ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 28శాతం వార్షిక వృద్ధి సాధిస్తుందని అంచనా వేసింది. నికర వడ్డీ ఆదాయంలో 5శాతం పెరుగుదల ఉండే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పిపిపిని రూ.19,179.7 కోట్లకు రిపోర్ట్ చేస్తుందని కూడా భావిస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బ్యాంకింగ్ నుంచి అగ్ర ఎంపికలలో ఒకటిగా ఉంది. దీనికి రూ.1,900 టార్గెట్ ప్రైస్ రేటింగ్ ఇచ్చారు. మరో బ్రోకరేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎన్ఐఐ 33శాతం పెరుగుతుందని అంచనా వేసింది. నాలుగవ త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.22 శాతంగా ఉండవచ్చని భావిస్తోంది. నికర ఎన్‌పిఎ 0.33 శాతంగా ఉంటుందని పిఎల్ అంచనా వేసింది. ఇది హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకుకు రూ.1,850 టార్గెట్ ధరను నిర్ణయించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై యాక్సిస్ సెక్యూరిటీస్ కూడా సానుకూలంగా ఉంది. విలీన పురోగతితోపాటు రిటైల్ వృద్ధిపై మేనేజ్‌మెంట్ వ్యాఖ్యానం కీలకం అని పేర్కొంది. ఎన్ఐఐ ఆరోగ్యకరమైన రుణ వృద్ధి, స్థిరమైన మార్జిన్లు క్యూఓ క్యూ ద్వారా మద్దతు నిస్తుందని అంచనా వేసింది. అయితే మెరుగైన రుసుము ఆదాయం, పిపిఓపి వృద్ధికి మద్దతుగా స్థిరమైన వ్యయ నిష్పత్తులు ఉంటాయని పేర్కొంది.




# చాట్‌జిపిటి డేటా సర్వర్లకు కూలింగ్ బెడద!

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** విడుదలైన కేవలం రెండు నెలల్లోనే వంద కోట్ల మంది యూజర్లతో ప్రపంచాన్ని చుట్టేసింది చాట్‌జిపిటి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బెస్ట్ టెక్నాలజీతో ఎన్నో అద్భుతాలు చేస్తున్న అందరి నోట ఔరా అనిపించింది. దిగ్గజ సంస్థలకు కూడా పోటీగా నిలబడే స్థాయికి చేరుకుంటోంది. అయితే ఇదంతా ఇప్పటి వరకు మనకు




పైకి తెలిసిన విషయం మాత్రమే. కాయిన్‌కు రెండు వైపుల ఉన్నట్లు చాట్‌జిపిటి కూడా రెండోవైపు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రతిరోజూ ఇలా చాట్‌జిపిటిని ఉపయోగిస్తున్నందున మనం దీనికి భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని అంటున్నారు శాస్త్రవేత్తలు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా రివర్‌సైడ్, యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ ఆర్లింగ్‌టన్ పరిశోధకులు చేసిన అధ్యయనంలో 20-50 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు చాట్‌జిపిటికి దాదాపుగా అర లీటరు నీరు అవసరం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అసలు చాట్‌జిపిటికి, నీటి మధ్య సంబంధం ఏమిటంటే, చాట్‌జిపిటి వంటి ఏఐ మోడల్‌లను అమలు చేస్తున్నప్పుడు ఆ సర్వర్‌లను చల్లబరచడానికి పెద్ద మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయని తెలిసింది. డాటా సెంటర్ల నిర్వహణకు అవసరమయ్యే విద్యుత్తు ఉత్పత్తికి నీటి వినియోగాన్ని లెక్కగట్టి శాస్త్రవేత్తలు ఈ అంచనాకు వచ్చారు. పైగా ఇందుకు మంచి నీటినే వినియోగించాల్సి ఉంటుంది. జిపిటి-3కి శిక్షణ ఇవ్వడానికే మైక్రోసాఫ్ట్ 7 లక్షల లీటర్ల నీటిని వినియోగించడమే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. చాట్‌జిపిటికి కోట్ల మంది యూజర్లు ఉన్నందున డాటా సెంటర్లకు భారీగా నీటి వినియోగం ఉంటున్నదని ఈ అధ్యయనంలో బయటపడింది. ఇదే కాకుండా ఇతర సంస్థల ఏఐ మాడళ్లు కూడా భారీగా నీటిని వినియోగిస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

# భారీగా పెరిగిన చైనా ఉత్పత్తుల దిగుమతి!

**చైనా, ఏప్రిల్ 16:** దాదాపు ప్రతి విషయంలోనూ స్వయంసమృద్ధి సాధించేదిశగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడుగులు వేసింది. చైనా ఏకచత్రాధిపత్యానికి చెక్ పెట్టడం, 5 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా వంటి వివిధస్కీమ్స్ తీసుకొచ్చింది. అవి కొంతమేర సత్ఫలితాన్నిచ్చినా, ఇప్పటికీ డ్రాగన్ దేశం నుంచి ఇండియా చేసుకుంటున్న దిగుమతులు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. పలు స్మార్ట్‌ఫోన్ తయారీ, అసెంబ్లీ కంపెనీలతో పాటు సెమీకండక్టర్ ప్లాంట్లు, భారత్‌కు తరలిరావడంతో చైనాకు ప్రత్యామ్నాయంగా ఇండియా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. మేకిన్ ఇండియాలో భాగం కావడానికి చైనీస్ స్మార్ట్‌ఫోన్ దిగ్గజాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీదారులు కూడా స్థానికంగా ఇక్కడ ఆయా పరికరా లను తయారు చేయడం ప్రారంభించారు. అయితే స్వావలంభన దిశగా ఒత్తిడి ఉన్నప్పటికీ, చైనా నుంచి భారతదేశం చేసుకుంటున్న దిగుమ తులు 2023లో 4శాతం కంటే ఎక్కువ పెరగడం ఆలోచించాల్సిన విషయమే. దాదాపు 100 బిలియన్ డాలర్ల మేరకు డ్రాగన్ వైపు చూడాల్సి వచ్చింది. ముడి పదార్థాలు సహా ఇతర కీలక భాగాల విషయంలో చైనా మీద ఆధారపడడం తగ్గించుకోవాలని చూస్తున్న ఈ సమయంలో, దాని ఎగుమతులు కూడా 28శాతానికి పడిపోయాయి. ఉత్పత్తికి సంబంధించిన భారీ ప్రోత్సాహకాలు ప్రకటించి ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ సహా ఇతర తయారీదారులను ఆకర్షించడానికి భారత్ ప్రయత్నించి విజయం సాధించింది. అయితే ఈ చర్య వల్ల చైనా నుంచి ఇండియా చేసుకుంటున్న అధిక శాతం దిగుమతులకు చెక్ పెట్టినట్లయింది. వీటికి తోడు ఆ దేశ సంస్థలపై నిషేధం, మనీలాండరింగ్‌కు పాల్పడిన పలు కంపెనీలకు జరిమానాలు విధించడం వంటి చర్యలకు కూడా కేంద్రం వెనకాడలేదు. ఇతర దేశాల నుంచి ఎరువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు భారత్‌కు రావడంతో చైనా దిగుమతులు పెరుగుతున్నా, సరకులపరంగా తగ్గుముఖం పట్టడం విశేషం.

## వాణిజ్యం

# ఫండ్స్‌లోకి పెట్టుబడుల వరద..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** కరోనా అనంతరం ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్స్ వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు ఇప్పటికే పలు విశ్లేషణలు వచ్చాయి. ప్రస్తుతం వెలువడుతున్న గణాంకాలను చూస్తే మాత్రం భారీ స్థాయిలో ఈ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ సహీ హై ట్యాగ్‌లైన్ కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి బాగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్‌ఫండ్స్ ఇన్ ఇండియా ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 40 లక్షల మంది కొత్తగా ఎంఎఫ్‌లో నమోదయ్యారు. కొవిడ్‌విజృంభణ సమయంలో బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ కొత్త స్థాయికి చేరుకున్నప్పుడు రికార్డుస్థాయిలో కోటి మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఎంఎఫ్‌లు ఈ స్థాయిలో అమ్ముడు కావడం ఇది రెండోసారి. మార్చి 31 నాటికి మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలో నమోదైన మొత్తం పాన్‌కార్డుల సంఖ్య 3.77 కోట్లకు చేరుకుంది. అంతకుముందు యేడాది ఇది కేవలం 3.37 కోట్లు మాత్రమే. ఎఎంఎఫ్ఐ డేటాను పరిశీలిస్తే సిప్‌ల ద్వారా ఇన్ ఫ్లోలు కూడా మార్చిలో రికార్డుస్థాయిలో 14,276 కోట్లకు వృద్ధి చెందాయి. ప్రస్తుతం ఎంఎఫ్‌లతో యాక్టివ్‌గా ఉన్న సిప్‌లు మార్చి చివరి నాటికి 6.36 కోట్లుగా ఉన్నాయి. వాటి నిర్వహణలోని ఆస్తులు మరో 6.83 లక్షల కోట్లు. ఈ సిప్‌లలో అధిక శాతం రెండేళ్లలోపే కావడం విశేషం. 38 శాతం మంది ఒక సంవత్సరం కంటే తక్కువ




కాలం పాటు అమలు చేస్తున్నారు. మరో 24శాతం రెండేళ్లఓపు పని చేస్తున్నారు. మొత్తం సిప్‌లలో ఐదేళ్ల క్రితం ప్రారంభమైనవి కేవలం 11శాతం మాత్రమే ఉన్నాయి. నిర్వహణలో ఉన్న వారి ఆస్తులు కూడా మొత్తంలో దాదాపు నాలుగింట ఒక వంతుతోనే ఏర్పడ్డాయి.

# 75% తగ్గిన స్టార్టప్‌ల నిధుల సమీకరణ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఈ యేడాది తొలి త్రైమాసికంలో భారతీయ స్టార్టప్‌ల నిధుల సేకరణ ఏకంగా 75శాతం క్షీణించాయి. 2022లో ఇదే కాలంలో 11.9 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులను సాధించగా, ఈ యేడాది జనవరి-మార్చిలో స్టార్టప్‌లు కేవలం 2.8బిలియన్ డాలర్ల నిధులను సేకరించాయి. సమీక్షించిన కాలంలో అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెరుగుదల వంటి అంశాలు పెట్టుబడులను గణనీయంగా ప్రభావితం చేశాయని ప్రముఖ గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ట్రాక్షన్ నివేదిక ప్రకటనలో వెల్లడించింది. అలాగే 2022 మొదటి త్రైమాసికంలో కొత్తగా 14 యూనికార్న్ కంపెనీలు పుట్టుకురాగా, ఈ యేడాది జనవరి-మార్చిలో కొత్త యూనికార్న్‌లు ఏవీ రాలేదు. త్రైమాసిక పరంగా క్షీణత ఉన్నప్పటికీ ఈ యేడాది ఫిబ్రవరిలో భారతస్టార్టప్‌లు 777మిలియన్ డాలర్ల నిధులు సేకరించాయి. ఆ తర్వాత మార్చిలో ఏకంగా 54శాతం ఎక్కువగా రూ.9,808 కోట్ల పెట్టుబడులను రాబట్టడం విశేషం. ట్రాక్షన్ నివేదిక ప్రకారం సమీక్షించిన త్రైమాసికంలో ఫిన్‌టెక్, రిటైల్, ఎంటర్‌ప్రైజ్ రంగాలు అత్యధికంగా నిధులను సేకరించాయి. ఫిన్‌టెక్ రంగం అంతకుముందు త్రైమాసికం కంటే 150శాతం ఎక్కువ పెట్టుబడులు సాధించిందని నివేదికపేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.